- సరిసంఖ్యల యొక్క వర్గాలు సరిసంఖ్యలు అని, బేసి సంఖ్యల వర్గాలు బేసి సంఖ్యలు అవుతాయని, వాటికి కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** :
- సంఖ్యల వర్గములను గణిత పరిభాషలో వ్యక్తపరచగలరు. ఉదా॥ 4 యొక్క వర్గం $\longrightarrow 4^2 = 16 = 4 \times 4$
  గణిత పరిభాషలో ఉన్నదాన్ని వాక్యరూపంలో చెప్పగలరు.
- వర్గసంఖ్యలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వగలరు.

**అనుసంధానం** :
- వర్గ సంఖ్యల భావనను దైనందిన జీవితంలో వివిధ సందర్భాలలో అనుసంధానం చేయగలడు.
- వర్గసంఖ్యల భావనను అంకగణితం, బీజగణితం, రేఖాగణితంనకు సంబంధించిన సమస్యలసాధనలో సంధానపరచగలరు.
- వర్గసంఖ్యల భావనను వివిధ సబ్జక్టులలో వివిధ సందర్భాలలో సంధానపరచగలరు.

**ప్రాతినిధ్యపంచదం- దృశ్యీకరించడం** :
- వర్గసంఖ్యలను చతురస్రాలలో చూపగలరు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, 1-100 వరకు గల సంఖ్యల చార్టు, 1-30 వరకు గల వర్గముల చార్టు. |
| i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) మైండ్ మ్యాపింగ్ (Brain Stroming) | (విద్యార్థుల పూర్వ జ్ఞానాన్ని పరిశీలించుటకుగాను వారి ఆలోచనాశక్తిని వెలికితీసే విధంగా కింది ప్రశ్నలు వేస్తాను.)<br>♦ 2 × 2, 3 × 3, 4 × 4 ఎంత?<br>♦ పై విధంగా నీవు ఎన్ని సంఖ్యల వరకు చెప్పగలవు.<br>♦ పై సంఖ్యల లబ్ధాల మధ్య ఉన్న సంబంధం ఏమి?<br>♦ రెండు సమాన సంఖ్యల లబ్ధాన్ని ఏమని పిలవవచ్చు?<br>♦ ఈ విధంగా కొన్ని సమాన సంఖ్యల లబ్ధాలను తెలియజేయండి.<br>♦ ఒక సంఖ్య వర్గ సంఖ్య అని చెప్పుటకు ఎలాంటి కారణాంకాలు రాయాలి. | 2 × 2 = 4<br>3 × 3 = 9<br>4 × 4 = 16 | |
| iii) శీర్షికా ప్రకటన (Topic Announcement) | ♦ ఈ రోజు మనం వర్గ సంఖ్యల గురించి తెలుసుకుందాం. | | |
| iv) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ నిత్యజీవితంలో వివిధ సందర్భాలలో మరియు స్థలాలు, వివిధ ఆకారాల వైశాల్యాలు కనుగొను సందర్భంలో వర్గసంఖ్యల భావన ఉపయోగపడుతుంది. అదే విధంగా బీజగణితం, అంకగణితం, జ్యామితిలో వర్గ సంఖ్యల భావనను ఉపయోగిస్తారు. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పాఠ్యపుస్తకంలోని పేజి నెం : 122 నుండి 123 వరకు విద్యార్థులచే చదివిస్తాను. దానిలోని కీలక పదాలు గుర్తింపచేసి వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో ఉదాహరణలతో వివరించి అవగాహన పరుస్తాను.)<br>ఉదా: పూర్ణ సంఖ్యలు, అకరణీయ సంఖ్యలు, ఖచ్చిత వర్గాలు, వర్గ సంఖ్యలు.) | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
| --- | --- | --- | --- |
| ఆ) కృత్యము (Activity) | (విద్యార్థులను కింది ప్రశ్నల ద్వారా వర్గ సంఖ్యలు, వాటి ధర్మాలను అవగాహన పరుస్తాను.) నల్లబల్లపక్కన 1-100 వరకుగల సంఖ్యల చార్టు, అలాగే 1-30 వరకుగల సంఖ్యల చార్టును అతికిస్తాను.<br>◆ చార్టులోని పట్టిక-1ను పరిశీలించండి.<br>◆ పట్టికలో ఏవి వర్గ సంఖ్యలో తెలపండి.<br>◆ వర్గ సంఖ్యలకు "0" చుట్టండి.<br>◆ 1-100లోపు ఎన్ని వర్గ సంఖ్యలు కలవు?<br>◆ 56 ఖచ్చిత వర్గమేనా? కారణం ఏమి?<br>◆ 16, 25 వర్గ సంఖ్యల మధ్యగల పూర్ణ సంఖ్యలేవి?<br>◆ పట్టిక-2ను పరిశీలించండి.<br>◆ చార్టులోని పట్టిక-2లోని ఖాళీలను పూరించండి.<br>◆ 2, 12, 22ల యొక్క వర్గ సంఖ్యలను పరిశీలించండి.<br>◆ 2, 12, 22ల వర్గ సంఖ్యల ఒకట్ల స్థానంలలో వచ్చే అంకె ఏది?<br>◆ 1, 11, 21 మరియు 9, 19, 29ల వర్గ సంఖ్యలను పరిశీలించండి.<br>◆ పై సంఖ్యల వర్గ సంఖ్యలలో ఒకట్ల స్థానంలో వచ్చే అంకె ఏది?<br>◆ అలాగే ఇతర సంఖ్యల వర్గాలను పరిశీలించండి.<br>◆ పరిశీలనలో గమనించిన అంశాలను తెలపండి.<br>◆ ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో 0, 2, 3, 5, 7 మరియు 8 ఉంటే దాని వర్గంలోని ఒకట్ల స్థానంలో 0, 4, 9 లలో 9, 4 ఉంటాయి. | | పట్టిక-1<br>1-100 వరకు గల సంఖ్యల చార్టు<br>పట్టిక-2<br>1-30 వరకు గల సంఖ్యల చార్టు |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (కింది సంఖ్యలలో ఏవి వర్గ సంఖ్యలో, కావో కారణాలతో తెలియజేయండి.)<br>i) 9 ii) 108 iii) 168 iv) 240 v) 529<br>పై సమస్యను నల్లబల్లపై రాసి విద్యార్థులతో చర్చిస్తూ సమస్య సాధనను అవగాహనపరుస్తాను..<br>♦ ఇచ్చిన సంఖ్యలు ఏవి?<br>♦ ఇచ్చిన సంఖ్యల ఒకట్ల స్థానాలలో ఏ అంకెలు కలవు?<br>♦ మూడు యొక్క వర్గ సంఖ్య ఏది?<br>♦ పదమూడు యొక్క వర్గ సంఖ్య ఏది?<br>♦ ఇరవై మూడు యొక్క వర్గ సంఖ్య ఏది?<br>♦ 3, 13,, 23 వర్గ సంఖ్యల మధ్య సంబంధం ఏమి?<br>♦ 108 వర్గ సంఖ్యయేనా?<br>♦ వర్గ సంఖ్యలు కానివాటిలో ఒకట్ల స్థానంలలో ఏమి ఉండవచ్చు?<br>♦ఇప్పుడు ఇచ్చిన సంఖ్యలలో ఏవి వర్గ సంఖ్యలు? కారణమేమిటి? | 1. కింది సంఖ్యలలో ఏవి వర్గ సంఖ్యలో?, ఏవి కావో? కారణాలతో తెలియజేయండి.<br>i) 9 ii) 108<br>iii) 168 iv) 240<br>v) 529 | |
| **IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving)** | (పాఠ్యపుస్తకం 124, 125 పేజీలోని సమస్యను నల్లబల్లపై రాసి పిల్లలను నోటు పుస్తకంలో రాసుకొని వ్యక్తిగతంగా సాధించమంటాను. సమస్యా సాధనను గ్రూపులలో చర్చింపజేస్తాను. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే సమస్యాసాధన నల్లబల్లపై రాసి వివరిస్తూ అవగాహన పరుస్తాను. | 1. 100–150 లోపు వర్గ సంఖ్యలేవి?<br>2. కింది వాటిలో ఏవి వర్గ సంఖ్యల్లో తెలపండి.<br>i) 84 ii) 271 iii) 225<br>3. 24, 34 వర్గాలు ఒకట్ల స్థానంలో వచ్చే అంకెఏది? | |
| **V. పునశ్చరణ (Recap)** | ఈరోజు మనం వర్గ సంఖ్యల గురించి నేర్చుకున్నాం. అని mind mapping ద్వారా తెలియజేస్తాను. |  | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

| | | | |
|---|---|---|---|
| **I. తరగతి** | : 8 | **విషయం** | : గణితం |
| **II. అధ్యాయం-6** | : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** | : 2 |
| **III. బోధనాంశం** | : వర్గ సంఖ్యలు - అమరికలు | **కాలం** | : 45 ని॥లు |

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యలకు వర్గములను కనుగొనగలరు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- వర్గసంఖ్యలకు సంబంధించిన అమరికలను అవగాహనచేసుకుంటారు. అమరికలలోని సంబంధాలకు కారణాలు తెలుపగలరు.
- వర్గసంఖ్యల అమరికలకు సాధారణీకరణలు చేసి కారణాలు తెలుపగలరు.
- రెండు వరుస పూర్ణసంఖ్యల వర్గాల మధ్య ఎన్ని పూర్ణసంఖ్యలుంటాయో కారణాలతో తెలుపగలరు.
- వర్గసంఖ్యల అమరికలను కొనసాగించగలరు.

**వ్యక్తపరచడం** :
- వర్గసంఖ్యలను - అమరికలను అవగాహనచేసుకొని వాటి మొత్తాన్ని సాధారణరూపంలో వ్యక్తపరచగలరు.
  ఉదా॥ మొదటి $n$ బేసి సహజ సంఖ్యల మొత్తం $n^2$.

**అనుసంధానం** :
- వర్గ సంఖ్యల భావనను వివిధ గణిత సంబంధ సమస్యలు సాధించుటలో సంధానం చేయగలరు.
- దైనందిన జీవితంలో ఈ భావనలను వివిధ సందర్భాలలో సంధానం చేయగలరు.

**ప్రాతినిధ్యపంచడం- దృశ్యీకరించడం** :
- వర్గసంఖ్యల అమరికలను చతురస్రాలలో చూపగలరు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ వర్గ సంఖ్యల అమరికల చార్టు.<br>♦ పాఠ్యపుస్తకం. |
| i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్చలనంగావించాలి.)<br>♦ వర్గము అనగానేమి?<br>♦ వర్గ సంఖ్యలన్ని ఖచ్చిత వర్గాలేనా?<br>♦ సరి సంఖ్యల వర్గం సరిసంఖ్యయే, ఎలా చెప్పగలరు?<br>♦ బేసి సంఖ్యల వర్గం బేసి సంఖ్యయేనా కారణమేమి?<br>♦ వర్గ సంఖ్యలతో ఏవైనా అమరికలను ఏర్పరచవచ్చు. | | |
| iii) శీర్షికా ప్రకటన (Topic Announcement) | ♦ ఈ రోజు మనం సంఖ్యల వర్గాలలో ఏర్పడే కొన్ని ఆసక్తికర అమరికలను గురించి తెలుసుకుందాం. | | |
| iv) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ నిత్యజీవిత సందర్భాలతో, స్థలాలు (వివిధ ఆకారాలు) వాటి వైశాల్యాలు, తెలుసుకోవడం, టైలింగ్ మొదలగు సందర్భాలలో వర్గ సంఖ్యల భావనలను ఉపయోగిస్తాం. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పిల్లలను పాఠ్యపుస్తకంలోని పేజి నెం : 126 నుండి 127లోని అమరికలను పరిశీలించమంటాను. వాటి మధ్య సంబంధాలను గుర్తింపజేస్తాను. కింద ఉన్న విషయాలు విద్యార్థులచే చదివించి కీలక పదాలు గుర్తింపచేసి వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో ఉదాహరణలతో వివరించి అవగాహన పరుస్తాను.)<br>ఉదా : పాలింద్రోమ్ | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ఆ) కృత్యము (Activity) | (విద్యార్థులను గ్రూపుల వారీగా, విభజించాలి పేజి నెంబరు 126లోని చతురస్ర అమరికలను నల్లబల్లపై గీయించి సాధనను అవగాహన చేసుకునేలా కృత్యం నిర్వహిస్తాను.)<br>♦ మొదటి చతురస్రంను పరిశీలించండి.<br>♦ రెండవ చతురస్రమును పరిశీలించండి.<br>♦ మొదటి రెండు బేసి సంఖ్యల మొత్తం ఎంత?<br>♦ మొదటి రెండు బేసి సంఖ్యల మొత్తం దేని వర్గంనకు సమానం.<br>♦ మొదటి మూడు సంఖ్యల మొత్తం ఎంత?<br>♦ మొదటి మూడు సంఖ్యల మొత్తం దేని వర్గంనకు సమానం?<br>♦ అలాగే మొదటి నాలుగు సంఖ్యల మొత్తం దేని వర్గంనకు సమానం అవుతుంది?<br>♦ మొదటి ఐదు బేసి సంఖ్యల మొత్తం ఎంత?<br>♦ పై మొత్తాన్ని దేని వర్గంగా రాయవచ్చు.<br>♦ ఈ విధంగా "n" బేసి సంఖ్యల మొత్తాన్ని ఏవిధంగా రాయవచ్చు. రాయండి. | <br>$1=1^2$<br><br>$1+3=4=2^2$<br><br>$1+3+5=9=3^2$<br><br>$1+3+5+7=16=4^2$<br><br>$1-1=1^2$<br>$1+3=4=2^2$<br>$1+3+5=9=3^2$<br>$1+3+5+7=16=4^2$<br>$1+3+5+7+9=25=5^2$<br>$1+3+5+7+9+11--=()^2$<br>$1+3+5+7+9+11+13--=()^2$<br>nవరుస బేసి సంఖ్యల మొత్తం "$n^2$". | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (పాఠ్యపుస్తకం పేజి నెంబరు 126లోని 2వ అమరికను నల్లబల్లపై రాయండి.)<br>(విద్యార్థులతో చర్చింపజేస్తూ సమస్య సాధనను అవగాహనపరచాలి.<br>♦ 11 వర్గం ఎంత?<br>♦ 101 వర్గం ఎంత?<br>♦ 1001 వర్గం ఎంత?<br>♦ పై మూడు వర్గాలను పరిశీలించండి.<br>♦ వాటి మధ్య ఏదైనా సంబంధం ఉందా?<br>♦ ఇదే విధంగా 10001 వర్గం ఎంత అవుతుంది?<br>♦ ఇలాగే మిగిలిన ఖాళీలను పూరించండి.<br>♦ వీటి ద్వారా మీరు ఏమి గ్రహించారు?<br>♦ మిగిలిన వాటిని అదే విధంగా పూరించగలరా? పూరించండి.<br>♦ ఈ సంఖ్యలను పాలింద్రోమ్ సంఖ్యలు అంటారు. అని అవగాహనపరుస్తాను. | $(11)^2$=121<br>$(101)^2$=10201<br>$(1001)^2$=1002001<br>$(10001)^2$=100020001<br>$(100001)^2$=..........<br>$(1000001)^2$=..........<br>(                )$^2$=.......... | |
| **IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving)** | (విద్యార్థులకు పేజి 126లోని 3వ అమరికను నల్లబల్లపై రాస్తాను. పిల్లలను నోటు పుస్తకంలో సమస్యను తీసుకుని వ్యక్తిగతంగా సాధించమంటాను. తరవాత వారు చేసిన సమస్యా సాధనను గ్రూపులలో చర్చింపజేస్తాను. వారు ఏమైనా చిన్న చిన్న తప్పులు చేస్తే చర్చింపచేస్తూ సరిగా చేసేలా ప్రోత్సహిస్తాను. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే మరొక సమస్యను నల్లబల్లపై రాసి సమస్యా సాధనను అవగాహనపరుస్తాను.) | 3. $1^2$=1<br>$11^2$=121<br>$111^2$=12321<br>$1111^2$=1234321<br>$1111^2$=123454321<br>$11111^2$=12345654321<br>(           )$^2$=.......... | |
| **V. పునశ్చరణ (Recap)** | మనం ఈరోజు వర్గ సంఖ్యలు, పాలింద్రోమ్, వర్గ సంఖ్యల అమరికలను గురించి తెలుసుకున్నాం. అని తెలియజేస్తాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

| | | | | |
|---|---|---|---|---|
| **I.** | **తరగతి** | : 8 | **విషయం** | : గణితం |
| **II.** | **అధ్యాయం-6** | : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** | : 3 |
| **III.** | **బోధనాంశం** | : అభ్యాసం 6.1 | **కాలం** | : 45 ని॥లు |

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యల యొక్క వర్గాలను కనుగొంటారు.
- ఇచ్చిన సంఖ్యల వర్గాల మధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలుంటాయో కనుగొంటారు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలు పరిపూర్ణ వర్గాలు అవుతాయో? కావో? తెలిపి తగిన కారణ్యాలు తెలుపుతారు.
- ఇచ్చిన సంఖ్యల వర్గాలు సరిసంఖ్యలా? బేసిసంఖ్యలా? పరిశీలించి తగిన కారణాలతో తెలుపుతారు.
- మొదటి n వరుస బేసిసంఖ్యల మొత్తం $n^2$ కు సమానం. అని సాధారణీకరించగలరు. ఇచ్చిన క్రమాన్ని సరిచూడగలుగుతారు.

**వ్యక్తపరచడం** :
- ఇచ్చిన సంఖ్యల యొక్క వర్గసంఖ్యలను గణిత పరిభాషలో వ్యక్తపరచగలరు.

**అనుసంధానం** :
- --
- --

**ప్రాతినిధ్యపంచడం- దృశ్యీకరించడం** :
- --

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, నల్లబల్ల |
| i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | చెప్పబోయే అంశంనకు సంబంధించిన పూర్వభావనలను పిల్లలు ఎంతమేరకు కలిగి ఉన్నారో ఈ కింది ప్రశ్నల ద్వారా తెలుసుకుంటాను.<br>♦ 8 × 8 లబ్ధం ఎంత?<br>♦ 8 యొక్క వర్గం ఎంత?<br>♦ 81 అనేది ఖచ్చిత వర్గం అవుతుందా? కాదా? ఎందుకు?<br>♦ 58 అనేది ఖచ్చిత వర్గం అవుతుందా? కాదా? ఎందుకు?<br>♦ ఒక సరిసంఖ్య యొక్క వర్గం సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా? ఉదాహరణ ఇవ్వండి.<br>♦ ఒక సంఖ్య పరిపూర్ణ వర్గం అవుతుందని ఎలా చెప్పగలరు? | $8 \times 8 = 64$<br>$8^2 = 64$ | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం అభ్యాసం 6.1లోని సమస్యలను ఎలా సాధించాలో చర్చిద్దాం అని తెలియజేస్తాను. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | పిల్లలూ! మీరు ముందు పీరియడ్‌లో నేర్చుకున్న వర్గ సంఖ్యల భావనలను ఉపయోగించి అభ్యాసం 6.1 లోని సమస్యలను వ్యక్తిగతంగా సాధించవలసి ఉంటుంది. కాబట్టి ఆ సమస్యలను ఎలా సాధించగలరో ఈ రోజు చర్చిద్దాం. దీనివలన మనకు రోజువారీ జీవితంలో ఎప్పుడైనా అవసరమయిన సందర్భంలో వర్గ సంఖ్యల భావనలను ఉపయోగించి సమస్యలను సాధించగలుగుతాం. అని తెలియజేస్తాను. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>(పూర్తి తరగతి కృత్యం)<br>సమస్యాసాధన | పాఠ్యపుస్తకంలోని (పేజి 128) అభ్యాసం 6.1లోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో సాధించుట గురించి పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>1. అభ్యాసం 6.1లోని 1 (iv) సమస్యను ఎలా సాధిస్తామో కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ ఇచ్చిన ప్రశ్నను / సమస్యను చదవండి.<br>♦ కనుగొనవలసినది ఏమిటి?<br>♦ 7286లోని ఒకట్ల స్థానంలోని అంకె ఏది?<br>♦ ఆ సంఖ్య సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా?<br>♦ 6 యొక్క వర్గం ఎంత?<br>♦ 6 యొక్క వర్గసంఖ్యలో ఒకట్లస్థానంలోని అంకె ఏది?<br>♦ ఇప్పుడు 7286 సంఖ్య యొక్క వర్గ సంఖ్యలో ఒకట్ల స్థానంలో ఏ అంకె ఉండవచ్చు?<br>♦ మీరు చెప్పిన సమాధానం సరైనదో? కాదో? సరిచూడండి.<br>2. అభ్యాసం 6.1లోని సమస్య 2ను ఎలా సాధిస్తామో కింది ప్రశ్నల ద్వారా పిల్లలచే చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యలో ఏ ఏ సంఖ్యలు ఇచ్చారు?<br>♦ ఏం కనుగొనవలసి ఉన్నది? ఆలోచించండి.<br>♦ ఏ విధంగా కనుగొనవచ్చు?<br>♦ 10 నుండి 25 సంఖ్యల వరకు వర్గముల పట్టికను తయారుచేయండి.<br>♦ వర్గముల పట్టికను పరిశీలించండి. అందులోని వర్గ సంఖ్యలన్నీ పరిపూర్ణ వర్గాలేనా? ఎందుకు? | 7286 యొక్క వర్గ సంఖ్యలో ఒకట్ల స్థానంలోని అంకెలు ఏవి? | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ ఆ పట్టికనుపయోగించి సమస్యలో ఇచ్చిన సంఖ్యలు పరిపూర్ణ వర్గాలు అవుతాయో? కావో? తెలిపి కారణాలు రాయండి.<br>3. అభ్యాసం 6.1లోని సమస్య 3ను ఎలా సాధిస్తామో కింది విధంగా చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యలో ఏ ఏ సంఖ్యలు ఇచ్చారు?<br>♦ ఏం కనుగొనవలసిఉన్నది?<br>♦ ఏ విధంగా కనుగొనవచ్చు? ఆలోచించండి?<br>♦ 10 నుండి 25 సంఖ్యల వరకు వర్గముల పట్టికను తయారుచేయండి.<br>♦ ఆ పట్టికలోని వర్గసంఖ్యలను గమనించండి.<br>♦ ఆ వర్గసంఖ్యలలో ఒకట్ల స్థానంలో ఏయే సంఖ్యలున్నాయి?<br>♦ ఇప్పుడు సమస్య (3)లో ఇచ్చిన సంఖ్యలలోని ఒకట్ల స్థానంలో ఏయే సంఖ్యలున్నాయి?<br>♦ ఇప్పుడు సమస్య (3)లోని సంఖ్యలు ఎందుకు పరిపూర్ణ వర్గ సంఖ్యలు కావో కారణాలు చెప్పండి.<br>4. అభ్యాసం 6.1లోని సమస్య 4ను ఎలా సాధిస్తామో కింది విధంగా పిల్లలచే చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యలో ఏయే సంఖ్యలు ఇచ్చారు?<br>♦ ఏం కనుగొనాలి?<br>♦ ఎలా కనుగొంటారు? ఆలోచించండి.<br>♦ ఆ సమస్యలోని ఒక సంఖ్య 17779 ను గమనించండి.<br>♦ అది సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా? ఎందుకు?<br>♦ అందులో 17779 లోని ఒకట్ల స్థానంలోని అంకె ఏది? | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ 9 యొక్క వర్గం ఎంత? అది సరిసంఖ్యనా. బేసి సంఖ్యనా? ఎందుకు?<br>♦ ఇప్పుడు 17779 యొక్క వర్గం సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా? ఎందుకు?<br>♦ అదేవిధంగా మరొక సంఖ్య 2826ను గమనించండి.<br>♦ ఇది సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా? ఎందుకు?<br>♦ 2826 యొక్క వర్గం సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా? కారణాలు చెప్పండి.<br>5. అభ్యాసం 6.1లోని సమస్య 5(i)ను ఎలా సాధిస్తామో కింది విధంగా పిల్లలచే చర్చింపజేస్తాను.<br>♦ 5(i)లోని సమస్యలో ఏమి కనుగొనాలి?<br>♦ 25, 26 సంఖ్యల వర్గాల మధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలుంటాయి? ఊహించండి.<br>♦ ఎలా కనుగొనవచ్చు?<br>♦ 2, 3 సంఖ్యల వర్గాలు ఎంత?<br>♦ 2, 3 ల యొక్క వర్గాల మధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలున్నాయి? రాయండి.<br>♦ 3, 4 ల యొక్క వర్గాలు ఎంత?<br>♦ 3, 4 ల యొక్క వర్గాల మధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలున్నాయి? రాయండి.<br>♦ 2, 3 మరియు 3, 4 ల వర్గ సంఖ్యల మధ్య ఎన్నెన్ని పూర్ణ సంఖ్యలున్నాయి? గమనించండి.<br>♦ ఇప్పుడు n, n+1 (రెండు వరుస సంఖ్యలు)ల వర్గాలమధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలుండవచ్చు)<br>♦ ఇప్పుడు 25, 26ల వర్గ సంఖ్యల మధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలుంటాయో పై సాధరణీకరణాన్ని బట్టి కనుగొనవచ్చా?<br>♦ 25, 26 ల వర్గ సంఖ్యల మధ్య ఎన్ని పూర్ణ సంఖ్యలుంటాయో కనుగొనండి. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | 6. అభ్యాసం 6.1లోని సమస్య 6ను ఎలా సాధించగలమో పిల్లలతో కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ 1+3 మొత్తం ఎంత?<br>♦ 1+3+5 మొత్తం ఎంత?<br>♦ 1+3+5+7 మొత్తం ఎంత?<br>♦ పై క్రమాలలోని సంఖ్యలను వాటి మొత్తములను పరిశీలించండి.<br>♦ ఏం గమనించారు?<br>♦ రెండు మొదటి వరుస బేసిసంఖ్యల మొత్తం ఎంత?<br>♦ 4 అనేది దేని యొక్క వర్గం?<br>♦ మూడు మొదటి బేసిసంఖ్యల మొత్తం ఎంత?<br>♦ 9 అనేది దేని యొక్క వర్గం?<br>♦ మొదటి నాలుగు బేసిసంఖ్యల మొత్తం ఎంత?<br>♦ 16 దేని యొక్క వర్గం?<br>♦ ఇప్పుడు చెప్పండి మొదటి ఐదు బేసింసఖ్యల మొత్తం ఎంత కావచ్చు?<br>♦ 25 దేని యొక్క వర్గం?<br>♦ మొదటి 9 బేసి సంఖ్యల మొత్తం ఏ సంఖ్య యొక్క వర్గం అవుతుంది?<br>♦ మొదటి 13 బేసిసంఖ్యల మొత్తం ఏ సంఖ్య యొక్క వర్గం అవుతుంది? | | |
| **III.పునశ్చరణ (Recap)** | మనం ఈరోజు వర్గ సంఖ్యల భావననుపయోగించి అభ్యాసం 6.1లోని సమస్యలసాధనను గురించి చర్చించుకున్నాం. అని తెలియజేస్తాను. | | |
| **IV. ఇంటిపని (Home work)** | అభ్యాసం 6.1లోని సమస్యలను వ్యక్తిగతంగా నోటుపుస్తకంలో సాధించమంటాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 | **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** : 4

**III. బోధనాంశం** : వర్గమూలాలు - పైథాగరియన్ త్రికాలు - అవగాహన | **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యల వర్గాలు కనుగొనగలరు.
- ఇచ్చిన సంఖ్యల వర్గమూలాలు కనుగొనగలరు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలు ఖచ్చిత వర్గాలు అవునో? కాదో? సకారణంగా తెలుపగలరు.
- ఇచ్చిన సంఖ్యలు పైథాగోరియన్ త్రికాలు అవుతాయో? కావో? కారణములు తెలుపగలరు.
- వర్గం - వర్గమూలానికి గల సంబంధమును అవగాహనపరచుకుంటారు.

**వ్యక్తపరచడం** :
- వర్గ సంఖ్యలు - వర్గ మూలాలను గణితపరిభాషలో వ్యక్తపరచగలరు. ఉదా॥ 144 = 12; $12^2$=144
  - 144 యొక్క వర్గమూలం 12
  - 12 యొక్క వర్గం 144
- పైథాగోరియన్ త్రికాలకు ఉదాహరణలు ఇవ్వగలరు.

**అనుసంధానం** :
- వర్గ సంఖ్యలు - వర్గమూలాల భావనలను గణితంలోని వివిధ అంకగణితం, బీజగణితం, రేఖాగణితం సంబంధిత సమస్యల సాధనలో సంధానం చేయగలరు.
- నిజజీవితంలో వివిధ సందర్భాలలో పై భావనలను సంధానం చేయగలరు.
- పై భావనలను వివిధ సబ్జక్టులలో అవసరమైన సందర్భాలలో సంధానం చయగలరు.
- --

**ప్రాతినిధ్యపరచడం- దృశ్యీకరించడం** :
- --

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, 1-100 వరకు గల వర్గమూలాలు, పైథాగరియన్ త్రికాల చార్టు. |
| i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్చలనంగావించాలి.)<br>♦ మొదటి మూడు బేసి సంఖ్యల మొత్తం దేని వర్గానికి సమానము?<br>♦ 'n' బేసి సంఖ్యల వర్గాల మొత్తంకు సూత్రం ఏమి?<br>♦ పాలింద్రామ్ అనగానేమి?<br>♦ 13 యొక్క వర్గం ఏమి?<br>♦ 25ను రెండు సమాన కారణాంకాల లబ్ధంగా చెప్పండి.<br>♦ రెండు సమాన కరాణాంకాలలో ఒకదాన్ని ఏమని పిలవవచ్చు? | | |
| ii) శీర్షికా ప్రకటన (Topic Announcement) | ♦ ఈ రోజు మనం వర్గమూలాలు గురించి తెలుసుకుందాం. | | |
| iv) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ ఇచ్చిన వివిధ ఆకారాలు, స్థలాల వైశాల్యాలు ఇచ్చినప్పుడు చుట్టుకొలతలు కనుగొను సందర్భంలో, భుజాల కొలతలు కనుగొనాల్సిన సందర్భంలో ఇంకా | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పాఠ్యపుస్తకంలోని పేజి నెం : 129 నుండి 6.3ని చదవమంటాను. అందులోని కీలక పదాలు, సంబంధాలు, గుర్తులు గుర్తింపజేస్తాను. వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో ఉదాహరణలతో వివరించి అవగాహన పరుస్తాను.)<br>ఉదా: పైథాగరియన్ త్రికము, ప్రాథమిక త్రికము. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ఆ) కృత్యము<br>(Activity) | (పేజి 129లోని చతురస్రాలను నల్లబల్లపై గీయించి చర్చిస్తూ కింది ప్రశ్నల ద్వారా సంఖ్యల వర్గమూలాలలను గురించి అవగాహన చేసుకునేలా కృత్యం నిర్వహిస్తాను.<br>♦ మొదటి చతురస్ర వైశాల్యం ఎంత?<br>♦ రెండవ చతురస్ర వైశాల్యం ఎంత?<br>♦ మూడవ చతురస్ర వైశాల్యం ఎంత?<br>♦ నాల్గవ చతురస్ర వైశాల్యం 25 (చ॥సెం.మీ.) అయిన భుజం విలువ ఎంత?<br>♦ చతురస్ర వైశాల్యం, దాని భుజముల మధ్య సంబంధం ఏమిటి?<br>♦ 169ని ఏ రెండు సమాన సంఖ్యల లబ్ధంగా రాయవచ్చు?<br>♦ వర్గసంఖ్యను రెండు సమాన కారణాంకాల లబ్ధంగా రాసిన కారణాంకాన్ని ఏమని పిలవవచ్చు?<br>♦ వర్గమూలం అనగానేమి?<br>♦ 36 వర్గమూలం ఎంత?<br>♦ 7 యొక్క వర్గం ఎంత?<br>♦ 49 వర్గమూలం ఎంత?<br>♦ వర్గమూలాలమును ఏ విధంగా సూచిస్తారు?<br>ఈ విధంగా పిల్లలచే చర్చింపజేస్తాను. | <br>49 యొక్క వర్గమూలం 7<br>$\sqrt{49} = 7$ | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (144, 225 ల వర్గమూలాలను కనుగొనండి అను సమస్యను నల్బల్లపై రాసి విద్యార్థులతో చర్చింపజేస్తూ సమస్య సాధనను అవగాహన పరుస్తాను.)<br>♦ ఇచ్చిన సంఖ్యలు ఏవి?<br>♦ 144 అనేది ఖచ్చిత వర్గమేనా? కారణమేమి?<br>♦ 144 ను ఏ రెండు సమాన కారణాంకాల లబ్ధంగా రాయవచ్చు?<br>♦ 144 యొక్క రెండు సమాన కారణాంకాలలో ఒక కారణాంకాన్ని ఏమని పిలుస్తాము?<br>♦ వర్గమూలమునకు గుర్తు ఏమి?<br>♦ 144 విలువ ఎంత?<br>♦ ఇదే విధంగా 225ని ఏ రెండు కారణాంకాల లబ్ధంగా రాయవచ్చు?<br>♦ 225 విలువ ఎంత? | -- | |
| **IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving)** | (విద్యార్థులకు ఒక మాదిరి సమస్యను ఇచ్చి వారిని వ్యక్తిగతంగా సాధించమంటాను. సమస్యా సాధనను గ్రూపులలో చర్చింపజేస్తాను. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే సమస్యాసాధనను నల్లబల్లపై రాసి పిల్లలచే చర్చింపజేస్తూ అవగాహనపరుస్తాను.)<br>సమస్య : కింది సంఖ్యల వర్గమూలాలను కనుగొనండి.<br>1) 64   2) 81   3) 289   4) 625 | 1. కింది సంఖ్యల వర్గమూలాలను కనుగొనండి.<br>1) 64   2) 81<br>3) 289   4) 625 | |
| **V. పునశ్చరణ (Recap)** | మనం ఈరోజు వర్గమూలాలు, పైథాగోరియన్ త్రికాల గురించి తెలుసుకున్నాం. అని mind mapping ద్వారా తెలియజేస్తాను. |  | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు **పీరియడ్ సంఖ్య** : 5

**III. బోధనాంశం** : ఇచ్చిన సంఖ్యల వర్గమూలాలు కనుగొనడం-అవగాహన (కారణాంక పద్ధతిన) **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- కారణాంక పద్ధతిన ఇచ్చిన సంఖ్యల వర్గమూలాలను కనుగొంటారు.
- ఇచ్చిన సంఖ్యల వర్గమూలాలు వరుస బేసిసంఖ్యలను తీసివేయడం ద్వారాకనుగొంటారు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలకు వర్గమూలాలు కనుగొని వాటికి తగిన కారణాలు చెప్పగలుగుతారు.

**వ్యక్తపరచడం** :
- ఇచ్చిన సంఖ్యల వర్గసంఖ్యలు - వర్గమూలాలను గణిత పరిభాషలో వ్యక్తపరచలరు అదేవిధంగా గణిత పరిభాషలోనున్న దాన్ని వాక్యరూపంలో వ్యక్తపరచగలరు.

**అనుసంధానం** :
- వర్గం - వర్గమూలం భావనలను గణితంలోని వివిధ అధ్యాయాల్లో అవసరమైన సందర్భాలలో సంధానం చేయగలరు.
- దైనందిన జీవితంలో వివిధ సందర్భాలలో పై భావనలను సంధానం చేయగలరు.
- పై భావనలను వివిధ సబ్జక్టులలో అవసరమగు సందర్భాలలో సంధానం చేయగలరు.

**ప్రాతినిధ్యపరచడం-** :
- --

**దృశ్యీకరించడం**
- --

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, నల్లబల్ల |
| i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్చలనంగావిస్తాను.)<br>♦ 4 యొక్క వర్గము ఏమి?<br>♦ ఖచ్చిత వర్గము అనగానేమి?<br>♦ వర్గమూలము అనగానేమి?<br>♦ $\sqrt{25}$ విలువ ఎంత? (25 వర్గమూలం ఎంత?<br>♦ 64 వర్గమూలము ఎంత? | $4^2$ = ?<br>$\sqrt{25}$ = ?<br>$\sqrt{64}$ = ? | |
| ii) శీర్షికా ప్రకటన (Topic Announcement) | ♦ ఈరోజు మనం కారణాంక విభజన పద్ధతిలో ఇచ్చిన సంఖ్యల వర్గమూలంను కనుగొనడం గురించి తెలుసుకుందాం. | | |
| iv) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ నిత్య జీవితంలో అనేక సంర్భాలలో మనము వర్గమూలము కనుగొనవలసిన అవసరం ఏర్పడుతుంది. ఉదా: వైశాల్యం కనుగొనుట, వ్యాసార్థం కనుగొనుట. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పాఠ్యపుస్తకంలోని పేజి నెం : 131, 132 పేజీలను విద్యార్థులచే చదివిస్తాను. అందులోని కీలక పదాలు, సంబంధాలు, గుర్తులను గుర్తింపజేస్తాను. వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో ఉదాహరణలతో వివరించి అవగాహనపరుస్తాను.)<br>ఉదా: బేసి సంఖ్యల బేధం ద్వారా వర్గమూలం, ప్రధాన కారణాంకాల పద్ధతి ద్వారా వర్గమూలం కనుగొనుట. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ఆ) కృత్యము-1 (Activity-1) | (విద్యార్థులను కింది విధమైన ప్రశ్నలు అడుగుతూ చర్చింపజేస్తూ అవగాహనపరుస్తాను)<br>♦ ఇచ్చిన సంఖ్య ఏది?<br>♦ ఏమి కనుక్కోవాలి.<br>♦ వర్గమూలమును ఏ పద్ధతులలో కనుగొనవచ్చో తెలుసా?<br>♦ వరుస బేసి సంఖ్యల బేధం ద్వారా వర్గమూలం కనుగొనుటకు ఏమి చేయాలి?<br>♦ ఎంతవరకు తీసివేయాలి?<br>♦ దీని ద్వారా ఏమి అర్థం చేసుకోవచ్చు? ఎందుకు? | 1. 49 విలువను వరుస బేసి సంఖ్యల బేధం పద్ధతి ద్వారా కనుగొనుము. | |
| కృత్యము-2 (Activity-2) | (ప్రధాన కారణాంకాల పద్ధతి ద్వారా వర్గమూలం కనుగొనుటకు విద్యార్థులను కింది ప్రశ్నల ద్వారా చేసి అవగాహనపరచండి.)<br>♦ ఇచ్చిన సంఖ్య ఏది?<br>♦ మనము ఏమి కనుగొనాలి?<br>♦ ప్రధాన కారణాంకాల పద్ధతిలో వర్గమూలం కనుగొనుటకు ఏమి చేయాలి?<br>♦ ప్రధాన కరణాంకాలు రాసిన తరువాత మనము ఏమి చేయాలి?<br>♦ ఎన్ని జతల సమాన కారణాంకాలు వచ్చాయి?<br>♦ ఇప్పుడు 484 యొక్క వర్గమూలం ఏమవుతుంది? ఎందుకు? | 1. ప్రధాన కారణాంకాల పద్ధతిలో వర్గమూలం కనుగొనుము. | |
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (136 యొక్క వర్గమూలమును వరుస బేసి సంఖ్య బేధం, ప్రధాన కారణాంకాల పద్ధతి ద్వారా కనుగొనుము అనునది నల్లబల్లపై రాసి సోపానాల ద్వారా పిల్లలతో చర్చింపజేస్తూ సాధనను అవగాహన పరుస్తాను.)<br>♦ ఇచ్చిన సంఖ్య ఏది?<br>♦ ఎన్ని పద్ధతులలో వర్గమూలం కనుగొనాలి?<br>♦ మొదటి సోపానంలో ఏమి చేశాము? | -- | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ అలా చేయగా ఎన్నవ సోపానంలో బేసి సంఖ్యను తీసివేయగా '0' వచ్చింది.<br>♦ ఎన్ని వరుస బేసి సంఖ్యలను తీసివేయగా '0' వచ్చింది?<br>♦ కావున 36 వర్గమూలం ఎంత?<br>♦ 36ని ఏమి చేయాలి?<br>♦ 36ని ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయగా ఏమి వచ్చాయి?<br>♦ సమాన కారణాంకాలు ఎన్ని జతలు వచ్చాయి?<br>♦ ప్రతి జత సమాన కారణాంకాల నుండి ఎన్ని కారణాంకాలు తీసుకోవాలి?<br>♦ వాటి లబ్ధం ఎంత?<br>♦ కావున 36 విలువ ఎంత?<br>♦ ఏ పద్ధతిలో వర్గమూలం కనుగొనుట సులభం. చెప్పండి. | -- | |
| IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving) | (విద్యార్థులకు ఒక మాదిరి సమస్యను ఇచ్చి వారిని వ్యక్తిగతంగా సాధంచమంటాను. సమస్యా సాధనను గ్రూపులలో చర్చింపజేస్తాను. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే సమస్యాసాధనను నల్లబల్లపై రాసి పిల్లలచే చర్చింపజేస్తూ అవగాహనపరుస్తాను.) | 1. 25 వర్గమూలంను వరుస బేసి సంఖ్యల బేధం పద్ధతి ద్వారా కనుగొనుము.<br>2. 2025కి ప్రధాన కారణాంకాల పద్ధతి ద్వారా వర్గమూలం కనుగనుము. | |
| V. పునశ్చరణ (Recap) | ఈ రోజు మనం వరుస బేసిసంఖ్య బేధం, ప్రధాన కారణాంకాల పద్ధతి ద్వారా వర్గమూలం కనుగొనుటకు తెలుసుకున్నాం. అని తెలియజేస్తాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

| | | | | |
|---|---|---|---|---|
| **I.** | **తరగతి** | : 8 | **విషయం** | : గణితం |
| **II.** | **అధ్యాయం-6** | : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** | : 6 |
| **III.** | **బోధనాంశం** | : అభ్యాసం 6.2 | **కాలం** | : 45 ని॥లు |

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యల యొక్క వర్గాలను ప్రధాన కారణాంక పద్ధతిని ఉపయోగించి కనుగొంటారు.
- ఇచ్చిన సంఖ్యను ఏ కనిష్ఠ సంఖ్యచే గుణిస్తే లేదా భాగిస్తే పరిపూర్ణ వర్గమవుతుందో కనుగొంటారు.

**కారణాలు తెలపడం – నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలు పరిపూర్ణ వర్గాలు అవుతాయో? కావో? తగిన కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** :
- ఇచ్చిన సంఖ్యల వర్గమూలంను గణిత పరిభాషలో వ్యక్తీకరించగలరు.

  ఉదా॥ $25 = 5 \longrightarrow$ 25 యొక్క వర్గమూలం 5.

**అనుసంధానం** :
- వర్గము – వర్గమూలం భావనలను ఉపయోగించి బీజగణితం, రేఖాగణితం, అంకగణితం మొదలగు వాటికి సంబంధింఇన సమస్యలు సాధించగలుగుతారు.

**ప్రాతినిధ్యపంచడం- దృశ్యీకరించడం** :
- --

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, నల్లబల్ల |
| i) పలకరింపు (Greetings) | శుభోదయం పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | చెప్పబోయే అంశంనకు సంబంధించిన పూర్వభావనలను పిల్లలు ఎంతమేరకు కలిగి ఉన్నారో ఈ కింది విధంగా తెలుసుకుంటాను.<br>♦ 25 యొక్క వర్గమూలం ఎంత?<br>♦ 100 యొక్క వర్గమూలం ఎంత?<br>♦ 125 ఖచ్చిత వర్గము అవుతుందా? ఎందుకు?<br>♦ 81 యొక్క వర్గమూలంను కారణాంకపద్ధతిలో కనుగొనండి.<br>♦ 243ను ఏ కనిష్ట సంఖ్యచే గుణిస్తే పరిపూర్ణ వర్గమవుతుంది? చేసి చూడాలి.<br>♦ 1024ను ఏ కనిష్ట సంఖ్యచే భాగిస్తే పరిపూర్ణ వర్గమవుతుంది? చెప్పగలరేమో ప్రయత్నించండి. | $\sqrt{25}$ = ?<br>$\sqrt{100}$ = ?<br>$\sqrt{81}$ = ? | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం అభ్యాసం 6.2లోని సమస్యలను సాధించడం గురించి చర్చిద్దాం అని తెలియజేస్తాను. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | పిల్లలూ! మీరు ముందు పీరియడ్‌లో నేర్చుకున్న వర్గ సంఖ్యలు వాటి వర్గమూలాలు భావనలను ఉపయోగించి అభ్యాసం 6.2 లోని సమస్యలను వ్యక్తిగతంగా సాధించవలసి ఉంటుంది. కాబట్టి ఆ సమస్యలను ఎలా సాధించగలరో ఈ రోజు చర్చించాల్సిన అవసరం ఉంది అని తెలియజేస్తాను. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>(పూర్తి తరగతి కృత్యం)<br>సమస్యాసాధన | పాఠ్యపుస్తకంలోని పేజి నెం. 133 & 134లోని అభ్యాసం 6.2లోని సమస్యలను సాధించుట గురించి పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>1. అభ్యాసం 6.2లోని సమస్య (1) iii ను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ మస్య 1ని చదవండి.<br>♦ ఏం కనుగొనవలసి ఉన్నది?<br>♦ సమస్య 1లోని (iii)వ లెక్కను గమనించండి.<br>♦ 4096 యొక్క వర్గమూలం ఎలా కనుగొంటారు?<br>♦ 4096ని ప్రధానకారణాంకాలుగా విభజించండి. ఎలా విభజిస్తారు?<br>♦ తరవాత ఏం చేస్తే 4096 వర్గమూలం కనుగొనవచ్చు?<br>♦ 4096ను ప్రధాన కరాణాంకాలుగా విభజించినా తరవాత అందులో సమాన కారణాంకాలను జతలుగా రాయండి. ఏం గమనించారు?<br>♦ ఆ ప్రతి జతలోను ఎన్ని సమాన కరాణాంకాలున్నాయి? దాని వర్గమూలం ఎంత?<br>♦ ప్రతి జతలో నుండి ఒక కారణాంకాన్ని తీసుకోండి.<br>♦ ఇప్పుడు 4096 యొక్క వర్గమూలంను కనుగొనడం సులభమేనా? ఎంతో కనుగొనండి.<br>♦ ఈ విధంగానే సమస్య 1లోని సంఖ్యలన్నిటికీ ప్రధాన కారణాంక పద్ధతిన వర్గమూలాలు కనుక్కోండి. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | 2. అభ్యాసం 6.2లోని సమస్య (2)ను ఎలా సాధిస్తారో పిల్లలతో కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ ఏఏం కనుగొనాలి?<br>♦ ఎలా కనుగొనవచ్చు?<br>♦ 3645ను ప్రధాన కారణాంకాలుగా విభజించదలరా? విభజించండి.<br>♦ తరవాత ఏం చేయాలి?<br>♦ సమాన కారణాంకాల జతలలో రాసి పరిశీలించండి.<br>♦ 3645ను ఏ కనిష్ట సంఖ్యచే గుణిస్తే పరిపూర్ణ వర్గం అవుతుందో చెప్పండి?<br>– ఇదేవిధంగా సమస్య (3), సమస్య (4)లను సాధించే ప్రయత్నం చేయండి.<br>3. అభ్యాసం 6.2లోని సమస్య (5)ను పిల్లలు ఏ విధంగా సాధించగలరో కింది విధంగా చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యను చదవండి.<br>♦ సమస్యలో ఏం కనుగొనమని ఉన్నది?<br>♦ సమస్యలో ఇచ్చిన సమాచారం ఏమిటి?<br>♦ తోటలో ఉన్న మొత్తం చెట్లు ఎన్ని?<br>♦ తోటలోని చెట్లన్ని ఏవిధంగా అమరి ఉన్నాయి? ఎన్ని అడ్డువరుసలు, ఎన్ని నిలువు వరుసలలో ఉన్నవని సమస్య ద్వారా తెలుస్తుంది?<br>♦ తోటలోని మొత్తం చెట్లు సంఖ్య అడ్డువరుసలు మరఋఇయు నిలువు వరుసల సంఖ్యల లబ్దానికి ఏమైనా సంబంధం ఉందా? | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ అయిన చెట్ల సంఖ్య లేదా తోటలోని వరుసల సంఖ్య ఎలా కనుగొనవచ్చు? ఏ భావననుపయోగిస్తారు?<br>♦ 1521 వర్గమూలం ఎలా కనుగొంటారు?<br>♦ 1521 యొక్క వర్గమూలం దేన్ని సూచిస్తుంది?<br>♦ ఈ విధంగా ఈ సమస్యను సాధించాలి.<br>– ఇదే విధంగా సమస్య (6) మరియు (8)లను సాధించే ప్రయత్నం చేయమని అంటాను.<br>4. అభ్యాసం 6.2లోని సమస్య 7ను ఎవి విధంగా సాధిస్తారో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యను చదవండి.<br>♦ సమస్యలో ఇచ్చిన సమాచారం ఏమిటి?<br>♦ ఏమి కనుగొనవలసి ఉన్నది?<br>♦ ఎలా కనుగొనవచ్చు?<br>♦ మొదటి సంఖ్యను $x$ అనుకుంటే రెండవ సంఖ్య ఏం అవుతుంది?<br>♦ ఆ రెండు సంఖ్యల లబ్ధం ఏమవుతుంది? అది దేనికి సమానం?<br>♦ ఇప్పుడు అది ఏ రూపంలో ఉంది?<br>♦ ఆ బీజీయ సమీకరణాన్ని సాధించి $x$ విలువను కనుగొనండి.<br>♦ ఆ తరవాత కావలసిన రెండు సంఖ్యలు కనుగొనవచ్చా?<br>♦ ఈ విధంగా సమస్యను సాధించండి. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | 5. అభ్యాసం 6.2లోని సమస్య 9వ సమస్యను ఎలా సాధించాలో కింది విధంగా పిల్లలచే చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యను చదవండి.<br>♦ సమస్యలో ఏం కనుగొనమన్నారు?<br>♦ సమస్యలో ఇచ్చిన సమాచారం ఏమిటి?<br>♦ చతురస్ర పొలం వైశాల్యం నుండి చతురస్ర భుజం పొడవు ఎలా కనుగొంటారు?<br>♦ చతురస్ర భుజం పొడవు తెలిస్తే చతురస్ర చుట్టుకొలత ఎలా కనుగొంటారు?<br>♦ ఇచ్చిన దీర్ఘచతురస్ర వెడల్పు $x$ అనుకుంటే దాని పొడవు ఏమవుతుంది?<br>♦ అప్పుడు దీర్ఘచతురస్ర చుట్టుకొలత ఎంత? అది దేనికి సమానం?<br>♦ ఎలవును దీర్ఘచతురస్ర చుట్టుకొలతను చతురస్ర చుట్టుకొలతకు సమానం చేసి బీజీయ సమీకరణ సాధన ద్వారా పొడవు, వెడల్పులు కనుగొనవచ్చా?<br>♦ దీర్ఘచతురస్ర పొడవు, వెడల్పులు తెలిస్తే దాని వైశాల్యం కనుగొనవచ్చా? ఎలా కనుగొంటారు?<br>♦ ఈ విధంగా సమస్యను సాధించండి. | | |
| **III.పునశ్చరణ (Recap)** | ఈరోజు మనం వర్గమూలాలు భావనను ఉపయోగించి అభ్యాసం 6.2లోని సమస్యలను ఎలా సాధించాలో చర్చించాం. అని మరొకసారి ముఖ్యాంశాలను పునశ్చరణ గావిస్తాను. | | |
| **IV. ఇంటిపని (Home work)** | అభ్యాసం 6.2లోని సమస్యలను వ్యక్తిగతంగా పిల్లలచే వారి నోటుపుస్తకాలలో సాధించమంటాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు **పీరియడ్ సంఖ్య** : 7

**III. బోధనాంశం** : భాగహారపద్ధతిలో ఇచ్చిన సంఖ్యల వర్గమూలం కనుగొనుట **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యల యొక్క వర్గమూలాలను భాగహార పద్ధతిన కనుగొంటారు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలు పరిపూర్ణ వర్గసంఖ్యలు అవుతాయో? కావో? కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** :
- వర్గసంఖ్యలకు వర్గమూలంను కనుగొని కారణాలు తెలుపగలరు.

**అనుసంధానం** :
- వర్గము - వర్గమూలం భావనలను ఉపయోగించి బీజగణితం, రేఖాగణితం, అంకగణితం మొదలగు వాటికి సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.

**ప్రాతినిధ్యపరచడం- దృశ్యీకరించడం** :
- --

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)**<br>i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | ♦ పాఠ్యపుస్తకం, నల్లబల్ల, 1–30 వరకు గల వర్గమూలాల చార్టు |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming)<br><br>iii) శీర్షిక ప్రకటన (Announcement of the topic)<br>iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్చులనంగావిస్తాను.)<br>♦ 8 యొక్క వర్గము ఏమి?<br>♦ 25 వర్గమూలము ఎంత?<br>♦ వర్గమూలము కనుగొనుటకు ఏమేమి పద్ధతులు కలవు?<br>♦ వర్గమూలం కనుగొనుటలో ఏ పద్ధతి సులభమైనది?<br>♦ ఇవి కాక ఇంకా ఏమైనా పద్ధతులన్నాయా?<br>♦ ఈ రోజు మనం భాగహార పద్ధతిలో వర్గమూలాలను కనుగొనడం గురించి తెలుసుకుందాం.<br>♦ నిత్య జీవితంలో మనము అనేక సంర్భాలలో వర్గమూలాలను కనుగొనవలసిన అవసరం ఏర్పడుతుంది. ఉదా: వైశాల్యం, వ్యాసార్థం కనుగొనుట. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading)<br><br>ఆ) కృత్యము (Activity) | (విద్యార్థులచే పాఠ్య పుస్తకంలోని పేజి నెం : 134లోని భాగహారపద్ధతిన వర్గమూలం కనుగొను శీర్షిక కింది సమాచారాన్ని చదివిస్తాను. అందులోని కీలక పదాలు, సంబంధాలు, గుర్తులను గుర్తింపజేస్తాను. వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో ఉదాహరణలతో వివరించి అవగాహనపరుస్తాను.<br>(పాఠ్యపుస్తకం పేజి నెంబరు 134లోని సమస్యను నలబల్లపై రాయండి. విద్యార్థులకు కింది సూచనలు సోపానాల ద్వారా చరిస్తూ అవగాహనపరుస్తాను.)<br>♦ ఇచ్చిన సంఖ్య ఏది?<br>♦ మనం ఏమి చేయాల్సి ఉంది?<br>♦ ఏ పద్ధతిలో వర్గమూలం కనుగొనాలి?<br>♦ భాగహార పద్ధతిలో వర్గమూలం కనుగొనుటలో గల సోపానాలు ఏమిటి? ఎలా? | 1. 784 వర్గమూలమును భారహార పద్ధతిన కనుగొనుము. | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (పాఠ్యపుస్తకం పేజి 134లోని సమస్యను నల్లబల్లపై రాసి ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం ద్వారా చర్చింపజేస్తూ సమస్యాసాధనను అవగాహనపరుస్తాను.)<br>◆ ఇచ్చిన సంఖ్య ఏది?<br>◆ ఏమి కనుగొనాలి?<br>◆ మొదటి సోపానంలో ఏమి చేశాము?<br>◆ రెండవ సోపానంలో ఏ పరిపూర్ణ వర్గం తీసుకున్నాం?<br>◆ 3వ సోపానంలో తీసివేయగా ఎంత వచ్చింది?<br>◆ 4వ సోపానంలో విభాజ్యానికి సరిపోయే విభాజకం కొరకు భాగఫలాన్ని రెట్టింపు చేసిన ఎంత వచ్చును?<br>◆ 4 ప్రక్కన గల ఖాళీగదిలో ఏ అంకె వస్తుంది? ఊహించండి.<br>◆ ఏ అంకె తీసుకొనిన దాని లబ్ధం 384కు సమానమగును.<br>◆ 6వ సోపానంలో తీసివేయగా శేసం ఎంత వచ్చింది?<br>◆ దీని ద్వారా 784 వర్గమూలం ఎంత అని చెప్పవచ్చు? | -- | |
| **IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving)** | (పాఠ్యపుస్తకం పేజి నెంబరు 136లోని 8వ సమస్యను నల్లబల్లపై రాస్తాను. పిల్లలను నోటు పుస్తకంలో సమస్యను రాసుకుని వ్యక్తిగతంగా సాధించమంటాను. తరువాత వారు చేసిన సమస్యాసాధనను గ్రూపులలో చర్చింపజేస్తాను. ఏవైనా చిన్న చిన్న తప్పులు చేస్తే సరిగా చేసేలా ప్రోత్సహిస్తాను. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే మరొక సమస్యను నల్లబల్లపై రాసి సమస్య సాధనను వివరిస్తూ అవగాహనపరుస్తాను.) | 1. 8281 యొక్క వర్గమూలమును భాగహార పద్ధతినే కనుగొనుము. | |
| **V. పునశ్చరణ (Recap)** | ఈ రోజు మనం పూర్ణ సంఖ్యల యొక్క వర్గమూలాలను భాగహార పద్ధతిలో కనుగొనుటను తెలుసుకున్నాం. అని పునఃశ్చరణ గావిస్తాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

| | | | | |
|---|---|---|---|---|
| I. | **తరగతి** | : 8 | **విషయం** | : గణితం |
| II. | **అధ్యాయం-6** | : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** | : 8 |
| III. | **బోధనాంశం** | : అభ్యాసం 6.3 | **కాలం** | : 45 ని॥లు |

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :

- ఇచ్చిన సంఖ్యల యొక్క వర్గమూలాలను భాగహారపద్ధతిన కనుగొంటారు. దశాంశ సంఖ్యలకు వర్గమూలాలు కనుగొంటారు.
- ఇచ్చిన సంఖ్య నుండి ఏ కనిష్ట సంఖ్యను తీసివేసిన లేదా ఇచ్చిన సంఖ్యను ఏ కనిష్ట సంఖ్యను కలిపిన పరిపూర్ణ వర్గమవుతుందో కనుగొంటారు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**

- ఇచ్చిన సంఖ్యలు పరిపూర్ణ వర్గసంఖ్యలు అవుతాయో? కావో? తగిన కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** :

- ఇచ్చిన సంఖ్యల వర్గమూలంను గణిత పరిభాషలో వ్యక్తపరచగలరు.

**అనుసంధానం** :

- "వర్గమూలము" - భావనలను అంకగణితం, బీజగణితం, రేఖాగణితానికి సంబంధించిన సమస్యల సాధనలో సంధానం చేయగలరు.

**ప్రాతినిధ్యపరచడం- దృశ్యీకరించడం** :

- --

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, నల్లబల్ల |
| i) పలకరింపు (Greetings) | గుడ్‌మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | చెప్పబోయే అంశంనకు సంబంధించిన పూర్వభావనలను పిల్లలు ఎంతమేరకు కలిగి ఉన్నారో కింది సందర్భం ద్వారా చర్చింపజేస్తూ తెలుసుకుంటాను.<br>♦ ఒక పాఠశాలలో నిర్వహించిన గణిత మేళాకు మొత్తం 256 మంది పిల్లలు హాజరై గణిత బోధనోపకరణాలను పరిశీలించి వాటి వినియోగాన్ని గురించి తెలుసుకున్నారు. ముగింపు సమావేశంలో ఆ పిల్లలందరూ కొన్ని వరుసల్లో కూర్చొన్నారు. ప్రతి వరుసలోని పిల్లల సంఖ్య వారు కూర్చున్న వరుసల సంఖ్యకు సమానం. అయిన పిల్లలు మొత్తం ఎన్ని వరుసల్లో కూర్చొన్నారు? చెప్పగలరా?<br>♦ సమాధానం ఏమిటి?<br>♦ ఎలా చెప్పగలిగారు?<br>♦ మీరు చెప్పిన సమాధానం సరైనదేనా?<br>♦ ఇంకా ఏదైనా పద్ధతిలో కనుగొనవచ్చా? | | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం అభ్యాసం 6.3లోని సమస్యలను సాధించడం గురించి చర్చిద్దాం. అని తెలియజేస్తాను. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | పిల్లలూ! మీరు ముందు పీరియడ్‌లో నేర్చుకున్న వర్గమూలాల భావనలను ఉపయోగించి అభ్యాసం 6.3 లోని సమస్యలను వ్యక్తిగతంగా సాధించవలసి ఉంటుంది. కాబట్టి ఆ సమస్యలను ఎలా సాధించగలరో ఈ రోజు చర్చిద్దాం. అని తెలియజేస్తాను. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>(పూర్తి తరగతి కృత్యం) సమస్యాసాధన | పాఠ్యపుస్తకంలోని పేజి నెం. 138 లోని అభ్యాసం 6.3లోని సమస్యలను సాధించుట గురించి పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>1. అభ్యాసం 6.3లోని సమస్య 1 (i) ను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్య 1ను చదవండి.<br>♦ మస్య 1 (i) లో 1089కి ఏం కనుగొనవలసి ఉన్నది?<br>♦ 1089 యొక్క వర్గమూలం ఏవిధంగా కనుగొనవచ్చు?<br>♦ 1089 యొక్క వర్గమూలం తెలపండి.<br>♦ ఈ విధంగా పై సమస్యను సాధించుట గురించి చర్చింపజేస్తాను. అలాగే సమస్య (2)లోని దశాంశ సంఖ్యల వర్గమూలాలను కనుగొనే ప్రయత్నం చేయమంటాను.<br>2. అభ్యాసం 6.3లోని సమస్య 3ను ఎలా సాధించాలో పిల్లలతో కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ సమస్యలో ఇచ్చిన సమాచారం ఏమిటి?<br>♦ ఏమి కనుగొనవలసి ఉన్నది?<br>♦ ఏ విధంగా చేస్తారు?<br>♦ 4000 భాగహారపద్ధతిలో వర్గమూలం కనుగొనే ప్రక్రియలో వచ్చే శేషంను గమనించండి. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ 4000 నుండి ఏ కనిష్ఠ సంఖ్యను తీసివేసిన పరిపూర్ణ వర్గం అవుతుందో రాయవచ్చా?<br>♦ ఈ విధంగా పై సమస్యను సాధించండి. అలాగే సమ్య 7ను కూడా పై విధంగానే సాధించే ప్రయత్నం చేయండి.<br>3. అభ్యాసం 6.3లోని సమస్య 4ను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ ఏమి ఇచ్చారు? ఏమి కనుగొనాలి?<br>♦ చతురస్ర వైశాల్యం ఇస్తే దాని భుజం పడవు ఎలా కనుగొంటారు?<br>♦ 4489 వర్గమూలం ఏ విధంగా కనుగొంటారు?<br>♦ 4489 యొక్క వర్గమూలం చతురస్ర భుజం పొడవు అవుతుంది.<br>4. అభ్యాసం 6.3లోని సమస్య 5ను ఎలా సాధించాలో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ సమస్యలో ఇచ్చిన సమాచారం ఏమిటి?<br>♦ ఏం కనుగొనాలి?<br>♦ 8289 మొక్కలను తోటమాలి ఏ ఆకారంలో నాటాడు?<br>♦ 8289 మొక్కలలో ఎన్ని మొక్కలను చతురస్రాకారంలో నాటగలడు? ఎలా కనుగొంటారు?<br>♦ నాటిన తరువాత ఎన్ని మొక్కలు మిగిలినవి? | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ఇప్పుడు ప్రతివరుసలో నాటిన మొక్కలు ఎన్నో చెప్పవచ్చా?<br>♦ఈ విధంగా పై సమస్యను సాధించగలం అని చర్చింపజేస్తాను.<br>5. అభ్యాసం 6.3లోని సమస్య 8వ సమస్యలోని సంఖ్యల వర్గమూలాలను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యలో ఇచ్చిన సంఖ్యల్లో 97 గురించి చర్చిద్దాం.<br>♦ 97 ఏయే వర్గ సంఖ్యల మధ్య ఉండవచ్చు?<br>♦ దాని యొక్క వర్గమూలం దదేనికి దగ్గరగా ఉండవచ్చు? | | |
| **III.పునశ్చరణ (Recap)** | ఈ రోజు మనం అభ్యాసం 6.3లోని సమస్యాసాధనను చర్చించాం. అని తెలియజేస్తాను. | | |
| **IV. ఇంటిపని (Home work)** | అభ్యాసం 6.3లోని సమస్యలను పిల్లలను వారి నోటుపుస్తకంలో వ్యక్తిగతంగా సాధించమంటాను. | | |

## పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 | **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** : 9

**III. బోధనాంశం** : ఘనసంఖ్యలు పరిచయం - అవగాహన | **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యల ఘనములు కనుగొంటారు.
- వాటికి సంబంధించిన సమస్యలు సాధిస్తారు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలలో ఏవి ఘనసంఖ్యలో? ఏవి కావో? కారణములు తెలుపుతారు.

**వ్యక్తపరచడం** :
- ఇచ్చిన సంఖ్యల ఘనంను గణిత పరిభాషలో వ్యక్తపరుస్తారు. ఉదా : $2^3 = 8$

**అనుసంధానం** :
- ఘనసంఖ్యల భావనను జ్యామితిలో వివిధ త్రిపరిమాణ వస్తువుల ఘనపరిమాణం కనుగొనడంలో, అదేవిధంగా బీజగణితంలో బీజీయ సమీకరణాల సాధనలో అనుసంధానం చేయగలుగుతారు.

**ప్రాతినిధ్యపరచడం- దృశ్యీకరించడం** : -

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | పాఠ్యపుస్తకం, నల్లబల్ల 1-100 వరకు సంఖ్యల చార్టు |
| i) పలకరింపు (Greetings) | గుడ్‌మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్బలనంగావించాలి.)<br>♦ వర్గము అనగా నేమి?<br>♦ 3 యొక్క వర్గము ఎంత?<br>♦ వర్గమూలము అనగానేమి?<br>♦ ఒక సంఖ్యను అదే సంఖ్యచే రెండుసార్లు గుణించగా వచ్చు లబ్ధాన్ని ఏమంటారు?<br>♦ దానిని గణిత భాషలో ఎలా సూచిస్తారు?<br>♦ ఒక సంఖ్యను అదే సంఖ్యచే మూడుసార్లు గుణించగా వచ్చు లబ్ధాన్ని ఏమని పిలువవచ్చు? | | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం 'ఘనసంఖ్యలు' గురించి తెలుసుకుందాం. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ నిత్య జీవితంలో అనేక సంర్భాలలో ఘన సంఖ్యలను ఉపయోగించవలసిన అవసరం ఏర్పడుతుంది.<br>ఉదా : ఘనపరిమాణం కనుగొనుట, ఘనాల వైశాల్యం కనుగొనుట వంటివి. కావున మనం ఘన సంఖ్యలు తెలుసుకోవాలి. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పాఠ్యపుస్తకంలోని పేజీలు 139, 140లను విద్యార్థులచే క్షుణ్ణంగా చదివించండి. అందులోని కీలక పదాలు, సంఖ్యల గుర్తులను గుర్తింపజేయండి. వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో ఉదాహరణలతో వివరించి అవగాహనపరచండి.<br>ఉదా : సమఘనం, ఘనము, పరిపూర్ణ ఘన సంఖ్యలు. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ఆ) కృత్యము-1 (Activity-1)<br><br>కృత్యము-2 (Activity-2) | ♦ 1ను మూడు సార్లు గుణించగా ఎంత వస్తుంది?<br>♦ 2ను అదే సంఖ్యచే 3 సార్లు గుణిస్తే ఎంత వస్తుంది?<br>♦ 3ను అదే సంఖ్యచే 3 సార్లు గుణిస్తే ఎంత వస్తుంది?<br>♦ 4ను అదే సంఖ్యచే 3 సార్లు గుణిస్తే ఎంత వస్తుంది?<br>♦ ఒక సంఖ్యను అదే సంఖ్యచే 3 సార్లు గుణించగా వచ్చు లబ్ధాన్ని ఏమని పిలవవచ్చు?<br>♦ ఇలాగే 1 నుండి 20 వరకు గల ఘన సంఖ్యలను చెప్పండి.<br>♦ 1, 11 యొక్క ఘన సంఖ్యల ఒకట్ల స్థానంలో ఎంత వచ్చింది?<br>♦ 0, 4, 6, 9 ఒకట్ల స్థానంలో గల సంఖ్యల ఘనాల ఒకట్ల స్థానంలో ఏ సంఖ్య వస్తుంది? | ఘనము అనగా ఒక సంఖ్యను అదే సంఖ్యచే మూడు సార్లు గుణించగా వచ్చు సంఖ్య.<br>$1 \times 1 \times 1 = 1^3 = 1$<br>$2 \times 2 \times 2 = 2^3 = 8$<br>$1^3 = 1$ $11^3 = 1331$<br>$2^3 = 8$ $12^3 = 1228$ | |
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (కింది సంఖ్యల ఘనాలను కనుగొని వాటి ఒకట్ల స్థానంలో ఉండు సంఖ్యలను తెలపండి.)<br>i) 8 ii) 16 iii) 21<br>పై సమస్యను నల్లబల్లపై రాసి విద్యార్థులతో చర్చిస్తూ సమస్య సాధనను అవగాహన పరచండి.<br>♦ ఇచ్చిన సంఖ్యలు ఏవి?<br>♦ ఏమి కనుగొనాలి?<br>♦ ఘనము కనుగొనాలంటే ఏమి చేయాలి?<br>♦ 8 యొక్క ఘనం ఎంత వచ్చింది?<br>♦ 8 యొక్క ఘనం ఒకట్ల స్థానలో ఉండు సంఖ్య ఏది?<br>♦ ఇలాగే 16, 2 ల ఘనములు ఎంత?<br>♦ వాటి ఒకట్ల స్థానంలో ఉండు సంఖ్యలను తెలపండి? | 1 కింది సంఖ్యల ఘనమూలాలను కనుగొని వాటి ఒకట్ల స్థానంలో ఉంచు సంఖ్యలను తెలపండి.<br>సాధన : ఘనం అనగా ఒక సంఖ్యను అదే సంఖ్యచే 3 సార్లు గుణించగా వచ్చు లబ్ధం.<br>8 ఘంన = $8 \times 8 \times 8 = 512$<br>8 యొక్క ఘనం ఒకట్ల స్థానంలో ఉండు సంఖ్య 2<br>16 యొక్క ఘనం = $16 \times 16 \times 16 = 4096$<br>16 యొక్క ఘనం ఒకట్ల స్థానంలో ఉండు సంఖ్య 6<br>21 యొక్క ఘనం = $21 \times 21 \times 21 = 9261$<br>$21^3$లో ఒకట్ల స్థానంలో ఉండు సంఖ్య = 9261 | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving)** | (పిల్లలకు ఒక మాదిరి సమస్యను నల్లబల్లపై రాస్తాను. పిల్లలను నోటు పుస్తకం సమస్యను రాసుకుని వ్యక్తిగతంగా సాధించమంటాను. తరువాత సమస్యాసాధనను గ్రూపులలో చర్చింపజేస్తాను. ఏవైనా చిన్న చిన్న తప్పులు చేస్తే చర్చింపచేస్తూ సరిగా చేసేలా ప్రోత్సహిస్తాను. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే మరొక సమస్యను నల్లబల్లపై రాసి సమస్యాసాధనను అవగాహన పరుస్తాను.) | 1. కింది సంఖ్యల ఘనాలను కనుగొని వాటి ఒకట్ల స్థానంలో ఉండు సంఖ్యలను తెలపండి.<br>i) 8 ii) 16 iii) 21 | |
| **V. పునశ్చరణ (Recap)** | ♦ మన సంఖ్యలు వాటి ధర్మాలు, ఏవి ఘనసంఖ్యలో కావో తెలుసుకున్నాము. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **I.** | **తరగతి** | : 8 | **విషయం** | : | గణితం |
| **II.** | **అధ్యాయం-6** | : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** | : | 10 |
| **III.** | **బోధనాంశం** | : ఘనసంఖ్యలు – అమరికలు | **కాలం** | : | 45 ని॥లు |

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యలకు ఘనములు కనుగొనగలరు.

**కారణాలు తెలపడం – నిరూపణలు చేయడం :**
- ఘనసంఖ్యలకు సంబంధించిన అమరికలను అవగాహన చేసుకుంటారు. అమరికలలోని సంబంధాలకు కారణాలు తెలుపగలరు.
- ఘనసంఖ్యల అమరికలకు సాధారణీకరణలు చేసి కారణాలు తెలుపగలరు.
- ఘనసంఖ్యల అమరికలను కొనసాగించగలరు.

**వ్యక్తపరచడం** : ఘన సంఖ్యలను – అమరికలను అవగాహన చేసుకొని వాటి మొత్తాన్ని సాధారణ రూపంలో వ్యక్తపరచగలరు.

**అనుసంధానం** : ఘన సంఖ్యల భావనను వివిధ గణిత సంబంధ మస్యలు సాధించుటలో సంధానం చేయగలరు.

**ప్రాతినిధ్యపరచడం– దృశ్యీకరించడం** : ఘనసంఖ్యల అమరికలను ఘనాలలో చూపగలరు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | పాఠ్యపుస్తకం, నల్లబల్ల 1-30 వరకు ఘనాల చార్టు |
| i) పలకరింపు (Greetings) | గుడ్‌మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్బలనంగావించాలి.)<br>◆ ఘన సంఖ్య అనగా నేమి?<br>◆ 3 యొక్క ఘనము ఎంత?<br>◆ 64 ఘన మూలాలు ఎంత?<br>◆ ఘన సంఖ్యల అమరికలవలె ఘనసంఖ్యలతో ఏర్పరచవచ్చు? | | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం ఘనసంఖ్యలు–అమరికలు గురించి తెలుసుకుందాం. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ◆ నిత్య జీవితంలో అనేక సంర్భాలలో ఘనాల అమరికలను తెలుసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.<br>ఉదా : ఘనపరిమాణం, రంగులు గల ఘనాల పెట్ట, కనుక ఘనం ఘనాల అమరికను తెలుసుకుందాం. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పాఠ్యపుస్తకంలోని పేజీలు 141, 142లోని కొన్ని ఆసక్తికర అమరికలు, ఘనసంఖ్యలు మరియు వాటి కారణాంకాల శీర్షిక కింద ఉన్న విషయాలు చదివించి కీలక పదాలను గుర్తింపజేసి నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో అవగాహనపరచండి.<br>ఉదా : ఘనసంఖ్యలు, ప్రధాన కారణాంకములు, త్రికములు, సంపూర్ణ ఘనము. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ఆ) కృత్యము-1 (Activity-1) | ♦ 1 యొక్క ఘన విలువ ఎంత?<br>♦ 1 యొక్క వర్గము ఎంత?<br>♦ అవి రెండు సమానమేనా?<br>♦ 1 యొక్క ఘనం, 2ల యొక్క ఘనంల మొత్తం ఎంత?<br>♦ 1, 2ల మొత్తం యొక్క వర్గం ఎంత?<br>♦ అవి రెండు సమానమేనా?<br>♦ 1, 2, 3ల ఘనాల మొత్తం ఎంత?<br>♦ ఇవి రెండు సమానమేనా?<br>♦ వీటి మధ్య ఎలాంటి సంబంధం కలదు?<br>♦ ఈ అమరికలో దాగియున్నది ఏమిటి?<br>♦ దీనిని పొడిగించగలవా? | $1^3 = 1^2$<br>$1^3+2^3 = (1+2)^3 = (3)^2$<br>$1^3+2^3+3^3=(1+2+3)^2=(6)^2$<br>$1^3 + 2^3 + 3^3 + 4^3 =$<br>$(1 + 2 + 3 + 4)^2 =$<br>$(----)^{----}$ | |
| కృత్యము-2 (Activity-2) | ♦ ప్రధాన కారణాంకం అనగానేమి?<br>♦ 64 ప్రధాన కారణాంకాలు తెలపండి?<br>♦ ఇలాగే 216 యొక్క కారణాంకాలు తెలపండి?<br>♦ మూడు ప్రధాన సమాన కారణాంకాలను సమీకరిస్తే దానిని ఏమి అనవచ్చు?<br>♦ ప్రధాన కారణాంకాలు త్రికములగా ఉంటే ఆ సంఖ్యలను ఏమంటారు? | $64 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2$<br>$216 = 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3$<br>ప్రతి కారణాంక సంఖ్య 3 సార్లు వచ్చింది కావున ప్రధాన కారణాంకాలను "త్రికములు" అనవచ్చు.<br>ప్రధాన కారణాంకాలు "త్రికముగా"లేని సంఖ్య సంపూర్ణ ఘన సంఖ్య కాదు. | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (పాఠ్యపుస్తకం పేజి 142లోని 3వ సమస్య, 143లోని 1వ సమస్యను నల్లబల్లపై రాసి కింది విధంగా ప్రశ్నలడుగుతూ విద్యార్థులతో చర్చిస్తూ సమస్యా సాధనను అవగాహన పరచండి.)<br>◆ 1 ఘన విలువ దాని వర్గానికి సమానం అవుతుంది?<br>◆ 1, 2ల ఘన విలువల మొత్తం ఎంత?<br>◆ 1, 2ల మొత్తం యొక్క వర్గం ఎంత?<br>◆ 1, 2ల ఘనాల మొత్తం ఆ సంఖ్యల మొత్తం యొక్క వర్గానికి సమానమేనా?<br>◆ 1, 2, 3ల ఘనాల మొత్తం ఎంత?<br>◆ 1, 2, 3ల మొత్తం యొక్క వర్గం ఎంత?<br>◆ అవి రెండు సామానమేనా?<br>◆ ఇలాగే నీవు సొంతంగా ఏమైనా చెప్పగలరా?<br>◆ ఇలా అమరికను పొగిడించగలరా?<br>◆ 'n' సంఖ్యల ఘనాల మొత్తం దేనికి సమానం?<br>◆ రెండవ సమస్యలో ఇచ్చిన సంఖ్య ఏది?<br>◆ ఏమి కనుక్కోవాలి?<br>◆ 540ని ప్రధాన కారణాంకాల లబ్ధంగా తెలపండి?<br>◆ ప్రధాన కారణాంకాల లబ్ధంలో ముందు ఎన్ని సార్లు వచ్చింది?<br>◆ 2, 5లు త్రికములుగా ఉన్నాయా?<br>◆ 540ని సంపూర్ణ ఘనం అని చెప్పవచ్చునా? | 1. $1^3 = 1^2$<br>$1^3 + 2^3 = (1 + 2)^2 = 3^2$<br>$1^3 + 2^3 + 3^3 = (1 + 2 + 3)^2 = 6^2$<br>$1^3 + 2^3 + 3^3 + 4^3 = (1 + 2 + 3 + 4)^2 = (10)^2$<br>$1^3 + 2^3 + 3^3 + 4^3 + 5^3 = (1 + 2 + 3 + 4 + 5)^2$<br>$= (15)^2$<br>........................ ........................<br>........................ ........................<br>........................ ........................<br>$1^3 + 2^3 + 3^3 + \ldots\ldots n^3 = (1 + 2 + 3 + \ldots\ldots n)^2$<br>2. 540 అనేది సంపూర్ణ ఘనమేనా ?<br>$540 = 2 \times 2 \times \overline{3 \times 3 \times 3} \times 5$<br>ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2, 5లు త్రికములుగా లేవు.<br>కావున 540 అనేది సంపూర్ణ ఘనం కాదు.<br>2 \| 540<br>2 \| 270<br>3 \| 135<br>3 \| 45<br>3 \| 15<br>5 | |
| **IV. నమూనాసమస్యా సాధన (Model problem solving)** | పిల్లలకు ఒక మాదిరి సమస్యను నల్లబల్లపై రాస్తాను. ఆ సమస్యను పిల్లలచే వారి నోటు పుస్తకంలో వ్యక్తిగతంగా సాధింపజేస్తాను. ఆ తర్వాత సమస్యాసాధన వారు చేసిన దానిని గ్రూపులలో చర్చింపజేస్తాను. దోషములేవైనా ఉంటే పిల్లలచే చర్చింపజేస్తూ సమస్యాసాధనను అవగాహనపరుస్తాను. | సమస్య : 784ను ప్రధానకారణాంక విభజన ద్వారా సంపూర్ణ ఘనం అవుతుందో, కాదో? తెలుపండి. | |
| **V. పునశ్చరణ (Recap)** | ఈ రోజు మనం సంఖ్య & ఘనసంఖ్యలు ఏవోఞు ఏవి సంపూర్ణ ఘనసంఖ్యలు కావో? వాటిని కారణాంక విభజన పద్ధతిద్వారా తెలుసుకున్నాం. అని తెలియజేస్తాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు **పీరియడ్ సంఖ్య** : 11

**III. బోధనాంశం** : అభ్యాసం 6.4 **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :

- ఇచ్చిన సంఖ్యల ఘనములు కనుగొనగలరు.
- ఇచ్చిన సంఖ్యను ఏ కనిష్ఠ సంఖ్యచే గుణించిన మరియు ఇచ్చిన సంఖ్యను ఏ కనిష్ట సంఖ్యచే భాగించిన వచ్చు భాగఫలం సంపూర్ణ ఘనం అవుతుందో కనుగొనగలరు.

**కారణాలు తెలపడం – నిరూపణలు చేయడం :**

- ఇచ్చిన సంఖ్యలు సంపూర్ణ ఘన సంఖ్యలా? కాదా? తగిన కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** :

- ఇచ్చిన సంఖ్యల యొక్క ఘనమును గణిత పరిభాషలో వ్యక్తపరచగలరు.

  ఉదా॥ 5 యొక్క ఘనం – $5^3$.

**అనుసంధానం** :

- ఘనసంఖ్యలు, (ఘనములు) భావనను అంకగణితం, బీజగణితం, రేఖాగణితం మొదలగువాటికి చెందిన సమస్యల సాధనలలో సంధానం చేయగలరు.
- నిజజీవితంలో వివిధ సందర్భాలలో ఘనముల భావనలను సంధానం చేయగలరు.

**ప్రాతినిధ్యపరచడం- దృశ్యీకరించడం** :

- ప్రమాణ ఘనమును పటరూపంలో చూడగలడు. ఇచ్చిన ప్రమాణ ఘనముల సంఖ్యలతో ఏర్పడు ఘనములు, దీర్ఘఘనములను దృశ్యీకరించగలడు – పటరూపంలో చూపగలడు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | ♦ పాఠ్యపుస్తకం, నల్లబల్ల |
| i) పలకరింపు (Greetings) | గుడ్‌మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | చెప్పబోయే అంశంనకు సంబంధించిన పూర్వభావనలను పిల్లలు ఎంతమేరకు కలిగి ఉన్నారో ఈ కింది ప్రశ్నల ద్వారా తెలుసుకుంటాను.<br>♦ పిల్లలకు రూబీక్యూబ్‌ను (3×3×3) పిల్లలకు ప్రదర్శించి చూపుతాను.<br>♦ ఈ క్యూబ్‌నందు ఎన్ని చిన్న సమఘనాలు ఉంటాయి?<br>♦ ఎలా చెప్పగలరు?<br>♦ 27ను 3 యొక్క ఘాతరూపంలో ఎలా రాస్తారు?<br>♦ 4 యొక్క ఘనము ఎంత? దీన్ని గణితభాషలో ఎలా రాస్తారు?<br>♦ 625 సంపూర్ణ ఘన సంఖ్యనా. కాదా? కారణం ఏమిటి?<br>♦ 625ను ఏ కనిష్ట సంఖ్యచే భాగిస్తే వచ్చు భాగఫలం సంపూర్ణ ఘనం అవుతుంది?<br>♦ ఒక బేసి సంఖ్య యొక్క ఘనం సరిసంఖ్యనా? బేసిసంఖ్యనా? కారణం ఏమిటి? | $3 \times 3 \times 3 = 27$<br>$3^3 = 27$ | |
| iii) శీర్షిక ప్రకటన (Announcement of the topic) | ఈ రోజు మనం అభ్యాసం 6.4లోని సమస్యలను ఎలా సాధించాలో చర్చిద్దాం. అని తెలియజేస్తాను. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | పిల్లలూ! మీరు ముందు పీరియడ్‌లో నేర్చుకున్న ఘన సంఖ్యల భావనలను ఉపయోగించి అభ్యాసం 6.4 లోని సమస్యలను వ్యక్తిగతంగా సాధించవలసి ఉంటుంది. కాబట్టి సమస్యలను ఎలా సాధించాలో ఈ రోజు చర్చిద్దాం. అని తెలియజేస్తాను. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>(పూర్తి తరగతి కృత్యం)<br>సమస్యాసాధన | పాఠ్యపుస్తకంలోని పేజి నెం. 144లోని అభ్యాసం 6.4లోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఎలా పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>1. అభ్యాసం 6.4లోని సమస్య 1వ సమస్యను ఎలా సాధించాలో కింది విధంగా పిల్లలచే చర్చింపజేస్తాను.<br>◆ సమస్యను చదవండి. ఏయే సంఖ్యలు ఇచ్చారు?<br>◆ ఏమి కనుగొనాలి?<br>◆ ఇచ్చిన సంఖ్యల ఘనాలు ఎలా కనుగొంటారు?<br>◆ ఇచ్చిన సంఖ్యలకు ఘనాలు కనుగొని రాయండి. అని చర్చింపజేస్తాను.<br>2. అభ్యాసం 6.4లోని సమస్య 2ను ఎలా సాధించగలరో కింది విధంగా పిల్లలచే చర్చింపజేస్తాను.<br>◆ సమస్యను చదవండి. ఏయే సంఖ్యలు ఇచ్చారు?<br>◆ సమస్యలో ఏమి కనుగొనవలసి ఉన్నది?<br>◆ ఇచ్చిన సంఖ్యలు సంపూర్ణ ఘనాలు అవుతాయో? కావో? ఎలా తెలుసుకుంటారు?<br>◆ 1 నుండి 20 సంఖ్యల వరకు ఘనముల పట్టికను తయారుచేయండి.<br>◆ ఇప్పుడు ఆ పట్టికలోని ఘనములను పరిశీలించండి.<br>◆ అవన్నీ సంపూర్ణ ఘనాలేనా? కారణం ఏమిటి?<br>◆ తరువాత సమస్యలో ఇచ్చిన సంఖ్యలు సంపూర్ణఘనాలు అవుతాయో? కావో? పట్టికను పరిశీలించి రాయండి.<br>◆ ఈ విధంగా పిల్లలచే సమస్యాసాధనను చర్చింపజేస్తాను. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | 3. అభ్యాసం 6.4లోని సమస్య (3)ను ఏ విధంగా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ ఏమి సమాచారం ఇవ్వబడింది?<br>♦ ఏమి కనుగొనాలి?<br>♦ 8788 అనేది సంపూర్ణ ఘనం అవుతుందా?<br>♦ ఎలా కనుగొంటారు?<br>♦ 8788ని ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయగలరా?<br>♦ తరువాత 8788 సంపూర్ణ ఘనం అవుతుందో? కాదో? ప్రధాన కరాణాంకాలను పరిశీలించండి.<br>♦ ఇప్పుడు 8788 సంపూర్ణ ఘనం కావాలంటే ఏ కనిష్ట సంఖ్యచే గుణించాలో తెలపండి?<br>♦ ఈ విధంగా పై సమస్యను సాధించడం గురించి పిల్లలచే చర్చింపజేస్తూ పై విధంగానే సమస్య 4, 5 లను కూడా సాధించమని తెలియజేస్తాను.<br>4. అభ్యాసం 6.4లోని సమస్య (6)ను ఎ విధంగా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ సమస్యలో ఇచ్చిన సమాచారం ఏమిటి?<br>♦ ఏమి కనుగొనాలి?<br>♦ ఎలా కనుగొనవచ్చు? | 8788 సంపూర్ణ ఘనసంఖ్య అవుతుందా? కాదా! అది సంపూర్ణ ఘనం కావాలంటే ఏ కనిష్ఠ సంఖ్యచే గుణించాలి. | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ ప్రమాణ ఘనం అనగా ఏమనుకుంటున్నారు?<br>♦ అలాంటి ప్రమాణ ఘనాలను (అడ్డువరుసలు, నిలువు వరుసలలో లాగా) ఒక వరుసలో 12 చొప్పున 8 వరుసల్లో పేర్చిన మొత్తం ఎన్ని ప్రమాణఘనాలు అవసరం అవుతాయి.<br>♦ ఇప్పుడు ఈ ఆకారం దేనికి సంబంధించినది? ఘనమా? దీర్ఘఘనమా?<br>♦ ఇలాంటి మొత్తం అమరికను ఒకదానిపై ఒకటి ఇలా 3 వరుసల్లో పేర్చడానికి మొత్తం ఎన్ని ప్రమాణఘనాలు అవసరమవుతాయి?<br>♦ ఇది ఏ ఆకారంలో ఉంది?<br>♦ ఇప్పుడు చెప్పండి. 12 సెం.మీ, 8 సెం.మీ., 3 సెం.మీ. ల కొలతలు గల దీర్ఘఘన తయారీకి ఎన్ని ప్రమాణ ఘనాలు అవసరమవుతాయో కనుగొనవచ్చు కదా?<br>♦ ఈ విధంగా సాధించమని చర్చింపజేస్తాను.<br>5. అభ్యాసం 6.4లోని సమస్య (7)ను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ ఏమి కనుగొనాలి?<br>♦ $3^{11} + 5^{13}$ మొత్తం ఎలా కనుగొంటారు?<br>♦ $3^{11}$ లో 3 మరియు 11లు ఏ సంఖ్యలు?<br>♦ అలాగే $5^{13}$ లో 5 మరియు 13లు ఏ సంఖ్యలు?<br>♦ బేసిసంఖ్య యొక్క వర్గం ఏ సంఖ్య అవుతుంది? | $3^{11} + 5^{13} = ?$ | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ ఎలా చెప్పగలరు?<br>♦ బేసి సంఖ్య యొక్క ఘనం ఏ సంఖ్య అవుతుంది?<br>♦ ఎలా చెప్పగలరు?<br>♦ ఇప్పుడు చెప్పండి. $3^{11}$ విలువ బేసిసంఖ్యనా? సరిసంఖ్యనా?<br>♦ అలాగే $5^{13}$ విలువ బేసిసంఖ్యనా? సరిసంఖ్యనా?<br>♦ ఎలా చెప్పగిగారు?<br>♦ రెండు బేసి సంఖ్యల మొత్తం ఏ సంఖ్య అవుతుంది?<br>♦ ఎలా చెప్పగలరు?<br>♦ సరిసంఖ్యను భాగించగల కనిష్ట ప్రధాన సంఖ్య ఏదై ఉండవచ్చు? ఆలోచించండి.<br>♦ ఈ విధంగా $3^{11} + 5^{13}$ మొత్తాన్ని భాగించగలుగు కనిష్ట ప్రధాన సంఖ్యను కనుగొనవచ్చని చర్చింపజేస్తాను. | | |
| **III.పునశ్చరణ (Recap)** | ఈరోజు మనం అభ్యాసం 6.4లోని ఘనముల భావనలకు చెందిన వివిధ సమస్యాసాధనలను గురించి చర్చించాం. | | |
| **IV. ఇంటిపని (Home work)** | అభ్యాసం 6.4లోని సమస్యలను పిల్లలచే వారి నోటుపుస్తకంలో వ్యక్తిగతంగా సాధించమంటాను. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **I.** | **తరగతి** | : 8 | **విషయం** | : | గణితం |
| **II.** | **అధ్యాయం-6** | : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** | : | 12 |
| **III.** | **బోధనాంశం** | : ఘనమూలాలు కనుగొనుట | **కాలం** | : | 45 ని॥లు |

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ఇచ్చిన సంఖ్యల ఘనమూలాలను కనుగొనగలరు. (ప్రధానకారణాంకాల పద్ధతిన)

**కారణాలు తెలపడం – నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యలకు ఘనమూలాలు కనుగొని వాటికి తగిన కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** : ఇచ్చిన సంఖ్యలకు ఘనమూలాలు కనుగొని వాటికి తగిన కారణాలు తెలుపగలరు.

**అనుసంధానం** : ఘనమూలం భావనలను జ్యామితి, బీజగణితం మొదలగు రంగాలలో సమస్యల సాధనలలో అనుసంధానం చేయగలుగుతారు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)** | | | పాఠ్యపుస్తకం, నల్లబల్ల, 1–10 రకు గల ఘనము, ఘనమూలముల చార్టు. |
| i) పలకరింపు (Greetings) | గుడ్‌మార్నింగ్ పిల్లలూ! | | |
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | (ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్భలనంగావించాలి.)<br>♦ ఘన సంఖ్య అనగా నేమి?<br>♦ 3 యొక్క ఘనము ఎంత?<br>♦ 64 అనేది ఏ మూడు సమాన కారణాంకాల లబ్ధం?<br>♦ అందులో గల ఒక కారణాంకాన్ని ఏమని పిలవవచ్చు?<br>♦ వర్గ సంఖ్యల అమరికవలె ఘనసంఖ్యలతో ఏర్పరచవచ్చు? | | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం ఘనమూలములు ఏవిధంగా కనుగొంటామో తెలుసుకుందాం. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ ఘనమూలాలను నిత్యజీవితంలో, అనేక సందర్భాలలో కనుగొనవలసిన అవసరం ఏర్పడుతుంది.<br>ఉదా : ఘనపరిమాణం, ఘనాల అమరిక కనుక ఘన మూలాల గురించి తెలుసుకుందాం. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (పాఠ్యపుస్తకంలోని పేజీలు 144, 145 ఘనమూలాలు కింద ఉన్న సమాచారాన్ని విద్యార్థులచే చదివించండి. అందులోని కీలక పదాలను, భావనలను, సూత్రాలను గుర్తింపజేసి నల్లబల్లపై రాసి విద్యార్థులతో చర్చిస్తూ సమాధానాలు రాబడుతూ పట్టికలోని ఖాళీలను పూరింపజేయండి.<br>ఉదా : ఘనము, ఘనమూలము, పరిపూర్ణ ఘనము $\sqrt{3}$ మొ॥ | ఘనాలు / ఘనమూలాలు<br>$1^3 = 1$ / $\sqrt[3]{1} = 1$<br>$2^3 = 8$ / $\sqrt[3]{8} = 2$<br>$3^3 = 27$ / $\sqrt[3]{27} = 3$<br>$4^3 = 64$ / $\sqrt[3]{64} = 4$<br>$5^3 = 125$ / $\sqrt[3]{125} = 5$<br>$6^3 =$ ........ / $\sqrt[3]{\ } =$ ........<br>$7^3 =$ ........ / $\sqrt[3]{\ } =$ ........ | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ఆ) కృత్యము (Activity) | ♦ మీకు తెలిసిన ఏదనా ఒక ఘన సంఖ్యను చెప్పండి.<br>♦ ఆ సంఖ్యను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయండి.<br>♦ ప్రధాన కారణాంకములను త్రికములుగా (మూడుగా) వర్గీకరించండి.<br>♦ ప్రతి త్రికమునుండి ఒక కారణాంకమును తీసుకొనండి.<br>♦ వాటి లబ్ధం ఎంత అవుతుంది?<br>♦ ఈ లబ్ధం ఇచ్చిన సంఖ్యకు ఏమని చెప్పవచ్చు?<br>♦ ఈ పద్ధతికి గల పేరేమి? | 1. 64<br>$64 = 2\times2\times2\times2\times2\times2$<br>$64 = \overline{2\times2\times2}\times\overline{2\times2\times2}$<br>$\sqrt[3]{64} = 2\times2$<br>$\therefore \sqrt[3]{64} = 4$<br>64 యొక్క ఘనమూలము = 4<br>2\|64, 2\|32, 2\|16, 2\|8, 2 | |
| III.సమస్యా సాధన (Problem Solving) | (1728 యొక్క ఘనమూలమును ప్రధాన కారణాంకాల పద్ధతిలో కనుగొనుము అను సమస్యను నల్లబల్లపై రాసి విద్యార్థులు కింది సూచనలు ఇస్తూ ప్రశ్నలకు సమాధానములు రాబట్టడం ద్వారా చర్చింపజేస్తూ సమస్య సాధనను అవగాహనపరుస్తాను.)<br>♦ ఇచ్చిన సంఖ్య ఏమి?<br>♦ ఆ సంఖ్యను ప్రధాన కారణాంకాల లబ్ధంగా విడగొట్టండి?<br>♦ ప్రధాన కారణాంకములను త్రికములుగా వర్గీకరించండి.<br>♦ ఎన్ని త్రికములు వచ్చాయి?<br>♦ ప్రతి త్రికము నుండి ఒక కారణాంకం తీసుకొని లబ్ధం కనుగొనండి.<br>♦ వచ్చిన లబ్ధాన్ని ఇచ్చిన సంఖ్యను ఏమని చెప్పవచ్చు?<br>♦ ఘన మూలమును గణిత భాషలో ఎలా రాస్తాము? | 1. 1728 ఘనమూలాన్ని ప్రధాన కారణాంకాల పద్ధతిలో కను...<br>సాధన : 1728<br>సోపానం 1 : 1728ని ప్రధాన కారణాంకాల ద్వారా విడగొట్టండి.<br>$1728 = 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 3$<br>సోపానం 2 : త్రికములు వర్గీకరించగా<br>$1728 = (2 \times 2 \times 2) \times (2 \times 2 \times 2) \times (3 \times 3 \times 3)$<br>సోపానం 3 : ప్రతి త్రికం నుండి కారణాంకం తీసుకొని లబ్ధం వ్రాయగా<br>$\sqrt[3]{1728} = 2\times2\times3$<br>$\therefore \sqrt[3]{1728} = 12$ | |
| IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving) | (పాఠ్యపుస్తకం పేజి నెంబరు 145లోని ఉదాహరణ 15ని నల్లబల్లపై రాయండి. పిల్లలను నోటు పుస్తకంలో రాసి వ్యక్తిగతంగా సాధించమంటాను. వారు ఏవైనా చిన్న చిన్న తప్పులు చేస్తే సరిగా చేసేలా ప్రోత్సహిస్తాను. దోషాలు ఎక్కువ ఉన్నట్లయితే మరొక సమస్యను నల్లబల్లపై రాసి సమస్యా సాధనను వివరిస్తూ అవగాహన పరుస్తాను.) | | |
| V. పునశ్చరణ (Recap) | ♦ మనం ఈ రోజు ప్రధాన కారణాంకాల పద్ధతిన సంఖ్యల ఘనమూలం కనుగొనడం గురించి తెలుసుకున్నాం. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 | **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు | **పీరియడ్ సంఖ్య** : 13

**III. బోధనాంశం** : ఘనమూలాలు అంచనావేయుట | **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**

- ఇచ్చిన సంఖ్యల యొక్క ఘనమూలాలను అంచనావేసి తగిన కారణాలు తెలుపగలరు.

**వ్యక్తపరచడం** : ఘన సంఖ్యల ఘనమూలాలను గణిత పరిభాషలో వ్యక్తపరచగలరు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **II. ఉపోద్ఘాతం (Introduction)**<br>i) పలకరింపు (Greetings)<br>ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | గుడ్‌మార్నింగ్ పిల్లలూ!<br><br>(ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలు / భావనలపై ఈ ప్రశ్నల ద్వారా పునర్బలనంగావించాలి.)<br>♦ వర్గ సంఖ్య అనగానేమి?<br>♦ 4 యొక్క వర్గము ఏమి?<br>♦ ఘనసంఖ్య అనగా నేమి?<br>♦ '27' ఘనమూలం ఎంత?<br>♦ పెద్ద సంఖ్యల ఘనమూలాన్ని ఎలా కనుగొనవచ్చు? | - | నల్లబల్ల, పాఠ్యపుస్తకం, చార్టు (ఘనమూలాలు) |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ♦ నిత్య జీవితంలో మనం అనేక సందర్భాలలో ఘనమూలాలను అంచనా వేయవలసిన అవసరం ఏర్పడుతుంది.<br>ఉదా : (ఘనపరిమాణం, ఇళ్ళ అమరిక) కావున మనము ఘనమూలాన్ని అంచనా వేయుటను తెలుసుకుందాం. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>i)విషయావగాహన (Conceptual Understanding)<br>అ) చదవడం (Reading) | (విద్యార్థులచే పాఠ్యపుస్తకం పేజి 146లోని ఘనమూలాన్ని అంచనావేయుట శీర్షిక కింద ఉన్న సమాచారాన్ని చదివించండి. వాటిలోని కీలక పదాలను గుర్తింపజేయండి. వాటిని నల్లబల్లపై రాసి పూర్తి తరగతిలో వివరించండి. | | |
| ఆ) కృత్యము–1 (Activity-1) | (64 యొక్క ఘనమూలాన్ని అంచనావేయండి అను సమస్యను నల్లబల్లపై రాసి విద్యార్థులతో చర్చిస్తూ సమస్య సాధనను అవగాహనపరచండి.)<br>♦ ఇచ్చిన సంఖ్య ఏది?<br>♦ ఆ సంఖ్య ఘనమూలం ఎంత అయి ఉండవచ్చు?<br>♦ ఎలా అంచనా వేయగలవు?<br>♦ ఘన సంఖ్యల ధర్మాలు ఏవి?<br>♦ ఘనమూలాన్ని అంచనా వేయడానికి ఏదైనా పద్ధతి కలదా? | 1. 64 యొక్క అంచనా వేయండి?<br>$64 = 4 \times 4 \times 4$<br>ఘనమూలం = 4<br>ఘన సంఖ్యల ధర్మాలు | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **III.సమస్యా సాధన (Problem Solving)** | (9261 యొక్క ఘనమూలాన్ని అంచనా వేయండి అను సమస్యను నల్లబల్లపై రాసి విద్యార్థులతో చర్చిస్తూ సాధనను అవగాహన పరచండి.)<br>♦ ఇచ్చిన సంఖ్య ఎంత?<br>♦ ఏమి అంచనా వేయాలి?<br>♦ మొదటి సోపానంలో ఎన్ని అంకెలు గుంపులుగా విభజించారు?<br>♦ గుంపుగా విభజించగా మిగిలిన సంఖ్య ఏది?<br>♦ మొదటి గుంపులోని ఒకట్ల స్థానంలో ఉండే సంఖ్య ఏది?<br>♦ ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో '1' ఉంటే దాని ఘనంలో ఒకట్ల స్థానంలో ఏ అంకె ఉంటుంది?<br>♦ '9' అనేది ఏ రెండు ఘన సంఖ్యల మధ్య కలదు?<br>♦ '9'కి దగ్గరగా ఉన్న ఘనం ఏది?<br>♦ కావున '9'కి దగ్గరగా ఉన్న ఘన సంఖ్య తీసుకున్న 9261 ఘనమూలం ఎంత? | 1. 9261 యొక్క ఘనమూలాన్ని అంచనా వేయండి?<br>సోమాపం 1 : దత్త సంఖ్యలో ఒకట్ల స్థానముతో ఎడమవైపుకు ఉన్నవాటిలో మూడు మూడు అంకెలు ఉండునట్లు గుంపులుగా విభజించినచో<br>9     261<br>2 గుంపు   1 గుంపు<br>సోపానం 2 : మొదటి గుంపులోని ఒకట్ల స్థానంలో అంకె------ 261లోని చివరి అంకె 1 దత్త సంఖ్య యొక్క ఘనమూలపు ఒకట్ల స్థానపు అంకెను సూచించును.<br>సోపానం 3 : ఇప్పుడు రెండవ గుంపులో గల 9ని గమనించి<br>$2^3 < 9 < 3^3$ 2 కనిష్ట సంఖ్య<br>$\therefore \sqrt[3]{9261} = 21$ | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **IV. నమూనా సమస్యా సాధన (Model Problem Solving)** | (నల్లబల్లపై ఒక మాదిరి సమస్యను రాయండి. పిల్లలను నోటు పుస్తకంలో సమస్యను రాసుకుని వ్యక్తిగతంగా సాధించమనండి. తరువాత వారు చేసిన సమస్యా సాధనను గ్రూపులలో చర్చింపజేయండి. వారు ఏమైనా చిన్న చిన్న తప్పులు చేస్తే చర్చింపజేస్తూ సరిగా చేసేలా ప్రోత్సహించాలి. దోషాలు ఎక్కువగా ఉన్నట్లయితే మరొక సమస్యను నల్లబల్లపై రాసి సమస్యాసాధనను వివరిస్తూ అవగాహన పరచండి..) | 1. 2197 యొక్క ఘనమూలాన్ని అంచనా వేయండి. | |
| **V. పునశ్చరణ (Recap)** | ♦ మన సంఖ్యల ఘనమూలాలలను అంచనావేయుట గురించి తెలుసుకున్నాము. | | |

# పీరియడ్ ప్రణాళిక (కాలాంశ ప్రణాళిక)

**I. తరగతి** : 8 — **విషయం** : గణితం

**II. అధ్యాయం-6** : వర్గమూలాలు, ఘనమూలాలు — **పీరియడ్ సంఖ్య** : 14

**III. బోధనాంశం** : అభ్యాసం 6.5 — **కాలం** : 45 ని॥లు

**IV. పిల్లలు సాధించవలసిన విద్యాప్రమాణాలు :**

**సమస్యాసాధన** :
- ప్రనధాన కారణాంక పద్ధతి ద్వారా ఇచ్చిన సంఖ్యల ఘనమూలాలు కనుగొంటారు.

**కారణాలు తెలపడం - నిరూపణలు చేయడం :**
- ఇచ్చిన సంఖ్యల ఘనమూలాలను కనుగొని, తగిన కారణములను చెప్పగలరు.
- ఇచ్చిన సంఖ్యల ఘనమూలాలను అంచనావేయగలరు. తగిన కారణాలు చెప్పగలరు.

**వ్యక్తపరచడం** :
- ఇచ్చిన సంఖ్యల ఘనము-ఘనమూలాలను గణితపరిభాషలో వ్యక్తపరచగలరు.

  ఉదా॥ 27 యొక్క ఘనరూపం $\longrightarrow 3\ \sqrt{27} = 3$

**అనుసంధానపరచడం** :
- వర్గం - ఘనం భావనలు ఉపయోగించి (వాటిమధ్యగల సంబంధాన్ని) సమస్యలు సాధించగలరు.

**ప్రాతినిధ్యపంచడం-** :
- వర్గ సంఖ్యలు, ఘన సంఖ్యలను ద్విమితీయ, త్రిమితీయ ఆకారాలలో దృశ్యీకరించగలరు.

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| **I. ఉపోద్ఘాతం (Introduction)**<br>i) పలకరింపు (Greetings) | గుడ్ మార్నింగ్ పిల్లలూ! | | ♦ పాఠ్యపుస్తకం |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| ii) పూర్వ భావనల పరిశీలన (Brain Stroming) | చెప్పబోయే అంశంనకు సంబంధించిన పూర్వభావనలను పిల్లలు ఎంతమేరకు కలిగి ఉన్నారో కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ 3 యొక్క ఘనం ఎంత?<br>♦ 27 యొక్క ఘనమూలం ఎంత?<br>♦ 1000 యొక్క ఘనమూలం ఎంత? ఎలా చెప్పగలరు?<br>♦ 216 యొక్క ఘనమూలం ఎంతో అంచనావేయండి.<br>♦ 216 యొక్క ఘనమూలం ఏ విధంగా కనుగొంటారు?<br>♦ ప్రధానకారణాంక పద్ధతిలో చేసి ఘనమూలం ఎంతో చెప్పండి. | $\sqrt[3]{27} = ?$ | |
| iii) శీర్షిక ప్రకటన (Announce-ment of the topic) | ఈ రోజు మనం అభ్యాసం 6.5లోని సమస్యలను ఎలా సాధించాలో చర్చిద్దాం. అని తెలియజేస్తాను. | | |
| iii) పాఠ్యాంశ ఆవశ్యకత (Relevance of the topic) | ముందు పీరియడ్‌లో పిల్లలు నేర్చుకున్న ఘనం - ఘనమూలాల భావనలను ఉపయోగించి అభ్యాసం 6.5 లోని సమస్యలు వ్యక్తిగతంగా సాధించవలసి ఉంటుందని ఈ రోజు వాటిని ఎలా సాధిస్తారో చర్చిద్దామని తెలియజేస్తాను. | | |
| **II. పాఠ్యాంశ బోధన (Presentation)**<br>(పూర్తి తరగతి కృత్యం) సమస్యాసాధన | పాఠ్యపుస్తకంలోని పేజి నెం. 146లోని అభ్యాసం 6.5లోని సమస్యలను ఎలా సాధించాలో కింది విధంగా పిల్లలచే సాధింపజేస్తాను.<br>1. అభ్యాసం 6.5లోని సమస్య (1)ని ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యను చదవండి. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ ఏమి కనుగొనాలి?<br>♦ 343 యొక్క ఘనమూలం ఎలా కనుగొంటారు?<br>♦ 343ను ప్రధానకారణాంకాల లబ్దంగా రాయగలరా? ఎలా రాస్తారు?<br>♦ ఆ తరువాత ఏమి చేస్తే ఘనమూలం వస్తుంది?<br>♦ ఆ కారణాంకాలను పరిశీలించి సమాన కారణాంకాలంటే సమాన కారణాంకాలుగల త్రికాలలో నుండి ఎన్నెన్ని కారణాంకాలు తీసుకోవాలి?<br>♦ 343 యొక్క ఘనమూలం కనుగొనాలంటే సమాన కారణాంకాలుగల త్రికాలలో నుండి ఎన్నెన్ని కారణాంకాలు తీసుకోవాలి?<br>♦ ఇప్పుడు ఆ తీసుకున్న కారణాంకాల లబ్దం కనుగొనండి.<br>♦ ఆ లబ్దం 343 కు ఏమవుతుంది?<br>♦ ఈ విధంగా 343 మరియు మిగిలిన సంఖ్యల ఘనమూలాలు సాధించమని పిల్లలచే చర్చింపజేస్తాను.<br>2. అభ్యాసం 6.5లోని సమస్య (2)ను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను. (పూర్తి తరగతి కృత్యం)<br>♦ సమస్యను చదవండి.<br>♦ ఏమి కనుగొనాలి?<br>♦ 1512 యొక్క ఘనమూలం ఏదవుతుందో అంచనావేసి చెప్పగలరా?<br>♦ ఎలా చెప్పగలరు?<br>♦ 1 నుండి 20 సంఖ్యల వరకు ఘనముల పట్టిక పరిశీలించండి.<br>♦ 1512 ఏయే సంపూర్ణ ఘనసంఖ్యల మధ్య ఉంటుంది? | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | ♦ ఇప్పుడు చెప్పండి 1512 యొక్క ఘనమూలం ఎంత ఉండవచ్చు?<br>♦ అలాగే 2197ను పరిశీలించండి.<br>♦ 2197 యొక్క ఘనమూలం ఎంత అవుతుంది? అంచనావేయండి. ఎలా చెప్పగలరు?<br>♦ 2197లో ఒకట్ల స్థానముతో ఎడమవైపుకు పోవుచూ మూడు అంకెలు ఉండునట్లు గుంపులుగా విభజించండి.<br>♦ మొదటి గుంపు 197 మరియు రెండవ గుంపు 2. అంతేనా?<br>♦ ఇప్పుడు 197లో ఒకట్ల స్థానంలో ఏ సంఖ్య ఉంది?<br>♦ ఇచ్చిన సంఖ్యలో ఒకట్ల స్థానంలో 7 ఉంటే దాని ఘనమూలంలోని ఒకట్ల స్థానంలో ఏ సంఖ్య ఉండవచ్చు?<br>♦ ఎందుకు? కారణమేమిటి?<br>♦ ఇప్పుడు ఇచ్చిన సంఖ్యలోని రెండవ గుంపులో ఏ సంఖ్య ఉంది?<br>♦ 2 అనేది ఏయే సంఖ్యల ఘనమూలముల మధ్య ఉండవచ్చు?<br>♦ అవును $1^3 < 2 > 2^3$ ల మధ్య ఉంటుందికదా?<br>♦ ఇందులో ఘనాలలో కనిష్ఠ సంఖ్యను ఇచ్చిన సంఖ్య యొక్క ఘనమూలం పదుల స్థానంలో రాయండి.<br>♦ ఈ విధంగా ఇచ్చిన పెద్ద సంఖ్యను గుంపులుగా విభజించుకొని అంచనావేసి చెప్పవచ్చు. అని చర్చింపజేస్తాను.<br>3. అభ్యాసం 6.5లోని (3)వ సమస్యలను అందులోని ఒక్కొక్క వాక్యామును గురించి చర్చింపజేస్తూ, ఉదాహరణల ద్వారా చర్చింపజేస్తూ ఆ వాక్యాలు సత్యామా? అసత్యమా? కారణాలతో సహా చర్చింపజేస్తాను. | | |

| బోధనాభ్యసన సోపానం | బోధనాభ్యసన కృత్యాలు | నల్లబల్ల పని | బోధనాభ్యసన సామాగ్రి / వనరులు |
|---|---|---|---|
| | 4. అభ్యాసం 6.4లోని సమస్య (4)ను ఎలా సాధించగలరో పిల్లలచే కింది విధంగా చర్చింపజేస్తాను.<br>♦ సమస్యను చదవండి.<br>♦ ఒక సంఖ్యను వర్గసంఖ్య అని ఎప్పుడు అంటాం?<br>♦ ఒక సంఖ్యను ఘనసంఖ్య అని ఎప్పుడు అంటాం?<br>♦ ఒక వర్గసంఖ్య అనేది ఒక ఘనసంఖ్య కూడా అవుతుందా? ఆలోచించండి.<br>♦ రెండంకెల వర్గ సంఖ్య లేదా రెండంకెల ఘన సంఖ్య యొక్క వర్గమూలం లేదా ఘనమూలం ఎన్ని అంకెల సంఖ్య ఉండవచ్చు? కారణం ఏమిటి?<br>♦ 1 నుండి 9 వరకు వర్గసంఖ్యలు పట్టికలో రాయండి.<br>♦ ఇప్పుడు 1 నుండి 9 వరకు గల ఏ సంఖ్యల ఘనాల్లో రెండంకెల సంఖ్యలు ఉంటాయి?<br>♦ సరే. ఇప్పుడు 1 నుండి 4 యొక్క ఘనాలు రాయండి. పరిశీలించండి.<br>♦ ఏ సంఖ్య యొక్క వర్గం. మరొక సంఖ్య యొక్క ఘనమునకు సమానంగా ఉందో పరిశీలించండి. రాయండి.<br>♦ ఈ విధంగా పై సమస్యను సాధించవచ్చని పిల్లతో చర్చింపజేస్తాను. | | |
| III.పునశ్చరణ (Recap) | ఈ రోజు మనం ఘనం - ఘనమూలాల భావనలకు చెందిన అభ్యాసం 6.5లోని సమస్యలను సాధించాం. అని తెలియజేస్తాను. | | |
| IV. ఇంటిపని (Home work) | పిల్లను అభ్యాసం 6.5లోని సమస్యలను వారి నోటుపుస్తకంలో వ్యక్తిగతంగా సాధించండి. అని ఇంటిపనిగా ఇస్తాను. | | |

# 8 నిరంతర సమగ్ర మూల్యాంకనం- పరీక్షల సంస్కరణలు-అమలు (Implemention of CCE/ Examination Reforms)

పిల్లలు బోధనాభ్యసన ప్రక్రియల్లో ఏ విధంగా పాల్గొంటున్నారు? ఏమేరకు భావనలపై అవగాహన పొందుతున్నారు? విద్యా ప్రమాణాల సాధనలో బోధనాభ్యసన ప్రక్రియలు ఫలవంత మయ్యాయా? మొదలగు అంశాలను తెలుసుకొనుటకు, లక్ష్యాలను నిర్ధారించుకోవడానికి మూల్యాంకనం అవసరం. ప్రస్తుతం పాఠశాలలో రెండు రకాలుగా మూల్యాంకనం నిర్వహిస్తున్నారు. అవి. 1. నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation) 2. సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation) ఈ మూల్యాంకన విధానాల ద్వారా వేటిని మూల్యాంకనం చేస్తాం? ఎలా చేస్తాం? ప్రశ్నా పత్రాలు ఎలా రూపొందించు కొంటామో ఈ అధ్యాయంలో చర్చిద్దాం.

- *గణితంలో వేనిని మూల్యాంకనం చేయాలి? ఏ విధంగా చేయాలి?*
- *ఫార్మేటివ్ మూల్యాంకనం కోసం ఏయే అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి?*
- *ఏయే అంశాలను దృష్టిలో ఉంచుకొని సమ్మేటివ్ మూల్యాంకనం నిర్వహిస్తాం?*
- *పిల్లల తప్పులను మనం ఎలా అర్థం చేసుకోవాలి. ఇవి మనకు బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణలో ఎలా తోడ్పడుతాయి?*
- *ప్రశ్నా పత్రం తయారుచేసేటప్పుడు మనం దృష్టియందుంచుకోవల్సిన అంశాలు ఏవి?*

## ఎ) గణితంలో వేటిని మూల్యాంకనం చేయాలి?

గణిత బోధనాలక్ష్యాలను గమనిస్తే సంఖ్య, అంతరాళములకు సంబంధించిన అంశాలు అవగాహన చేసుకోవడం, గణితపరంగా ఆలోచన / చింతన చేయగల్గడం, ఊహించిన విషయాల నుంచి తార్కిక నిర్ణయాల వరకు అన్వేషణ కొనసాగించడం, అమూర్త భావనలను అర్థం చేసుకొని వాటిని సమర్థవంతంగా వాడగల్గడం, సమస్యా సాధన సామర్థ్యాలను పెంపొందించుకోవడం వంటివి దృష్టిలో ఉంచుకొని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలని మనకు తెలుస్తుంది. పై అంశాలను పరిశీలిస్తే పిల్లల్లో గణితంలోని వివిధ పాఠ్యాంశాల ద్వారా ప్రధానంగా కింద సూచించిన వాటిని సాధించాలని అవగతమవుతుంది. అవి:

1. సమస్యా సాధన (Problem Solving)
2. కారణాలు చెప్పడం - నిరూపణలు చేయడం (Reasoning - proof)
3. వ్యక్తపరచడం (Communication)
4. సంబంధాలు (Connection)
5. ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visulization)

గమనిక : విద్యార్థులు ఒక తరగతిలో ఏమి చేయగల్గాలి? (మౌళిక ప్రక్రియలు) ఏమి తెలిసియుండాలి? (మౌళిక భావనలు) స్పష్టంగా వివరించే (అంశాలు) ప్రవచనాలను (Statements) ఆ తరగతి యొక్క విద్యా ప్రమాణాలు అంటారు.

### బి) మూల్యాంకనం ఏ విధంగా నిర్వహించాలి?

పిల్లల యొక్క అభ్యసనా ప్రగతిని అంచనా వేయుటకు మూల్యాంకనంలో భాగంగా నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation) సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation) నిర్వహించాలి.

## నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation)

తరగతిగదిలో బోధన జరగుతున్నపుడు కల్పించిన అభ్యసన కృత్యాలలో పిల్లలు పాల్గొంటున్నపుడు వారు ఏవిధంగా నేర్చుకుంటున్నారూ పరిశీలించి వివరాలు నమోదు చేయాలి. ఇలా పిల్లల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి చేయు పనే నిర్మాణాత్మక మూల్యాంకనము. ఇది భయరహిత వాతావరణంలో, పిల్లలకు ఆసరగా నిలిచి, అభ్యసనాన్ని వేగవంతం చేయడానికి ఉపకరించేది. ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సందర్భాలలో పిల్లలకు సహాయకారిగా నిలిచి సరిదిద్ది ముందుకు నడిపించాలి. కేవలం మార్కులు, గ్రేడుల రూపంలో కాకుండా పిల్లలకు, వారి సామర్థ్యాల సాధనా స్థితిగతులను వివరణాత్మకంగా తెలిపి వారికి సరియైన సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సహించి అభ్యసనాన్ని మెరుగుపరచడానికి నిర్మాణాత్మక మూల్యాంకనం సహాయపడుతుంది.

బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సందర్భంగా తరగతి గదిలో జరిగే ప్రక్రియలు అనగా అధ్యాయాలలోని వివిధ భావనలు, కృత్యాలు, సమస్యలు, ప్రశ్నలు, అభ్యాసాల గురించి చర్చిస్తున్నపుడు పిల్లలు వాటిలో పాల్గొన్నతీరు, ప్రతిస్పందిస్తున్నతీరు, సమస్యల సాధన, నిరూపణలు, నూతన సమస్యలు రూపొందించడం, అన్వేషించడం వంటి వాటిని మౌఖికంగా గాని, రాత రూపంలోగాని తరగతిగదిలో గాని, విరామ సమయంలోగాని, ఇంటివద్ద గాని తామే స్వతంగా ఎవరి నోటుపుస్తకాల్లో చూడకుండా, గైడులు, మెటీరియల్ చూసి రాయకుండా సాదించడం, ప్రాజెక్టుపనులు, కృత్యాలు మొదలగువాటిని జట్టుపనుల్లో పాల్గొంటూ ఫలితాలు పొందడం వంటి వాటిలో పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు? ఏమి నేర్చుకున్నారు? ఎంత వరకు నేర్చుకున్నారు అనేది అంచనా వేయడానికి ఉద్దేశించబడ్డదే నిర్మాణాత్మక మూల్యాంకనం. బోధనాభ్యసన జరుగుతున్న సమయంలో నిరంతరం ఫీడ్ బ్యాక్ ఇస్తూ ఉపాధ్యాయునికి, విద్యార్థికి తమను తాము సరిచేసుకొనే వీలు కల్పిస్తుంది. అవసరమైన మార్పులను చేసుకోవడానికి తోడ్పడుతుంది. స్వీయ మూల్యాంకనంగా పనికివచ్చే నిర్మాణాత్మక మూల్యాంకన లక్షణాలు కింది విధంగా వుంటాయి.

- బోధనాభ్యసన జరిగేటపుడు విద్యార్థి ఎలా నేర్చుకుంటున్నాడు, ప్రగతి ఎలా వుంది అని పరిశీలించే ప్రక్రియ.
- ఇది అభ్యసనలో లోపనిర్ధారణకు - సవరణకు ఉద్దేశించినది.
- పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారు? అనే దానిపై సమర్థవంతమైన ఫీడ్‌బ్యాక్‌ను అందిస్తుంది.
- ఒక పాఠ్యాంశం / యూనిట్‌లో పిల్లల వెనుకబడడానికి గల కారణాలను గ్రహించి ప్రత్యామ్నాయ బోధనను చేయడానికి సహకరిస్తుంది. తద్వారా తన బోధనా వ్యూహం మార్చుకోవడానికి వీలు కలిగిస్తుంది.
- పిల్లలు తమకైతాము భాగస్వాములై నేర్చుకోవటంలో ప్రధాన భూమిక వహిస్తుంది.
- పిల్లలు తమకు తామే మూల్యాంకనం చేసుకోవడానికి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ఎలాగో అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తుంది.
- విభిన్న రకాల అభ్యసన శైలులను లేదా పద్ధతులను పాటించడానికి వీలు కల్పిస్తుంది.
- జట్లలో ఒక రాత రూపంతోనే కాకుండా మౌఖికంగా, ఇంకా ఇతర రూపాలలో ప్రతి స్పందించడానికి వీలు కల్పిస్తుంది. చర్చిస్తూ, పరస్పర అభిప్రాయాలను స్వీకరిస్తూ నేర్చుకోడానికి ఉపకరిస్తుంది.
- సహజ వాతావరణంలో నిర్వహించడం వల్ల పిల్లలు ఒత్తిడికి గురికారు.
- బోధనాభ్యసన జరుగుతున్నపుడే ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని గమనించి ఒక అవగాహనకు రావటం జరుగుతుంది.

**నిర్మాణాత్మక మూల్యాంకనం - సాధనాలు :**

బోధనాభ్యసన ప్రక్రియల సందర్భంగా పిల్లలకు పాఠ్యాంశాలు బోధిస్తుంటాము. వారికి భావనల అవగాహన కల్పించడానికి కృత్యాలు నిర్వహిస్తాము. ఉదహరణ సమస్యల ద్వారా అవగాహన పరుస్తూ వారు సాధారణీకరణలు చేయడం, సూత్రీకరణ చేయడం, నిరూపణలు చేయడంకోసం వివిధ ప్రక్రియలు కల్పిస్తాం. వీటిలో పిల్లల్ని పాల్గొనజేస్తాం. తద్వారా పిల్లల ప్రగతిని అంచనావేస్తాం. పిల్లల భాగస్వామ్యం లేకుండా అభ్యసన ప్రక్రియలేదు. కావున ఉపాధ్యాయడు పిల్లల్ని నిరంతర భాగస్వామ్యం చేస్తూ వారి ప్రతిస్పందనలు పరిశీలించాల్సి ఉంటుంది.

ఇందుకు పాఠ్యపుస్తకం సహాయకారిగా పనిచేస్తుంది. ఉపాధ్యాయుడు భావనల అవగాహనకోసం పాఠ్యపుస్తకంలో ఉన్న కృత్యాలు నిర్వహిస్తారు. కృత్య నిర్వహణలో పాల్గొనుటకు వీలుగా పాఠ్యపుస్తకంలో ఇచ్చిన పాఠ్యాంశాన్ని, కృత్యాలకు చెందిన అంశాలను చదివించి గణిత పదజాలం, గుర్తులు మొదలుగువాటి అవగాహనపై చర్చ నిర్వహిస్తారు. వాటిపై అవగాహన పొందిన పిల్లలు కృత్యనిర్వహణలో పాల్గొనాల్సి ఉంటుంది. కృత్యనిర్వహణలో పాల్గొన్నపిల్లల భావనల అవగాహనను పరిశీలించుటకు ఉదాహరణ సమస్యల ద్వారా సమస్యా సాధన పట్ల అవగాహన పెంపొందిస్తారు. ఈ సందర్భంగా మౌఖికంగా పిల్లల్ని ప్రశ్నించడం చేస్తుంటాం. పిల్లలు జవాబులిస్తుంటారు. అవసరమైతే అవగాహనకోసం వారు కూడా ప్రశ్నలు వేస్తుంటారు. బోర్డుపై లెక్కలువేసి సాధించమంటే సాధిస్తుంటారు.

అలాగే ఉదాహరణ సమస్యలు అర్థం చేసుకున్న పిల్లలు “ఇవిచేయండి” అభ్యాసంలోని సమస్యలు స్వంతంగా చేస్తారు. “ప్రయత్నించండి” “ఆలోచించండి - చర్చించండి” వంటి నిర్మాణాత్మక అభ్యాసాలలోని సమస్యలు, కృత్యాలు గ్రూపులలో తోటి విద్యార్థులతో చర్చిస్తూ భావనలపై విస్తృత అవగాహన పొందుతారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోర్డుపై సమస్యలు ఇస్తే సాధిస్తారు. తోటి విద్యార్థుల సహకారంలో ప్రాజెక్టులలో పాల్గొంటారు, కొత్త అన్వేషణలతో నివేదికలు సమర్పిస్తారు. ఇలా వివిధ బావనలపై అవగాహన పొందిన పిల్లలతో ఉపాధ్యాయులు అభ్యాసాలపై చర్చించిన పిదప పిల్లలు తామే వ్యక్తిగతంగా సమస్యలు సాధించాల్సి ఉంటుంది. ఇలా పిల్లలు భావనల అవగాహనను విద్యా ప్రమాణల సాధనను, నేర్చుకుంటున్న తీరును, పాల్గొంటున్న తీరును పరిశీలించడం ద్వారా పిల్లలు ఏ మేరకు ప్రగతి సాధించారో అంచనావేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం. నిర్మాణాత్మక మూల్యాంకనములో ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని అంచనా వేయడానికి ప్రధానంగా ఈ క్రింది సాధనాలు బోధనాభ్యసన ప్రక్రియలో వినియోగించాలి. ఈ సాధనలు వాటికి కెటాయించిన మార్కులు ఒకసారి పరిశీలిద్దాం!

1. పిల్లలచే గణిత సమస్యలను రూపొందింపజేయడం (Creating or making new problems) - 5మార్కులు
2. పిల్లల రాత పనులు (Children Written Works) - 5 మార్కులు
3. లఘు పరీక్ష (Slip Test) - 5 మార్కులు
4. ప్రాజెక్టు పనులు (Projects) - 5 మార్కులు

ఇలా నిర్మాణాత్మక మూల్యాంకనానికి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం మొత్తం 20 మార్కులు కేటాయించారు. ఇదే విధానాన్ని 9, 10 తరగతులతో పాటు 6 నుండి 8 తరగతులకు కూడా అమలు పరచబడుతుంది.

పై అంశాలను బోధనాభ్యసన ప్రక్రియలలో భాగంగా నిర్వహించవలసి ఉంటుంది తప్ప పరీక్షలలాగా, నిర్ణీత కాలవ్యవధిలో నిర్వహించరాదు. అనగా పాఠ్యబోధన జరుగుతున్న సందర్భంలో

- పిల్లలతో చర్చించడం
- కృత్యాలు నిర్వహించడం
- ప్రశ్నలు అడగడం
- బోర్డుపై లెక్కలిచ్చి చేయమనడం
- విరామ సమయంలో గాని, ఇంటి వద్దగాని చేసేలా సమస్యలు ఇవ్వడం.
- నూతన సమస్యలు రూపొందింప జేయడం, అన్వేషణలు, పరిశోధనల ద్వారా నూతన అంశాలు ఆవిష్కరించడం.
- అప్పటికప్పుడు రెండు లేదా మూడు సమస్యలనిచ్చి సాధించమనడం
- చిన్న చిన్న స్లిప్ టెస్టులు నిర్వహించడం
- అభిప్రాయాలు రాయమనడం
- సమాచారం సేకరింపచేయడం - విశ్లేషింపజేయడం - నివేదికలు రాయించడం.

- ప్రాజెక్టు నిర్వహించడం - నివేదికలు సమర్పించడం.

మొదలైన వానిని చేయాలి. వీటన్నింటిని లెక్కలోకి తీసుకొని పిల్లల ప్రగతిని అంచనా వేసినపుడు మాత్రమే వారి అభివృద్ధికి వారు నేర్చుకోవడానికి ప్రయత్నించినవారమవుతాం.

## నిర్మాణాత్మక మూల్యాంకనం నిర్వహణ - అమలు తీరు

నిర్మాణాత్మక మూల్యాంకనానికి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో చోటు కల్పించబడింది. దీనికి 20 మార్కులు కేటాయించారు. ఈ 20 మార్కులలో 5 మార్కులు పిల్లలచే గణితంలో నూతన సమస్యలు రూపొందింపజేయుటకు, 5 మార్కులు పిల్లల రాతపనులకు, 5మార్కులు స్లిప్‌టెస్టుకు, 5మార్కులు ప్రాజెక్టుపనికి కేటాయించడమైనది. ఈ విధానాన్ని 9, 10 తరగతులలో ఈ సంవత్సరం నుండి (2014 - 15 విద్యా సంవత్సరం) అమలు పరచబడుతుంది. 6 నుండి 8 తరగతులకు కూడా ఇదే విధానాన్ని అమలుపరచుటకు నిర్ణయించారు. కావున ఒక్కోసాధనాన్ని అమలు - నిర్వహణ విధానాన్ని గురించి తెలుసుకుందాం.

**1. పిల్లలచే గణితంలో నూతన సమస్యలు రూపొందింపజేయడం** (Creating and making new problems):

ఉపాధ్యాయులు పిల్లలతో వివిధ భావనలకు "నూతన సమస్యలు" రూపొందింపజేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా పిల్లలు రూపొందించిన సమస్యలు ఏఏ భావనలతో కూడి ఉన్నది, ఎంత తర్కంతో కూడి ఉన్నది, ఎంత క్లిష్టతతో కూడి ఉన్నది, ఆసమస్యను సాధించడానికి ఎన్ని సోపానాలు అవసరమైతాయి, ఎన్ని ప్రక్రియలతో కూడి ఉన్నది, నిజ జీవిత సందర్భాలతో కూడి ఉన్నాయా మొదలైన అంశాలను పరిగణలోకి తీసుకొని పిల్లల ప్రగతిని అంచనా వేయాల్సి ఉంటుంది. కాని మొక్కుబడిగా కేవలం సంఖ్యలు, గుర్తులు, పేర్లు మార్చి రాసిన సమస్యలను నూతన సమస్యలుగా భావించరాదు. అటువంటి వాటిని ప్రోత్సహించరాదు. పైనసూచించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని పిల్లలు నూతన సమస్యలు రూపొందించేలా వారికి సహకారం అందించాలి. పిల్లలు తాము రాసే సమస్యలలో సవాళ్ళు, సృజన ఉండే సమస్యలు రూపొందించేలా వారికి మార్గదర్శకులుగా ఉండాలి. ఆ తర్వాత వారు రూపొందించిన నూతన సమస్యలను సాదింపజేసేలా తరగతి గది అభ్యాసం ఉండాలి. ఈ విధానం నిరంతరం కొనసాగేలా అభ్యసన ప్రక్రియలు ఉండాలి.

**నిర్వహణ :**

నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా నూతన గణిత సమస్యల రూపకల్పనకు 5 మార్కులు కేటాయించడమైనది. దీనిని అమలుపరుచుటకు ఉపాధ్యాయులు కింది సూచనలు పాటించాలి.

- ఒక విద్యాసంవత్సరంలో నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా నాలుగు సార్లు నిర్వహించి మార్కులు నమోదుచేయాలి.
- ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనంలో దీన్ని 10 మార్కులకు నిర్వహించి 5 మార్కులకు నమోదు చేయాలి. విద్యా సంవత్సరంలో వార్షిక ఫలితాన్ని నిర్ణయించేటపుడు నాలుగు సార్లు వచ్చిన మార్కుల సగటును నమోదు చేస్తారు.

- అయితే 6 నుండి 10 తరగతులలో నిర్మాణాత్మక మూల్యాంకనానికి రికార్డులో మార్కులు నమోదుచేయడానికి 10 మార్కులకు లెక్కించినప్పటికి దీనిని 5 మార్కులకు కుదించి నమోదుచేయాలి. ఇలా ఎప్పటికప్పుడు 4 నిర్మాణాత్మక మూల్యాంకనాలకు 5 మార్కులకు పిల్లలు ఎన్ని మార్కులు పొందారో రికార్డుచేయాలి.
- ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనంలో కూడా పిల్లలచే నూతన సమస్యలు రూపొందింపజేసి వాటికి మార్కులు కేటాయించాలి. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక నోటుపుస్తకం ఉండేలా చూడాలి.
- ఒక నిర్మాణాత్మక మూల్యాంకన కాలంలో దీనికి మార్కులు కేటాయించినపుడు ఆమాసాలలో అయిన అన్ని పాఠ్యాంశాలను (అధ్యాయాలను) పరిగణనలోకి తీసుకోవాలి.
- అనగా ఒక వేల ఒక నిర్మాణాత్మక మూల్యాంకన కాలంలో ఒక అధ్యాయం అయితే ఆ ఒక అధ్యాయంలోని భావనల ఆధారంగానే కనీసం 5 నూతన సమస్యలను రూపొందింపజేయాలి. ఒక వేళ రెండు అధ్యాయాలు అయితే ఒక్కో అధ్యాయంనుండి 5 చొప్పున రెండు అధ్యాయాలలో కలిపి భావనల ఆధారంగా కనీసం 10 సమస్యలు రూపొందింపజేయాలి. ఇలా ఒక నిర్మాణాత్మక మూల్యాంకనం కాలంలో 2 కన్నా ఎక్కువ అధ్యాయాలు పూర్తయినప్పటికి వాటన్నింటి ఆధారంగా కనీసం 10 సమస్యలు రూపొందింపజేయాలి.
- ఒకవేళ పిల్లలు నూతన సమస్యలు రూపొందించ లేక పోయినట్లయితే వారికి ఏవేని భావనలతో కూడిన నిజ జీవితంతో ఎదురయ్యే సందర్భాలను తరగతిలో చర్చింపజేసి నూతనసమస్యలు రూపొందించేలా ప్రోత్సహించాలి.
- పిల్లలు రూపొందించిన సమస్యలను పైన సూచించిన సూచనల ఆధారంగా పరిశీలించి మార్కులు కేటాయించాలి. ఇట్టి మార్కులను రికార్డులో నమోదుచేయాలి.
- ఎవరైనా అధికారులు ఈ వివరాలను పరిశీలించే సందర్భంలో వారికి సంబంధిత రికార్డులు, నోటుబుక్‌లు అందుబాటులో ఉంచాలి.

**2. పిల్లల రాత పనులు** (Children Written Works) :

పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో దీనికి 5మార్కులు కేటాయించబడినవి. దీనికి చెందిన మార్కులు పిల్లల ప్రగతిలో భాగంగానే పరిశీలించాల్సి ఉంటుంది. ఇందుకోసం మనం పిల్లలకు బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహణసందర్భంగా ఇచ్చే పనులు సొంతంగా తమ నోటుపుస్తకాలలో రాస్తున్నారా లేదా చూడాలి. అనగా ఉదహరణ సమస్యలు అవగాహన చేసుకున్న పిల్లలు 'ఇవి చేయండి' లో ఉన్న సమస్యలు స్వంతంగా నోటుపుస్తకాలలో చేయాలి. తరగతిలో చర్చించిన అభ్యాసాలలోని లెక్కలు పిల్లలు వేటిలో చూసి కాపీ చేయకుండా తామే సొంతంగా చేయడం అనేది ప్రధానమైనది. అలాగే పాఠ్యపుస్తకాలలో భావనల అవగాహన సందర్భంలో అక్కడక్కడ మధ్య మధ్యలో కొన్ని ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. వీటికి ప్రతిస్పందనలు పిల్లలు తమనోటుపుస్తకాలలో రాసి ప్రదర్శించగలగాలి. ఇలా పిల్లల రాత పనులలో బాగంగా వారి నోటుబుక్కులు, హోంవర్క్ కాపీలు, పాఠ్యపుస్తకాల్లోని పట్టికలు, సమస్యలు చేయడం వంటి వాటికి చెందిన అసైన్‌మెంట్లు, పోర్టుఫోలియోలు పరిశీలించాల్సి ఉంటుంది. వీటి ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనా వేయాల్సి ఉంటుంది. ఇందుకోసం కింది సూచనలు పాటించాలి.

**నిర్వహణ :**

- పబ్లిక్ పరీక్షలలో దీనికి 5మార్కులు కేటాయించినప్పటికి ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనంలో దీనిని 10మార్కులకు నిర్వహించాల్సి ఉంటుంది.
- ఇలా 4 నిర్మాణాత్మక మూల్యాంకనంలకు మొత్తం 20 మార్కులకు గాను పొందిన మొత్తం మార్కులను 5మార్కులకు కుదించి పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు అందించాలి.
- ఇదే విధానం 6 నుండి 10 తరగతుల్లో అమలు పరచడం ద్వారా పిల్లల ప్రగతిని పదవతరగతి పబ్లిక్ పరీక్షల వరకు కొనసాగించాలి. ఐతే పిల్లల ప్రగతిని ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనానికి రికార్డులో నమోదు చేసేపుడు 5 మార్కులకు ఎన్ని పొందారో సూచించాలి.
- ఇందుకోసం పాఠ్యపుస్తకంలోని 'ఇవి చేయండి' లో ఉన్న సమస్యలు సొంతంగా తమ నోటుపుస్తకాలలో చేస్తున్నారా లేదా పరిశీలించాలి.
- అలాగే ప్రయత్నించండి, ఆలోచించండి - చర్చించండి, అభ్యాసాలలోని లెక్కలు నోటుపుస్తకాలలో ఏవిధంగా చేస్తున్నారు, ఇంటిపనిని చేయగల్గుతున్నారా లేదా పరిశీలించాలి.
- వీటిని పిల్లలు స్వంతంగా చేసారా? లేక ఇతరుల పుస్తకాలలో నుండి కాపీ చేసారా లేదా గైడులలో చూసి రాశారా అనేది ధృవీకరించుకోవాలి. పిల్లలు స్వంతంగా రాసిన వాటినే సరైనవిగా పరిగనించాలి.
- పిల్లలు స్వంతంగా రాస్తేనే మార్కులు, గ్రేడులు కేటాయించాలి. తప్ప గైడులు, వర్క్‌బుక్‌లు, ఇతరుల కాపీలు చూసి రాస్తే సున్న మార్కులు కేటాయించాలి.
- కావున పిల్లల్ని స్వంతంగా సమస్యలు సాధించే విధానాన్ని ప్రోత్సహిస్తూ వారి ప్రగతిని పరిశీలించాలి.

**3. లఘు పరీక్ష (Slip test) :**

స్లిప్ టెస్ట్ అనేది అప్పటికప్పుడు నిర్వహించేది. దీన్ని ప్రత్యేకంగా పిల్లలకు తెలియజేసి ముందస్తుగా ప్రణాళికతో నిర్వహించాల్సిన అవసరంలేదు. సాదారణంగా నిర్వహించే బోధనాభ్యసన ప్రక్రియల సమయంలోనే ఉపాధ్యాయులు స్లిప్‌టెస్ట్‌ను నిర్వహించవచ్చు. నిర్మాణాత్మక మూల్యాంకన కాలంలో బోధిస్తున్న అధ్యాయాలనుండి ఏదైన ఒకటి రెండు అంశాలు లేదా భావనలు లేదా మూడు, నాలుగు సమస్యలు లేదా ఏదేని ఒకటి రెండు విద్యాప్రమాణాల సాధనగా ఉద్దేశించబడి ఉంటుంది. దీని కోసం పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో 5 మార్కులు కేటాయించబడినవి. కావున స్లిప్‌టెస్టును తప్పని సరిగా ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనం కాలంలో నిర్వహించాలి. తరగతిగదిలో నిర్ణీత 45 నిమిషాలలో మాత్రమే నిర్వహించాలి. కొన్ని ప్రశ్నలు/సమస్యలు నల్లబల్లపై రాసి విద్యార్థులను జవాబులు రాయమనాలి. తద్వారా పిల్లల ప్రగతిని అంచనావేయాలి. ఇందుకోసం కింది సూచనలు పాటించాలి.

**నిర్వహణ :**

- ఇది సాధారణంగా పెట్టే యూనిట్ పరీక్ష కాదు. దీనిని యూనిట్ పరీక్షలాకాకుండా, ముందస్తూ సమాచారం ఇవ్వకుండా అప్పటికప్పుడు బోధనాభ్యసన ప్రక్రియ సందర్భంగా అదే పీరియడ్‌లో నిర్వహించుకోవాలి.

- స్లిప్‌టెస్టుకు పదవతరగతి పబ్లిక్ పరీక్షలకోసం 5 మార్కులు కేటాయించినప్పటికీ, తరగతి గదిలో మనము నిర్వహించే సందర్భంగా 20 మార్కులకు గాను పరీక్ష నిర్వహించుకోవచ్చు. ఇలా 4 నిర్మాణాత్మక మూల్యాంకనాలకు కలిపి మొత్తం 20 మార్కులకు గాను పొందిన మొత్తం మార్కులను 5మార్కులకు కుదించి పబ్లిక్ పరీక్షలకు అందించాలి.
- ఇదే విధానం 6 నుండి 10 తరగతులలో అమలు పరచడం ద్వారా పిల్లల ప్రగతిని నిర్మాణాత్మక మూల్యాంకంలో భాగంగా అంచనా వేయాలి. వారి ప్రగతి నమోదు చేయాలి. అయితే రికార్డులో నమోదును మాత్రము ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనానికి 5 మార్కులకు పిల్లలు ఎన్ని పొందారో కుదించి చూపాలి.
- ఇందుకోసం పిల్లలందరిని ప్రత్యేకంగా ఒక నోటుపుస్తకాన్ని కేటాయించమనాలి. ప్రతిసారి అదే నోటుబుక్‌లో రాయమనాలి.
- ప్రతి విద్యార్థిచే ఒక 200 పేజీల నోట్‌బుక్ ప్రతి సబ్జక్టుకు పెట్టి, దానిలోనే స్లిప్ టెస్ట్, ప్రాజెక్టులు, నూతన సమస్యలు రూపొందించడం మొదలగునవి రాయమనాలి. తర్వాత వాటిని ఉపాధ్యాయులు పరిశీలించాలి, సరిదిద్దాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల సందర్భంగా నిర్వహించే లఘుపరీక్ష (Slip test) పిల్లల అవగాహనను రాతరూపంలో పరిశీలించాలనుకున్నపుడు నిర్వహిస్తారు. కావున అప్పటికప్పుడే పిల్లలకు ఏదేని ఒక భావనకు సంబంధించికాని, విద్యాప్రమాణానికి సంబంధించి కాని అంశాలు ఇచ్చి వెంటనే రాసి చూపమనాలి.
- పిల్లలు రాసిన సమాధానాలు పరిశీలించి ఏవేని తప్పులుంటే వాటిని బోర్డుపై రాసి పిల్లలతో చర్చింపజేయాలి. వారే తామురాసిన తప్పులను గుర్తించి సరిచేసుకొనేలా, ప్రోత్సహించాలి.

**4. ప్రాజెక్టులు :**

విద్యార్థులలో బృంద అభ్యసనాన్ని పెంపొందించుట, నాయకత్వ లక్షణాలను, జీవన నైపుణ్యాలను పెంపొందింప చేయటం, నేర్చుకోవటంలోని ఆనందాన్ని పొందడం ద్వారా అభ్యసనం మూల్యాంకనము కూడా ఆనంద దాయకమైన కార్యక్రమంగా భావించుట దీని ఉద్దేశ్యము.

దీని ద్వారా పిల్లల్లో పరిశీలన, పరిశోధన, అన్వేషణ, కనుగొనడం, ప్రయోగనైపుణ్యాలు వంటివి అభివృద్ధి చెందుతాయి. ఉత్సాహంగా బోధనాభ్యసన ప్రక్రియలలో పాల్గొనగలుగుతారు. భాషలు, భాషేతర అంశాలలో పిల్లలు సొంతంగా జ్ఞానాన్ని నిర్వహించుకోడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి. దీనిలో "ఇచ్చిన ఒక అంశం మీద విద్యార్థి / విద్యార్థులు కూలంకషంగా చర్చించి ఆ సమస్యను వివిధ కోణాలలో పరిశీలించి, విశ్లేషించి, ఫలితాన్ని కనుగొనడం ద్వారా ఒక నివేదికను సమర్పించుట లక్ష్యంగా వుంటుంది. ఈ విధానం వల్ల విద్యార్థిలో స్వయం అభ్యసనం, తాను తెలుసుకున్న అంశాల మీద నిజ నిర్ధారణ, కొత్త విషయాలను సేకరించటం, నమూనాలను తయారుచేయటం, సమస్యలను, సమాచారాన్ని విశ్లేషించటం, ఇతరులతో మాట్లాడడం అభిప్రాయాలను వ్యక్తపరచటం, గ్రాఫ్‌లను ప్రదర్శించటం మొదలైన అంశాలు అలవడుతాయి. దీనికి నిర్మాణాత్మక మూల్యాకనంలో భాగంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకోసం 5మార్కులు కేటాయించడమైనది. కావున ప్రాజెక్టు పనులు బోధనాభ్యసన ప్రక్రియల్లో భాగంగా తప్పకుండా ప్రతినిర్మాణాత్మక మూల్యాంకణ కాలంలో నిర్వహించాలి. తద్వారా పిల్లల ప్రగతిని అంచనావేయాలి.

ప్రాజెక్టు పనులు వివిధ కృత్యాల సమాహారం, ప్రాజెక్టు పనులను ఇంటి పనులుగా ఇవ్వాలి. ఇంటి పనిగా ఇచ్చేముందు ప్రాజెక్టుపనిలో పిల్లలు ఏమిచేయాలి? ఎలా చేయాలి? సూచనలు ఇచ్చి అర్థం చేయించాలి. ప్రాజెక్టుపని స్వభావాన్ని బట్టి వ్యక్తిగతంగా లేదా జట్టుపనిగా ఇవ్వాలి. జట్టుపనులుగా ఇచ్చేటప్పుడు ఆ ప్రాజెక్టు పనిలో జట్టులోని సభ్యులు ఎవరెవరు ఏమేమి చేయాలి. స్పష్టంగా బాధ్యతలు కేటాయించాలి. ప్రాజెక్టుపనిని పూర్తిచేసిన పిదప పిల్లలతో ప్రదర్శింపజేయాలి. పిల్లలు ప్రాజెక్టు పనులను ప్రదర్శించేటప్పుడు దోషాలు ఉంటే సవరించాలి. అవసరమైన సలహాలు, సూచనలు అందించాలి. పిల్లలతో ప్రదర్శనానంతరం ప్రాజెక్టుపనిని ఎలా నిర్వహించారో ఒక నివేదిక రాయించాలి. ఈ నివేదికలో ఏప్రాజెక్టుకు ఎవరెవరు సభ్యులు, ఎవరెవరు ఏ బాధ్యతలు స్వీకరించారు? ప్రాజెక్టుపనికి సంబంధించి వివరాలను ఎలా సేకరించారు. ఏ ఏ విషయాలు అందులో ఉన్నాయి? కనుగొన్న విషయాలు ఏంటి? వంటి సమాచారాన్ని నివేదిక రూపంలో పిల్లలు రాయాలి. పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠంనకు సంబంధించి ప్రాజెక్టు తప్పక నివేదిక (Report) రాయించాలి. వాటిని తరగతిలో ప్రదర్శింపజేయాలి. తగు సూచనలు ఇవ్వాలి.

ఉదాహరణకు 10వ తరగతిలో సాంఖ్యకశాస్త్ర అధ్యాయంనకు చెందిన ప్రాజెక్టుపనిని పరిశీలిద్దాం. ఈ అధ్యాయంలో వర్గీకృత అంకగణిత మాధ్యమంను లెక్కించగలిగే పిల్లలు వీటికి సంబంధించిన సమస్యలు సాధించడం చేస్తారు. ఐతే వీరు ఈ భావనను నిత్యజీవిత సందర్భంలో ఎలా వినియోగిస్తున్నారో తెలుసుకొనుటకు ఈ భావనతో కూడిన ప్రాజెక్టు ఇవ్వవచ్చు.

## ప్రాజెక్టు :

ఇటీవల జరిగిన పరీక్షలలో మీ తరగతిలోని 10 మంది విద్యార్థులు వివిధ విషయాలలో పొందిన మార్కులను సేకరించండి. విషయం వారీగా అంకగణిత మాధ్యమములను ఊహించి రాయండి. సాధారణ పద్ధతిలో విచలన పద్ధతిలో లెక్కించి సరిచూడండి. మీరు ఊహించిన అంకగణిత మాధ్యమాలు, ఎన్ని లెక్కించిన అంకగణిత మాధ్యమాలతో సరిపోలినవో తెలుపండి?

ప్రాజెక్టు పనుల నిర్వహణకు కింది సూచనలు పాటిద్దాం

## ప్రాజెక్టులు - నిర్వహణ:

1. ప్రాజెక్టులు ప్రత్యేక లక్ష్యాల సాధన కొరకు నిర్దేశించబడినవిగా గుర్తించాలి.
2. ప్రాజెక్టులు ప్రతి విద్యార్థికి ఇవ్వబడుతాయి మరియు వీటిని పూర్తి చేయడానికి కొంత సమయం ఇవ్వటం జరుగుతుంది. కనుక దీని మదింపు నైపుణ్యాలు అతి ముఖ్యమైనవిగా బావించాలి.
3. ప్రాజెక్టు పనులు విద్యార్థి యొక్క మార్కులను పెంచుటకు ఉద్దేశించబడినదిగా భావించరాదు.
4. ప్రాజెక్టును ఏదో ఒక విధంగా పూర్తి చేయడం కంటే దానిని పూర్తి చేయడానికి అనేసరించే విధానం ముఖ్యమైనదిగా భావించాలి.
5. ప్రతీ ప్రాజెక్టు ఏ తేదీ లోపల పూర్తిచేసి సమర్పించవలసి వుంటుందో పేర్కొనాలి.

6. ఒక వేళ విద్యార్థి అనుకున్న రీతిలో ప్రాజెక్టును పూర్తిచేయనపుడు ఉపాధ్యాయుడు అవసరమైన సలహాలను, ప్రత్యాన్మాయాలను సూచించి దానిని విద్యార్థి తగిన విధంగా పూర్తి చేయునట్లుగా చర్యలు తీసుకోవాలి.
7. ప్రతీ విద్యార్థి తనకు కేటాయించిన ప్రాజెక్టును పూర్తిచేసి తన చేతిరాతతో కూడిన ప్రాజెక్టు నివేదికను ఉపాధ్యాయునికి సమర్పించవలసి ఉంటుంది.
8. అవసరమైతే ఉపాధ్యాయుడు విద్యార్థులను బృందాలుగా చేసి ప్రతి బృందానికి ఒక్కొక్క ప్రాజెక్టును కేటాయించవచ్చు. ఈ సమయంలో బృందం మొత్తం ఒకే నివేదికను సమర్పించవచ్చు. కానీ నివేదిక ప్రదర్శనలో వ్యక్తిగతంగా ప్రాజెక్టుపై అభిప్రాయాలు వెలిబుచ్చమనాలి.
9. రెండు, మూడు బృందాలకు ఒకే ప్రాజెక్టును కూడా కేటాయించవచ్చు.
10. ప్రాజెక్టు పనిని పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకోసం '5' మార్కులను కేటాయించినప్పటికి నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా పదిమార్కులకు నిర్వహించాలి.
11. ఇదే విధానం 6 నుండి 10 తరగతులకు కొనసాగించాలి. అయితే నమోదులో మాత్రము ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనానికి 5 మార్కులకు వారు పొందిన మార్కులను సూచించాలి.

## ప్రాజెక్టు నివేదికలో ఉండవలసిన అంశాలు

1. విద్యార్థి పేరు :
2. తరగతి : మాధ్యమము.
3. రోల్ నెంబర్ :
4. ప్రాజెక్టుపేరు / శీర్షిక :
5. ప్రాజెక్టు లక్షము :
6. నిర్వహణా విధానము / పద్ధతి :
7. సమాచార విశ్లేషణ - వివిధ పట్టికలు :
8. సమస్య సాధన / వివరణ :
9. ఫలితము :
10. ముగింపు :
11. ఉపయోగించిన గ్రంధాలు / వెబ్ సైట్లు :

**మార్కుల భారత్వము :**

ప్రాజెక్టులను మూల్యాంకనం చేసినపుడు కింద సూచించిన విధంగా భారత్వం కేటాయిస్తూ మార్కులు నమోదు చేసి గ్రేడు ఇవ్వాలి.

1. సూచికల తయారీ / సమాచార సేకరణకు అనువైన వానిని గుర్తించుట / సమాచార సేకరణ / సమాచార విశ్లేషణ / వివిధ పట్టికల తయారీ / ఫలితాల నమోదు - 5 మార్కులు
2. నివేదిక ప్రదర్శన / మౌఖికంగా వివరించుట / సమర్పణ - 5 మార్కులు

**గమనిక :** బృంద ప్రాజెక్టులు నిర్వహించవలసి వచ్చినపుడు బృందములోని ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా మౌఖికంగా ఆ ప్రాజెక్టు నిర్వహణా విధానాన్ని వివరించాలి. ఆ విద్యార్థి వివరించే విధానం ఆధారంగా ఆ విద్యార్థికి గరిష్టంగా 5 మార్కులు కేటాయించాలి. అయితే ఒకవేళ ప్రాజెక్టును 5 మార్కులకే తీసుకొని నిర్వహిస్తే రెండు సోపానాలకు $2\frac{1}{2}$ మార్కుల చొప్పున కేటాయించాలి.

**జాగ్రత్తలు :**

1. ప్రాజెక్టు నివేదికలను ఉపాధ్యాయులు భద్రపరచవలసి వుంటుంది. అధికారులు ఎవరైన పరిశీలించాల్సి వచ్చినపుడు వీటిని వారికి అందుబాటులో ఉంచాలి. వీటి ఆధారంగా పిల్లలు పొందిన మార్కులను సరిచూస్తారు.
2. అవసరమైన సమాచారం సేకరించగలిగే అవకాశం వున్న ప్రాజెక్టును మాత్రమే విద్యార్థులకు కేటాయించాలి.
3. సమాచార సేకరణకు అవసరమైన ప్రశ్నావళిని రూపొందించుటలో విద్యార్థులను తగిన సలహాలను సూచనలను ఇవ్వాలి.
4. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమయ్యే భావనలను విద్యార్థులకు వివరించాలి.

ఇలా ఉపాధ్యాయులు ప్రాజెక్టుననుసరించి గ్రూపులలో / వ్యక్తిగతంగా విద్యార్థిచే చర్చింపచేసి, ప్రశ్నించి, వారు సమర్పించు నివేదికను పరిశీలించి తగిన ఆధారాలతో పిల్లల ప్రగతిని అంచనా వేయాలి.

## నమూనా ప్రాజెక్టు-1

**బృందములోని విద్యార్థినుల పేర్లు :**

1. బి. చందన
2. టి. కర్మిషా
3. యు. నసీమా
4. పి. సుస్మిత
5. ఇ. మేరి
6. కె. ఉష

**తరగతి** : 9

**మీడియం :** తెలుగు

**ప్రాజెక్టుపేరు / శీర్షిక :** చెప్పుల సైజు - సూచన

**లక్ష్యము** : పాఠశాలలో 9,10 తరగతుల విద్యార్థినులలో ఎక్కువమంది విద్యార్థినులు వాడే చెప్పులసైజు (బహుళకము) ను కనుగొనుట (Finding Mode of the chappal sizes of 9 & 10 class students in the school) – పౌనఃపుణ్య విభాజన పట్టికలను తయారుచేయుట – దత్తాంశమునకు బార్ గ్రాఫ్‌లను గీయుట – ఫలితం నుంచి ఎక్కువ మంచిది విద్యార్థినులు (9,10 తరగతులు) వాడే చెప్పుల సైజును పరికల్పన చేయుట – చెప్పులు అమ్మేవారికి, చెప్పులు తయారీ పరిశ్రమకు ఏ సైజు చెప్పులను ఎక్కువగా తయారుచేయవలసివుంటుందో సూచన చేయట.

**నిర్వహించిన విధము :**

1. బి. చందన, టి. కరిష్మా, యు. నసీమా ఒక బృందంగా పి. సుస్మిత, ఇ. మేరి కె. ఉష మరి ఒక బృందముగా ఏర్పడినాము.
2. మొదటి బృందము 9వ తరగతి విద్యార్థినుల నుంచి రెండవ బృందము 10వ తరగతి విద్యార్థినుల నుంచి వారి చెప్పుల సైజును సేకరించాలని నిర్ణయించుకున్నాము.
3. ప్రతి బృందము వాల్లము వారికి కేటాయించిన తరగతికి సంబంధించిన హాజరు రిజిష్టర్లను ఆయా క్లాస్ టీచర్ల యొక్క అనుమతితో పాఠశాల కార్యాలయం నుంచి తీసుకోవడం జరిగింది.
4. హాజరు రిజిష్టర్ల ఆధారంగా ఈ క్రింది పట్టికలను రూపొందించినాము. ఈ పట్టికలలో విరామం సమయంలో (intervel, lunch, break) ఆయా తరగతుల విద్యార్థునుల దగ్గరకి వెళ్లి, వారిని సంప్రదించి. వారి పేరుకు ఎదురుగా వారి చెప్పుల సైజును రాసుకోవడం జరిగింది.

| తరగతి : 9 | | |
|---|---|---|
| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
| 1. | A. వాణి | |
| 2. | E. శిరీష | |
| .... | ..................... | |
| .... | .................... | |

| తరగతి : 10 | | |
|---|---|---|
| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
| 1. | S. వెంకమ్మ | |
| 2. | A. సోని | |
| .... | ..................... | |
| .... | .................... | |

5. పై పట్టికలనుంచి గరిష్ట, కనిష్ట సైజును కనుగొని వాని ఆధారంగా పౌనఃపుణ్య విభజన పట్టికలను రూపొందించినాము.
6. పౌనఃపుణ్య విభజన పట్టికలనుంచి అత్యధికసార్లు పునరావృతమైన సైజు – బహుళకమును కనుగొనినాము. మరియు ఈ పట్టికలను బార్ గ్రాఫ్‌ను కూడా గీయడం జరిగింది.
7. ఈ ఫలితము ఆధారంగా పరికల్పన (hypothetres) చేసినాము
8. ఈ పరికల్పన ఆధారంగా చెప్పుల తయారీ వారికి మరియు అమ్మేవారికి అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.

తరగతి : 9

| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
|---|---|---|
| 1. | A. వాణి | 7 |
| 2. | E. శిరీష | 6 |
| 3. | K. శ్రీవిద్య | 7 |
| 4. | Ch. నాగలక్ష్మి | 5 |
| 5. | A. శిరీష | 6 |
| 6. | U. క్రిష్ణవేణి | 6 |
| 7. | K. సుభాషిణి | 6 |
| 8. | G. మాధవి | 6 |
| 9. | T. మౌనిక | 7 |
| 10. | S. వరలక్ష్మి | 6 |

| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
|---|---|---|
| 11. | Y. భవాని | 7 |
| 12. | T. సుమాంజలి | 6 |
| 13. | I. సంధ్య | 6 |
| 14. | P. శ్రీవాణి | 6 |
| 15. | Y.V. సుబ్బమ్మ | 6 |
| 16. | V. రత్నమ్మ | 7 |
| 17. | R. వనజ | 7 |
| 18. | J. శాంతి | 6 |
| 19. | T. ఈశ్వరమ్మ | 6 |
| 20. | Y. గాయత్రి | 6 |

| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
|---|---|---|
| 21. | T. పుష్ప | 6 |
| 22. | T. మహేశ్వరి | 5 |
| 23. | B. వెంటకలక్ష్మి | 6 |
| 24. | M. నషీమా | 6 |
| 25. | U. శేషమ్మ | 6 |
| 26. | I. అరుణ | 6 |
| 27. | G. స్వప్న | 7 |
| 28. | P. శారద | 6 |
| 29. | N. కవిత | 6 |
| 30. | M. ఉషారాణి | 8 |
| 31. | T. నిరుప | 6 |
| 32. | K. మల్లేశ్వరి | 6 |

| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
|---|---|---|
| 33. | N. రేవతి | 6 |
| 34. | S. విజిత | 9 |
| 35. | K. స్వాతి | 7 |
| 36. | D. రేవతి | 7 |
| 37. | M. మాధవి | 9 |
| 38. | K. కళ్యాణి | 8 |
| 39. | S. మమత | 8 |
| 40. | A. రజని | 6 |
| 41. | P. భారతి | 5 |
| 42. | B. భవాని | 6 |
| 43. | A.C. లక్ష్మి | 6 |
| 44. | M. వసంత | 6 |

తరగతి : 10

| రోల్ నెంబరు | విద్యార్థిని పేరు | చెప్పుల సైజు |
|---|---|---|
| 1. | S. వెంకమ్మ | 5 |
| 2. | A. సోని | 8 |
| 3. | I. కవిత | 8 |
| 4. | M. మహతి | 6 |
| 5. | Ch. సుభాషిణి | 6 |
| 6. | I. విజయ | 6 |
| 7. | Ch. రాధ | 7 |
| 8. | I. సుంపూర్ణ | 6 |
| 9. | Ch. సునీత | 5 |
| 10. | B. మమత | 8 |
| 11. | K.C. లక్ష్మి | 6 |
| 12. | Y. లోకేశ్వరి | 6 |
| 13. | Ch. భవాని | 6 |
| 14. | K. అరుణ | 7 |
| 15. | G. శిల్ప | 7 |
| 16. | Ch. మౌనిక | 9 |
| 17. | P. సుజన | 6 |
| 18. | D. సునందన | 7 |
| 19. | M.V. కుమారి | 6 |
| 20. | Y. వసంత | 8 |
| 21. | T. దీప్తి | 7 |
| 22. | T. రజని | 6 |
| 23. | P. అలేఖ్య | 7 |
| 24. | T. హేమలత | 5 |
| 25. | N. మేరి | 7 |
| 26. | Ch. అపర్ణ | 7 |
| 27. | P. రాములమ్మ | 6 |
| 28. | D. అనీల | 5 |
| 29. | B. సౌందర్య | 6 |
| 30. | P. కుమారి | 7 |
| 31. | V. రేవతి | 5 |
| 32. | Ch. మునీశ్వరి | 8 |
| 33. | T.V. లక్ష్మి | 5 |
| 34. | E. చెంచమ్మ | 6 |
| 35. | M. శ్రావణి | 6 |
| 36. | I. కీర్తి | 7 |
| 37. | M. శరణ్య | 6 |
| 38. | Ch. కల్పన | 8 |
| 39. | D. అంజమ్మ | 5 |
| 40. | Ch. సుబ్బమ్మ | 8 |

(ii) పౌనఃపున్య విభజన పట్టికలు / రాశుల భారత్వ పట్టికలు :

తరగతి : 9

| చెప్పుల సైజు | గణన చిహ్నాలు | పౌనః పుణ్యము |
|---|---|---|
| 5 | \|\|\| | 3 |
| 6 | ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ \|\| | 27 |
| 7 | ~~\|\|\|\|~~ \|\|\|\| | 9 |
| 8 | \|\|\| | 3 |
| 9 | \|\| | 2 |

తరగతి : 10

| చెప్పుల సైజు | గణన చిహ్నాలు | పౌనః పుణ్యము |
|---|---|---|
| 5 | ~~\|\|\|\|~~ \|\| | 7 |
| 6 | ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ | 15 |
| 7 | ~~\|\|\|\|~~ ~~\|\|\|\|~~ | 10 |
| 8 | ~~\|\|\|\|~~ \|\| | 7 |
| 9 | \| | 1 |

(iii) బహుళకమును కనుగొనుట :

| తరగతి : 9 | |
|---|---|
| చెప్పుల సైజు (x) | పౌనః పుణ్యము (f) |
| 5 | 3 |
| 6 | 27 |
| 7 | 9 |
| 8 | 3 |
| 9 | 2 |

| తరగతి : 10 | |
|---|---|
| చెప్పుల సైజు (x) | పౌనః పుణ్యము (f) |
| 5 | 7 |
| 6 | 15 |
| 7 | 10 |
| 8 | 7 |
| 9 | 1 |

(iv) బార్ గ్రాఫ్‌లు







**ఫలితము :** 9, 10 తరగతులలో ఎక్కువ మంది విద్యార్థినుల చెప్పుల సైజు : 6

**పరికల్పన :** ఏ పాఠశాలలోని విద్యార్థినులను తీసుకున్న ఇదే ఫలితమును పొందవచ్చని భావిస్తున్నాము.

**సూచన :**

(i) షాపులో అమ్మేవారికి 6వ నెంబరు సైజును ఎక్కువగా స్టాక్ పెట్టుకుని 9 లేదా 10వ తరగతి విద్యార్థినులు షాపుకు వచ్చినపుడు 6వ నెంబరు చెప్పులను చూపిస్తే సమయం వృధా కాదు.

(ii) తయారీవారికి : 6వ నెంబరు సైజు చెప్పులను ఎక్కువగా తయారుచేయాలి.

**మూలము (Resources) :** 9వ తరగతి గణిత పాఠ్యపుస్తకము, సేకరించిన దత్తాంశము.

## నమూనా ప్రాజెక్టు-2

**ప్రాజెక్టుపేరు (Title of the project) : ఎత్తులు - దూరాలను కొలుద్దాం !**

**ఉద్దేశ్యము (Aim) :** ఒక చెట్టు లేదా టవర్ యొక్క ఎత్తును (చెట్టు ఎక్కకుండా) కనుక్కోవడం.

**కావలసిన పరికరములు (Required material) :** 15 సె.మీ. పొడవైన ఒక స్థూపాకార ప్లాస్టిక్ గొట్టము, అర్థవృత్తాకారంలోగల దళసరి అట్టముక్క (కోణమానిమాదిరిగా) 10 సెం.మీ. దారము, మరియు బరువు (వడంబం మాదిరిగా)

**గణితసూత్రము (Mathematical Principle/concept) :** ఒక లంబకోణ త్రిభుజములో, ఒక కోణం 'θ' అయిన

$$\text{Tan } \theta = \frac{\theta \text{ కు ఎదుటిభుజం}}{\theta \text{ కు ఆసన్నభుజం}}$$

**పటము (Figure) :**




**పద్ధతి (Method) : సోపానం-I (పరికరముల అమరిక) :** AB అను 15 సెం.మీ. పొడవైన స్థూపాకార ప్లాస్టిక్ గొట్టమును తీసుకొని, దానికి పటంలో చూపినవిధంగా, అర్థవృత్తాకర అట్టముక్కను అమర్చితిని. అట్టి అర్థవృత్తాకార అట్టముక్కపై $0^\circ$ - $90^\circ$ వరకు కోణాలను పటంలో చూపినవిధంగా ఇరువైపులా గుర్తించితిని. గొట్టము మధ్యబిందువు నుండి ($0^\circ$-ఏకీభవించినట్లు) ఒక పొడవైన దారమునకు చిన్న బరువు (వడంబం) ను వ్రేలాడదీయగా, ఇట్టి పరికరము క్లినోమీటరుగా తయారుచేయబడ్డది. ఇపుడు ఈ అమరికను/పరికరాన్ని ఎత్తులు - దూరాలు కొలుచుటకు ఉ పయోగించ వచ్చు.

**సోపానం-II (Step-II) :** ఇట్టి పరికరం (క్లినోమీటర్) సహాయంతో, చెట్టు (లక్ష్యము) యొక్క ఎత్తును తెలుసుకొనుటకు, ముందుగా చెట్టు (లక్ష్యం) యొక్క చిట్టచివరి భాగం (T) ను, స్థూపాకగొట్టం (AB) తో చూస్తూ అపుడు ఆ చెట్టుకొన క్షితిజ సమాంతరంతో చేయు కోణం (θ), అదే ఊర్ధ్వకోణం (θ) ను, (వ్రేలాడదీయబడిన దారం సహాయంతో) లెక్కించి పట్టికలో నమోదుచేసితిని, తదుపరి పరిశీలకస్థానం నుండి లక్ష్యం (చెట్టు) కు మధ్యగల లంబదూరాన్ని టేపు సహాయంతో లెక్కించి, పట్టికలో నమోదుచేసితిని. (ఖచ్చితమైన కొలతకోసం - ఇట్టి ప్రయోగాన్ని 2 లేదా 3 సార్లు పునరావృతం చేసి విలువలను నమోదుచేయాలి).

**పటం-2 (Figure-2) :**




పైన కొలచిన విలువలను క్రింద పట్టికలో నమోదుచేయాలి.

**పట్టిక-1 :** కొలవదలచిన లక్ష్యం (చెట్టు). నీకు సంబంధించిన ఊర్ధ్వకోణము మరియు లంబదూరము విలువలు.

| **క్రమసంఖ్య** | **ఊర్ధ్వకోణం (θ) విలువ** | **పరిశీలకస్థానం నుండి లక్ష్యం (చెట్టు) కు మధ్యగల లంబదూరం (మీటర్లలో)** |
|---|---|---|
| 1 | ...................... | .......................... |
| 2 | ...................... | .......................... |
| 3 | ...................... | .......................... |

**దత్తాంశ విశ్లేషణ (Data Analysis) :** పైన కొలిచిన ఊర్ధ్వకోణం (θ) విలువలు మరియు లంబదూరము (AP) విలువలను క్రింద చూపిన త్రికోణమితి సూత్రములలో ప్రతిక్షేపించి చెట్టు (లక్ష్యం) ఎత్తును కనుగొనవచ్చు.

$$\text{Tan } \theta = \frac{PT}{AT} = \frac{\text{చెట్టు ఎత్తు}}{\text{దూరము}}$$

∴ చెట్టు యొక్క ఎత్తు = దూరము × Tan θ

(త్రికోణమితి యొక్క Tangent పట్టికలనుండి Tan θ విలువను తీసుకొని, పైసూత్రములో ప్రతిక్షేపించగా చెట్టు దూరము వచ్చును.

**పట్టిక-2 :**

| క్రమ సంఖ్య | ఊర్ధకోణం (θ) | Tan θ విలువ Tangent | పరిశీలనస్థానంనుండి చెట్టుకు గల దూరం | ∴ చెట్టుయొక్క ఎత్తు = దూరము × Tan θ |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |

**ఫలితము (Result) :** కొలవవలసిన లక్ష్యము (చెట్టు) యొక్క ఎత్తు = ..................... మీ.

**ముగింపు (Conclusion) :** పైవిధంగా 'క్లినోమీటర్' అనే పరికర సహాయంతో, త్రికోణమితి సూత్రముల ద్వారా ఏదైనా ఒక భవనం లేదా చెట్టు/టవర్ ఎత్తు లేదా నదీవెడల్పులను కూడా ఖచ్చితంగా కొలవవచ్చు. ఈ పద్ధతిలో ఎత్తులు తెలిస్తే దూరాలను, దూరాలు తెలిస్తే ఎత్తును కొలవవచ్చని తెలియుచున్నది.

**Ref :** 1) గణిత ప్రయోగాలదీపిక, NCERT

2) గణిత బోధనాపద్ధతులు, తెలుగు అకాడమి.

**పరిశీలన – తనిఖీ :** నిర్మాణాత్మక మూల్యాంకనములో విద్యార్థి పొందిన మార్కులను పబ్లిక్ పరీక్షలలో ఇంటర్నల్ మార్కులుగా తీసుకోవటం జరుగుతుంది. అందువల్ల నిర్మాణాత్మక (అంతర్గత) మూల్యాంకనం సక్రమంగా నిర్వహించేలా చూసే బాధ్యత పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయుడిదే. జిల్లా విద్యాశాఖాధికారి రెండు లేదా మూడు మండలాలకు ఒక మాడరేషన్ కమిటీని ఏర్పాటుచేస్తారు. ఈ కమిటీలోని సభ్యులు పిల్లలకు కేటాయించిన మార్కులను, భద్రపరచిన రికార్డులు, పిల్లల ప్రాజెక్టుపనులు, పిల్లల రాత పనులకు చెందిన నోటు పుస్తకాలు అంశాలు మరియు స్లిప్‌టెస్ట్ నోటుబుక్‌లు పరిశీలిస్తారు సరైన విధంగా మార్కులు ఇచ్చిందీ, లేనిది చూస్తారు. ఇలా జిల్లాల్లో ఈ మానిటరింగు కమిటీలు ప్రతి డివిజన్‌లో ఉప విద్యాధికారి పరిధిలో పనిచేస్తాయి.

ఈ కమిటీలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఎయిడెడ్ / రికగ్నైజ్డ్ పాఠశాలలకు చెందిన అనుభవజ్ఞులైన ప్రధానోపాధ్యాయులు కూడా సభ్యులుగా ఉంటారు. వీరు ప్రభుత్వ, ప్రైవేటు యాజమానులకు చెందిన అన్ని పాఠశాలలోని సంబందిత రికార్డులు పుస్తకాలు పరిశీలిస్తారు. ఉపవిద్యాశాఖాధికారి మరియు జిల్లా విద్యా శిక్షణా సంస్థల ఉపన్యాసకులు మండల స్థాయిలో ఏర్పాటుచేసిన మోడరేషన్ కమిటీ పరిశీలించిన పాఠశాలకు వెళ్లి నిర్మాణాత్మక మూల్యాంకానికి సంబందించిన రికార్డులను పిల్లల నోటు బుక్‌లను వంటి వాటిని తిరిగి పరిశీలించి తమ నివేదికను ప్రభుత్వ పరీక్షల విభాగానికి మరియు జిల్లా విద్యాశాఖాధికారికి అందజేస్తారు. ఇదే విధంగా జిల్లాస్థాయిలో జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా విద్యా శిక్షణాసంస్థ ప్రధానాచార్యులు, DCEB సెక్రటరీ కమిటీగా ఏర్పడి వివిధ డివిజనులలోని పాఠశాలను ర్యాండంగా పరిశీలిస్తారు. RJD గారు కూడా తమ పరిధిలోని జిల్లాలకెళ్ళి పాఠశాలలను పరిశీలిస్తారు అలాగే రాష్ట్రస్థాయిలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ప్రతి జిల్లాలో కొన్ని పాఠశాలలను సందర్శించి అంతర్గత మూల్యాంకానాన్ని పరిశీలించి నివేదికను CGE కు దీని ప్రతిని DEO లకు, RJDSE లకు పంపుతుంది.

## నిర్మాణాత్మక మూల్యాంకనం – మార్కుల కేటాయింపు

నిర్మాణాత్మక మూల్యాంకనములోని అన్ని రకాల సాధనాలను ఒకేసారి, ఒకే రోజు పరీక్షించవలసిన అవసరం లేదు. ప్రతిరోజు చేసే పరిశీలనల ఆధారంగా ఒక అంచనాకు వచ్చి విద్యార్థి ప్రగతిని మూల్యాంకనం చేయాలి. దాని ఆధారంగా మార్కులు ఇవ్వాలి. నిర్మాణాత్మక మూల్యాంకనములో వున్న నాలుగు మూల్యాంకన సాధనాలకు మార్కులు గ్రేడులు ఇవ్వాలి. మొత్తం ఆధారంగా గ్రేడును నిర్ధారించాలి. పట్టికను గమనించగలరు.

| క్రమ సంఖ్య | విద్యార్థిపేరు | నూతన గణిత సమస్యలు రూపొందించడం (5మా) | రాతపనులు (5మా) | ప్రాజెక్టుపనులు (5మా) | లఘుపరీక్ష (5మా) | మొత్తం మార్కులు (20 మా) | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

మార్కుల కేటాయింపు కింది విధంగా ఇవ్వాలి.

**నూతన గణిత సమస్యలు రూపొందించడం (Creating & making new problems)** :-

- ప్రతి యూనిట్‌లోని వివిధ భావనలకు సంబంధించి కనీసం 5 సమస్యలు రూపొందించగలిగితే $2\frac{1}{2}$ **మార్కులు.**
- రూపొందించిన నూతన సమస్యలపై తరగతిలో ప్రదర్శన (presentation) సమర్థవంతంగా చేయగలిగితే $2\frac{1}{2}$ **మార్కులు.**
- వీటిని FA కోసం ఉద్దేశించబడిన Note book లోనే పిల్లలచే రాయించాలి.

**రాతపనులు (Written works)** :-

- పాఠ్యాంశంలోని 'ఇవి చేయండి', ప్రయత్నించండి, "ఆలోచించి, చర్చించి, రాయండి" అదేవిధంగా పాఠ్యాంశం చివరన గల అభ్యాసాలలోని సమస్యలను ప్రత్యేక నోటుపుస్తకం (Homework Notebook) లలో రాయించాలి. పిల్లలు సమస్యలను ఏవిధంగా సాధిస్తున్నారు, వేరువేరు పద్ధతులను ఉపయోగించడం, గణిత గుర్తులను, పదజాలాలను వాడడం, సోపానాలలో కారణాలు తెలుపడం, ఆగమన నిగమన తార్కికతను ఉపయోగించడం వంటి అంశాలను గమనించాలి. అలాగే వారు గణితపరంగా ఏవిధంగా ఆలోచిస్తున్నారో పరిశీలించి **5 మార్కులు** కేటాయించాలి.

**ప్రాజెక్టుపనులు (Project works)** :-

- పిల్లలు పాల్గొని తయారుచేసిన Project work report ను FA కోసం ఉద్దేశించబడిన నోటుపుస్తకంలో రాయించాలి. పిల్లలు సమర్థవంతంగా రాయగలిగితే $2\frac{1}{2}$ **మార్కులు.**
- Report ను తరగతిలో ప్రతి విద్యార్థిచే presentation చేయించి వారు present చేసిన విధానాన్ని అనుసరించి $2\frac{1}{2}$ **మార్కుల** వరకు మార్కులు కేటాయించాలి.

**లఘుపరీక్ష (Slip test)** :-

- 3 లేదా 4 ప్రశ్నలను నల్లబల్లపై రాసి పిల్లలను అప్పటికప్పుడు FA నోటుబుక్కులో ఆ సమస్యలను సాధింపచేయాలి. వారు చేసిన విధానాన్నిబట్టి మొత్తం గరిష్టంగా **5 మార్కులు** కేటాయించాలి.

**ఎన్ని?, ఎపుడు?** : ఒక విద్యాసంవత్సరములో మొత్తం నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాలను నిర్వహించాలి. ఇందు కోసం పట్టికను గమనించగలరు.

| FA | నిర్వహించవలసిన నెల |
|---|---|
| FA-1 | జులై |
| FA-2 | సెప్టెంబర్ |
| FA-3 | నవంబరు |
| FA-4 | ఫిబ్రవరి |

**సూచన:** 10వ తరగతికి జనవరి చివరి తేదీ వరకు నమోదు చేయవచ్చు.

## సంగ్రహణాత్మక మూల్యాంకనము - అవగాహన (Summative Assessment)

సంగ్రహణాత్మక మూల్యాంకనం అనగా కొంత కాలవ్యవధిలో నిర్దేశించిన పాఠ్యాంశాలలో పిల్లలు ఏమేరకు విద్యా ప్రమాణాలు సాధించారో తెలుసుకొనుటకు ఉద్దేశించబడినది. సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహించే సమయాన్ని తేదిని పిల్లలకు ముందే తెలియజేస్తారు. ఇందుకోసం సంగ్రహణాత్మక మూల్యాంకనం నాటికి అయిన అన్ని పాఠ్యాంశాలలో రాత పరీక్షను నిర్దేశించిన సమయంలో నిర్వహిస్తారు. దీనిలో పిల్లలు తమ అభిప్రాయాలను, సమాధానాలను రాసిన దాన్ని ఉపాధ్యాయులు నిశితంగా పరిశీలించి పిల్లల ప్రగతిని అంచనా వేస్తారు.

### విద్యా సంవత్సరము - సంగ్రహణాత్మక మూల్యాంకనముల సంఖ్య :

ఒక విద్యా సంవత్సరములో మూడుసార్లు సంగ్రహణాత్మక మూల్యాంకనములను నిర్వహించడం జరుగుతుంది. 6 నుండి 9 తరగతలకు మూడుసార్లు మరియు 10వ తరగతిలో రెండు సంగ్రహణాత్మక మూల్యాంకనాలకు పాఠశాల స్థాయిలో ప్రశ్నా పత్రమును రూపొందించుకొని పరీక్ష నిర్వహించుకోవాలి. 10వ తరగతిలో మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంనకు బదులుగా పబ్లిక్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. దీనిని సంచాలకులు, ప్రభుత్వ పరీక్షల విభాగం వారు నిర్వహిస్తారు.

9వ తరగతిలో SA-1, SA-2, SA-3 లు మరియు 10వ తరగతి SA-1, SA-2 లు పదవతరగతి పబ్లిక్ పరీక్ష నమూనాలలోనే నిర్వహించాలి. దీనివల్ల పిల్లలకు 9వ తరగతి నుండే అభ్యాసం లభిస్తుంది. అయితే 6 నుండి 8వ తరగతి వరకు మాత్రం SA-1, SA-2, SA-3 ల నిర్వహణ ఒక పేపర్ ఆధారంగా 80 మార్కులకు నిర్వహిస్తారు. మిగతా 20 మార్కులు FA కేటాయించబడతాయి. ఇందుకోసం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరు అమలును పరిశీలిద్దాం.

### పేపర్ల సంఖ్య - అధ్యాయాలు :

సంగ్రహణాత్మక మూల్యాంకనములో భాగంగా పదవతరగతి గణితానికి పేపర్ - 1 మరియు పేపర్ - 2 అని రెండు పేపర్లు ద్వారా పబ్లిక్ పరీక్షలను నిర్వహిస్తారు.

### పేపర్-I, పేపర్-II ల లోని అధ్యాయాలు :

పదవతరగతి పబ్లిక్ పరీక్షలో గణితంలో పేపర్-I లో సంఖ్యలు, సమితులు, బీజగనితం, శ్రేఢులు, నిరూపక రేఖాగణితంలకు చెందినవాటిని 1. వాస్తవ సంఖ్యలు 2. సమితులు 3. బహుపదులు 4. రెండు చరరాశులలో రేఖీయ సమీకరణాల జత 5. వర్గ సమీకరణములు 6. శ్రేఢులు 7. నిరూపక రేఖాగణితము అనే అధ్యాయాల ఆధారంగా ప్రశ్నలు ఇవ్వబడతాయి.

పేపర్-II లో రేఖాగణితం (Geometry) త్రికోణమితి, క్షేత్రగణితం, సాంఖ్యక శాస్త్రం, సంభావ్యతకు చెందిన 1. సరూప త్రిభుజాలు 2. వృత్తానికి స్పర్శరేఖలు, ఖండన రేఖలు 3. క్షేత్రమితి 4. త్రికోణమితి 5. త్రికోణమితి అనువర్తనాలు 6. సంభావ్యత 7. సాంఖ్యక శాస్త్రము అనే అధ్యాయాల ఆధారంగా ప్రశ్నలు ఇవ్వబడతాయి.

**గమనిక :** 6 నుండి 9 తరగతులకు SA-1, SA-2, SA-3 లలో పరీక్షల నాటికి పూర్తిఅయిన సిలబస్ ఆధారంగా అనగా DCEB అధికారుల సూచనల మేరకు ప్రశ్నాపత్రం రూపొందించి పరీక్షలు నిర్వహించాలి లేదా అకడమిక్ కాలెండర్‌లో సూచించిన విధంగా పాఠ్యాంశాలను ఎన్నుకొని అమలుపరచాలి. 6 నుండి 8 తరగతులకు ఒక పేపర్‌తో 9వ తరగతికి పేపర్-I, పేపర్-II లతో పరీక్ష నిర్వహించాలి.

**మార్కులు :** పేపర్-I లో 40 మార్కులకు అదేవిధంగా పేపర్-II లో 40 మార్కులకు పరీక్ష నిర్వహించబడుతుంది. మిగిలిన 20 మార్కులకు నిర్మాణాత్మక మూల్యాంకనం ద్వారా ఇంటర్నల్ మార్కులు కేటాయిస్తారు. ఇలా సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాగంగా పబ్లిక్ పరీక్ష నిర్వహణకు 80% మార్కులు, మిగతా 20% మార్కులు నిర్మాణాత్మక మూల్యాంకనంద్వారా కేటాయిస్తారు.

| సబ్జక్టు | మొత్తం మార్కులు | పబ్లిక్ పరీక్ష మార్కులు | నిర్మాణాత్మక మూల్యాంకన మార్కులు |
|---|---|---|---|
| గణితం పేపర్-I | 50 | 40 | 20 |
| గణితం పేపర్-II | 50 | 40 | |

**నిర్వహణ :** 9వ తరగతికి సంబంధించిన SA-1, SA-2, SA-3 లను మరియు 10వ తరగతికి సంబంధించిన SA-1, SA-2 లలో పేపర్ - 1ను ఉదయము, పేపర్ - 2ను మధ్యాహ్నము నిర్వహించవలసి వుంటుంది. 10వ తరగతిలోని పబ్లిక్ పరీక్ష అయిన SA-3 లో మాత్రము పేపర్-1 ఒకరోజు, పేపర్-2 మరుసటి రోజు నిర్వహిస్తారు. అనగా సాధారణ సెలవులను మినహాయించి రోజుకు ఒక పరీక్ష చొప్పున నిర్వహిస్తారు. 6 నుండి 8 తరగతులకు రోజుకొక పరీక్ష చొప్పున నిర్వహించాలి లేదా ప్రభుత్వ సూచనలు లేదా అకడమిక్ క్యాలెండర్‌లో సూచనల మేరుకు

**సమయం :** పబ్లిక్ పరీక్షలలో పదవతరగతికి ప్రశ్నా పత్రమును చదువుకోవడానికి 15 నిమిషాలు, పరీక్ష రాయడానికి 2 1/2 గంటలు మొత్తం 2 గంII 45 నిమిషాలు సమయము ఇవ్వబడుతుంది. కావున ప్రశ్నాపత్రం ఇచ్చిన 15 నిమిషాల తర్వాత జవాబులు రాయడానికి అవసరమైన బుక్‌లెట్ పిల్లలకు అందజేస్తారు. ఇదే విధానం 9, 10 తరగతులకు మిగతా సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలకు కూడా అమలు చేస్తారు. ఇదే విధానాన్ని 6 నుండి 8 తరగతులకు కూడా అమలుపరచాలని నిర్ణయించారు.

**ఉత్తీర్ణత మార్కులు :** సంగ్రహనాత్మక మూల్యాంకనంలో భాగంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణలో గణితంనకు 80 మార్కులు పబ్లిక్ పరీక్షకు, 20 మార్కులు నిర్మాణాత్మక మూల్యాంకనానికి కేటాయించబడినవి. కావున గణితంలో పబ్లిక్ పరీక్షలలో పేపర్-1 కు 40 మార్కులు, పేపర్-2 కు 40 మార్కుల చొప్పున ఉండేలా పరీక్ష నిర్వహణ ఉంటుంది. ఇలా రెండు పేపర్లుగా నిర్వహించిన గణితంలో ఉత్తీర్ణులు అగుటకు మొత్తం 80 మార్కులకుగాను 28 మార్కులు (35% మార్కులు) పొందాలి. అనగా ప్రతి పేపరులో ఉత్తీర్ణతకు కనీసం 14 మార్కులు పొందాల్సిన అవసరం లేకుండా మొత్తంగా మాత్రమే ఉత్తీర్ణతను లెక్కిస్తారు. అలాగే పబ్లిక్ పరీక్ష, నిర్మాణాత్మక మూల్యాంకనం కలిపి

(80+20) మార్కులకుగాను 35 మార్కులు పొందితే సబ్జక్టు ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు. లేదా నిర్మాణాత్మక మూల్యాంకనంలో 20 మార్కులకు తప్పక 35% మార్కులు అనగా 7 మార్కులు పొందాల్సిన అవసరంలేదు. కాని నిర్మాణాత్మక మూల్యాంకనంలో 35% మార్కులకన్నా ఎక్కువ పొందినప్పటికి పబ్లిక్ పరీక్షలలో 35% మార్కులకు తక్కువ అనగా 28 కన్నా తక్కువ మార్కులు పొందితే అనుత్తీర్ణుడుగా భావిస్తారు. అనుత్తీర్ణుడైన విద్యార్థి మరల ఉత్తీర్ణతకోసం ఆ సబ్జక్టును మరల పరీక్ష రాయాల్సిఉంటుంది. ఈ సందర్భంలో అతనికి FA కోసం గతంలో పొందిన మార్కులను పరిగణలోకి తీసుకొంటారు.

**గ్రేడింగ్ విధానము :** పేపరు-1, పేపరు-2 మరియు వాటికి చెందిన ఇంటర్నల్ మార్కులను కలిపి గ్రేడింగ్ ఇవ్వవలసి ఉంటుంది. సబ్జక్టు గ్రేడింగ్‌ను లెక్కించినపుడు రెండు పేపర్లలో సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా గ్రేడింగ్ లెక్కిస్తారు. 9, 10 తరగతులకు ఇదేవిధానాన్ని అనుసరించవలసి ఉంటుంది. 100 మార్కుల గ్రేడింగ్ విధానము కింద పేర్కొనటం జరిగింది. 6 నుండి 8 తరగతులకు నిర్వహించే పరీక్షలకు కూడా ఇదే గ్రేడింగ్ విధానాన్ని అనుసరించాలని నిర్ణయించారు.

| గ్రేడు | మార్కుల వ్యాప్తి (100 మార్కులకు) | గ్రేడు పాయింట్స్ |
|---|---|---|
| A1 | 91-100 | 10 |
| A2 | 81-90 | 9 |
| B1 | 71-80 | 8 |
| B2 | 61-70 | 7 |
| C1 | 51-60 | 6 |
| C2 | 41-50 | 5 |
| D | 35-40 | 4 |
| E | 0-34 | 3 |

అన్ని గ్రేడ్ పాయింట్ల సరాసరిని CGPA (Cumulative Grade Point Average) గా పరిగణిస్తారు.

2015-16 విద్యా సంవత్సరం నుండి రెండు సంగ్రహణాత్మక మూల్యాంకనాలు మాత్రమే నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ భారత్వాలు ఏవిధంగా తీసుకోవాలో పరిశీలిద్దాం.

**ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ భారత్వాలు - నిర్మాణాత్మక మరియు సంగ్రహణాత్మక మూల్యాంకనాలు:**

- 80% మార్కులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. మిగిలిన 20% మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనం ద్వారా కేటాయిస్తారు.
- 20% మార్కులను ఒక విద్యా సంవత్సరములో నిర్వహించే నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటును లెక్కించి జమచేస్తారు. ఈ సగటును ఈ విధంగా లెక్కించవలసి వుంటుంది.

| వరుస సంఖ్య | నిర్మాణాత్మక మూల్యాంకన అంశం | మార్కులు |
|---|---|---|
| 1 | వివిధ భావనలకు సంబంధించిన గణిత సమస్యల తయారీ - ప్రదర్శన | 5 |
| 2 | పిల్లలు నోట్ పుస్తకాలలో సొంతంగా రాసిన అంశాలు | 5 |
| 3 | ప్రాజెక్టు పనులు | 5 |
| 4 | లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్) | 5 |
| | మొత్తం | 20 |

- FA ల కొరకు గణిత సబ్జక్టుకు రెండు నోటుబుక్‌లు కేటాయించమనాలి. ఒక నోటుబుక్‌లో పై పట్టికలోని 1, 3, 4 అంశాలను, రెండవ నోటుబుక్‌లో 2వ దానికి చెందిన అంశాలను రాయమనాలి. ఈవిధంగా నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనములకు చేయాలి. వీనిని అధికారుల తనిఖీ నిమిత్తం అందుబాటులో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.
- పిల్లలు తప్పనిసరిగా నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకణాలకు హాజరు కావలసి వుంటుంది. ఒక వేళ పిల్లలు ఎవరైనా ఏదైనా సందర్భంగా నిర్మాణాత్మక మూల్యాంకనాలకు గైర్హాజరైతే ఉపాధ్యాయులు తప్పని సరిగా వారికి వెంటనే నిర్వహించి మార్కులు కేటాయించవలసి వుంటుంది.
- 4వ నిర్మాణాత్మక మూల్యాంకనం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన తరువాత రికార్డులను పరిశీలించి సరిచూసి ఈ వివరాలను ఆన్‌లైన్ ద్వారా ప్రధానోపాధ్యాయుడు, నిర్ధారించిన ఫార్మాట్‌లో పరీక్షల బోర్డుకు వివరాలను సమర్పించ వలసి వుంటుంది. దీనికి సంబంధించిన కంప్యూటర్. సాఫ్ట్‌వేర్‌ను కమీషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం వారు చేపడుతారు.
- పిల్లలకు పబ్లిక్ పరీక్షలలో రాయడానికి అవసరమైన శిక్షణ పొందేలా మొదటి, రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనాలను కూడా 80% మార్కులకే ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు నిర్వహిస్తారు. మిగతా 20% మార్కులను అంతకు ముందు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం ఆధారంగా కేటాయిస్తారు.

  మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనము - పై పట్టికలో కేటాయించిన విధంగా 20% (FA-1 + FA-2 ల నుండి) + 80% ప్రశ్నాపత్రాలు

  రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనము (పబ్లిక్ పరీక్షలు) - పై పట్టికలో కేటాయించిన విధంగా 20% (FA-1 + FA-2 + FA-3 + FA-4) ల నుండి + 80% ప్రశ్నా పత్రాలు.
- **సంగ్రహణాత్మక పరీక్షల నిర్వహణ :-** 2014-15 విద్యా సంవత్సరం వరకు మూడు సంగ్రహణాత్మక మూల్యాంకనాలు SA-1, SA-2, SA-3 నిర్వహించడం జరిగింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అనగా.. 2015-16 నుండి వీటి సంఖ్య రెండుకు కుదించడం జరిగింది. SA-1, SA-2 లను మాత్రమే ఒక విద్యా సంవత్సరంలో నిర్వహించాల్సి ఉంటుంది. SA-1 ను అక్టోబర్ మాసంలో నిర్వహిస్తే, SA-2 ను మార్చి

మాసంలో నిర్వహించాల్సి ఉంటుంది. కావున ఆయా సంగ్రహణాత్మక మూల్యాంకనాలలో 80 మార్కులకు పరీక్షను, 20 మార్కులు నిర్మాణాత్మక మూల్యాంకనం కలిపి ఫలితాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అయితే FA1, FA2 ల సరాసరిని మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనంకు లెక్కిస్తే నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటును రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనానికి లెక్కించాలి.

| సంగ్రహణాత్మక మూల్యాంకనము | నెల |
|---|---|
| SA-1 | అక్టోబర్ |
| SA-2 | మార్చి |

**గుణాత్మక అంశాలు :**

సాధారణంగా ప్రశ్నలు పాఠ్యపుస్తకంలోని విషయానికి ప్రాధాన్యత ఇచ్చేవిధంగా ఉంటాయి. కాని ప్రస్తుతం ప్రతి తరగతికి సామర్థ్యాలకు అనుగుణంగా విద్యా సంవత్సరములో సాధించవలసిన విద్యాప్రమాణాలను నిర్ధారించడ మైనది. బోధనాభ్యసన ప్రక్రియలు విద్యా ప్రమాణాల సాధనకే నిర్వహిస్తారు. కావున మూల్యాంకనములో కూడా వీటి సాధనలో పిల్లల ప్రగతి అంచనా వేయడానికి ప్రాధాన్యమివ్వాలి. ఇందుకొరకు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రశ్నాపత్రాలు తయారు చేయవలసి ఉంటుంది.

**అ) సామర్థ్యాలు - విద్యా ప్రమాణాలు :**

గణితంలో ఈ క్రింది సామర్థ్యాలను / విద్యా ప్రమాణాలను నిర్ధారించడమైనవి. అవి

1. సమస్యా సాధన (Problem Soloing)
2. కారణాలు చెప్పటం - నిర్వహణలు చేయటం (Reasoning - Proof)
3. వ్యక్త పరచటం (Communication)
4. సంబంధాలు (Connection)
5. ప్రాతినిద్య పరచటం - దృశ్యీకరణ (Representation Visulization)

**1. సమస్యా సాధన : (Problem solving)**

ఈ క్రింది సందర్భాలతో కూడిన సమస్యలను "సమస్యా సాధన" కై అడగవచ్చు.

- పద సమస్యలు
- పట సమస్యలు
- దత్తాంశ అవగాహన - విశ్లేషణా సమస్యలు
- పట్టికలు - గ్రాఫ్‌కు చెందిన సమస్యలు

సమస్యలోని సోపానాల సంఖ్య, సమస్యలోని ప్రక్రియల సంఖ్య, సమస్య సాధనకు ఇవ్వబడిన సందర్భ సమాచారం, సమస్య సాధించే పద్ధతి యొక్క సహజత్వంపై సమస్యా సాధన ఆధారపడి వుంటుంది. స్థూలంగా వీటిలో కూడి సమస్యలు సమస్యాసాధనలో ఉంటాయి.

**2. కారణాలు చెప్పడము - నిరూపణలు చేయడం : (Reasoning - Proof)**

ఈ క్రింది సూచికలతో కూడిక సమస్యలు "కారణాలు చెప్పడం - నిరూపణలు చేయడం" అనే సామర్థ్యం కోసం అడగవచ్చు.

- గణిత సాధారణీకరణాలు చేయడానికి చెందిన సమస్యలు.
- గణిత పరికల్పనలు మరియు వీనిని పరిక్షించడానికి ఉద్దేశించిన సమస్యలు.
- దశల వారీ వున్న సోపానాలకు కారణాలు వివరించటం లాంటి సమస్యలు
- పద్ధతిని అర్థం చేసుకొని సరిచూడడం లాంటి సమస్యలు.
- తార్కిక చర్యలకు పరీక్షించటం లాంటి సమస్యలు
- ఆగమన, నిగమన పద్ధతిలో తార్కికతను వినియోగించే సమస్యలు.

స్థూలంగా "సమర్థించండి?, సరిచూడండి?, ఉదాహరణలివ్వండి?, కారణాలు తెలపండి?, నిరూపించండి? ఇచ్చిన దత్తాంశము సరిపోతుందో, లేదో పరిశీలించండి?, వివరించండి ఎందుకు? ఎలా? మొదలైన ప్రశ్నలు ఈ కోవకు చెందుతాయి.

**3. వ్యక్త పరచటం (Communication) :**

సాధారణంగా "వ్యక్తపరచడం" అనే సామర్థ్యం కోసం కింది సందర్భాలతో/అంశాలతో కూడిన సమస్యలు అడగవచ్చు.

- గణిత వాక్యాలను / సమస్యలను పదసమస్యలుగా మార్చటం
- పద సమస్యలను గణిత వాక్యాలుగా మార్చటం
- దత్తాంశమునుంచి పట్టికలు తయారు చేయటం (వర్గీకృత దత్తాంశంగా మార్చటం) (Tables)
- గణిత వ్యక్తీకరణతో కూడిన సమస్యలు
- గణిత పరమైన ఆలోచనలను తన స్వంత మాటలలో వివరించమని అలాగే సమస్యలు ఫార్ములాలలో గుర్తులను (Symbols) వివరించమని అడిగే సమస్యలు.

**4. అనుసంధానం (Connection) :**

ఈ సామర్థ్యం క్రింద ఇచ్చే సమస్యలు ఈకింది సూచికలను పరిశీలించే విధంగా వుంటాయి.

- గణితంలోనే ఒక రంగాన్ని మరియొక రంగంలో అనుసంధానం చేసే సమస్యలు.
- గణితంను ఇతర సబ్జక్టులలో అనుసంధానం చేసే సమస్యలు.
- వేరు వేరు భావనలను, బహుళ పద్ధతులను అనుసంధానం చేయగల సమస్యలు.

**5. ప్రాతినిధ్య పరచటం - దృశ్యీకరణ (Representation - Visulization ) :**

ఈ సామర్థ్యానికి చెందిన సమస్యలు సాధారణంగా కింది సందర్భాలతో కూడిఉంటాయి.

- నిర్మాణాలు (Constructions)
- పట్టికలు, గ్రాఫ్‌ల నుంచి సమాచారం చదవడానికి ఉద్దేశించిన సమస్యలు
- సంఖ్యారేఖ పై సూచించే సమస్యలు

- పట చిత్రము, దిమ్మ చిత్రము, ద్విమితీయ (2D), త్రిమితీయ పటాలు (3D) పటాలను చదవడానికి ఉద్దేశించిన సమస్యలు.
- పటాలను గీయడానికి ఉద్దేశించిన సమస్యలు.
- గ్రాఫ్ గీసే సమస్యలు
- పటచిత్రాలు, బార్ గ్రాఫ్‌లు, సోపాన చిత్రాలు, పై చిత్రాలు గీసే సమస్యలు.

**గమనిక :**

1. సాంఖ్యక శాస్త్రములో ముడి దత్తాంశమునుంచి పౌనః పుణ్య విభజన పట్టికలను రూపొందించటం - వ్యక్తపరుచుట అనే సామర్థ్యం క్రిందకు వస్తుంది.
2. ముడి దత్తాంశమునుంచి పౌనఃపుణ్య విభజన పట్టికలను తయారు చేసి వానికి సగటు, మధ్యగతము, బహుళకములను కనుగొనటం - సమస్యా సాధన క్రిందకు వస్తుంది.
3. పట్టికలకు - బార్ గ్రాఫ్ లేదా సోపాన చిత్రములను గీయమనడం ప్రాతినిధ్య పరచటం - దృశ్యీకరణ క్రిందకు వస్తుంది.
4. పట్టికలకు - బార్ గ్రాఫ్ లేదా సోపాన చిత్రములను గీచి వానినుండి ఫలానా దానిని కనుగొనుము అనేది - సమస్యా సాధన క్రిందకు వస్తుంది.
5. ఈ క్రింది సమస్యకు గ్రాఫ్ గీయుము? అనేది - ప్రాతినిద్య పరచటం - దృశ్యీకరణ క్రిందకు వస్తుంది.
6. ఈ క్రింది సమస్య .... కు గ్రాఫ్‌ను గీసి, గ్రాఫ్ నుండి ఫలానా దానిని కనుగొనుము అనేది - సమస్యా సాధన క్రిందకు వస్తుంది.

**అ) ప్రశ్నల స్వభావము :**

- ప్రశ్నా పత్రములోని ప్రశ్నలు జ్ఞాపకం వుంచుకొని రాయడానికి బట్టీ పట్టి రాయడానికి వీలుగా వుండకూడదు.
- ప్రశ్నలకు జవాబులు ఆలోచించి రాసేలా ఉండాలి. ప్రశ్నలు విశ్లేషణాత్మకంగా, భావనలను అన్వయించి సమస్యలు సాధించేలా వుండాలి. బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నలుండాలి.
- ఒకసారి పబ్లిక్ పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు మళ్లీ ఉన్నది ఉన్నట్టుగా ఇవ్వరాదు.
- పాఠ్య పుస్తకంలోని అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలు ఎట్టి పరిస్థితిలోనూ ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షలలో ఇవ్వరాదు. ఇలాంటి స్వభావమున్న వేరే ప్రశ్నలు రూపొందించి ఇవ్వాలి.

**ప్రశ్నల రకాలు - భారత్వము :**

పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో గణితానికి చెందిన పేపర్-1, పేపర్-2 ప్రశ్నాపత్రాలలో కింద సూచించిన రకాల ప్రశ్నలు ఉంటాయి. ఈ ప్రశ్నల రకాల ఆధారంగానే భారత్వపట్టిక కింద ఇవ్వబడినది. భారత్వపట్టికలో సూచించిన విధంగా ప్రశ్నల సంఖ్య ఉంటుంది. ఇదే విధానములో 9, 10 తరగతులలో సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం ప్రశ్నాపత్రం రూపొందించాల్సి ఉంటుంది. అనగా ప్రశ్నాపత్రం తయారీలో ఈ భారత్వంను పాటించాలి.

| వరుస సంఖ్య | ప్రశ్నల స్వభావము | ఒక్కొక్క ప్రశ్నకు మార్కులు | ప్రశ్నల సంఖ్య | మొత్తం మార్కులు | రిమార్కు |
|---|---|---|---|---|---|
| 1 | వ్యాసరూప ప్రశ్నలు (Essay Type) | 4 | 4 | 16 | అంతర్గత ఎంపిక ఉంటుంది (Internal choice) |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు (Short Answers) | 2 | 6 | 12 | - |
| 3. | అతిలఘు సమాధాన ప్రశ్నలు (Very Short Answers) | 1 | 7 | 7 | - |
| 4. | బహుళైశ్చిక ప్రశ్నలు (Short Answers) | $\frac{1}{2}$ | 10 | 5 | - |
| | మొత్తం | | 27 | 40 | |

## విద్యాప్రమాణాలు - భారత్వం

అలాగే ప్రశ్నాపత్రం తయారీలో విద్యాప్రమాణాల భారత్వం కూడా ప్రధానమైనదే. గణితంలో సమస్యా సాధనకు 40% భారత్వం కేటాయిస్తే మిగతావాటికి 60% భారత్వం ఇవ్వబడినది. ఈ భారత్వాన్నే పదవతరగతి పబ్లిక్ పరీక్షలతోపాటు 9, 10 తరగతుల సంగ్రహణాత్మక మూల్యాంకనానికి పాటించాలి. కావున ఉపాధ్యాయులు ప్రశ్నాపత్రం తయారీతో కింది విద్యాప్రమాణాల భారత్వ పట్టికను అనుసరించాలి.

| వరుస సంఖ్య | విద్యాప్రమాణాలు | శాతము | మార్కులు |
|---|---|---|---|
| 1 | సమస్యా సాధన | 40% | 16 |
| 2. | కారణాలు చెప్పటం - నిరూపణలు చేయటం | 20% | 8 |
| 3. | వ్యక్తపరచడం | 10% | 4 |
| 4. | అనుసంధానం | 15% | 6 |
| 5. | ప్రాతినిధ్యపరచటం - దృశ్యీకరణ | 15% | 6 |
| | మొత్తము | 100% | 40 |

పై రెండు భారత్వ పట్టికలోని భారత్వం ఆధారంగా, కింది సూచనలను పాటిస్తూ ప్రశ్నాపత్రం తయారుచేయాల్సి ఉంటుంది.

1. పట్టిక - 1 (ప్రశ్నల రకాలు- భారత్వం పట్టిక) లో పేర్కొన్న వ్యాసరూప ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది. అనగా నాల్గుమార్కుల ప్రశ్నలలో మొదటిది లేదా రెండోప్రశ్న రాసేలా అవకాశం ఉంటుంది. విద్యార్థి మొదటి ప్రశ్నకైనా సమాధానం రాయవచ్చు. లేదా రెండవ ప్రశ్నకైనా సమాధానం రాయవచ్చు.

2. ప్రశ్నల రకాలు - భారత్వం పట్టికలో సూచించిన మిగతా ప్రశ్నలకు అనగా లఘుసమాధానప్రశ్నలు, అతిలఘుసమాధానప్రశ్నలు, బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు రాయడంలో ఎలాంటి అదనపు ప్రశ్నలు (Choice) ఉండవు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలసి ఉంటుంది.

3. పట్టిక - 2 (విద్యాప్రమాణాలు - భారత్వ పట్టిక) లోని 1 మరియు 2వ అంశాల భారత్వము ఎట్టి పరిస్థితులలోనూ మార్చరాదు. అయితే పాఠ్యాంశాల నిడివిని, భావనలను బట్టి మిగిలిన మూడు అంశాల భారత్వమును 5% మార్చుకునే వెసులుబాటు కలదు. అయితే ఈ మార్చుకొనే అవకాశం 9, 10 తరగతుల్లో SA1, SA2 లకు మాత్రమే కలదు. అయితే ఈ భారత్వము మొత్తం 100% అనగా 40 మార్కులను మించరాదు. అయితే 9వ తరగతిలో SA3 కి గాని 10వ తరగతిలో పబ్లిక్ పరీక్షలలో మాత్రము పైన సూచించిన భారత్వంతో ప్రశ్నాపత్రం రూపొందిస్తారు.

4. గతంలో మాదిరిగా అధ్యాయాల వారీగా ప్రశ్నలకు భారత్వం కేటాయించరాదు. పాఠ్యపుస్తకంలోని ఏ అధ్యాయం నుండైనా సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నలు అడగవచ్చు.

5. వివిధ అధ్యాయాలలో ప్రశ్నలు ఇచ్చేపుడు ఏ అధ్యాయంనుండి ఏ రకమైన ప్రశ్నలైన అడగవచ్చు. అయితే ఫలానా అధ్యాయంలో 4 మార్కుల ప్రశ్న ఉంటుంది. ఫలానా అధ్యాయంలో 2 మార్కుల ప్రశ్నలు ఉంటాయనే భావన ఎట్టి పరిస్థితిలో కల్పించరాదు. అవకాశాన్నిబట్టి ఏరకం ప్రశ్ననైనా ఎన్నుకోవచ్చు.

6. ప్రశ్నా పత్రాలు రూపొందించేటపుడు పై రెండు భారత్వ పట్టికలను మాత్రమే దృష్టిలో ఉంచుకోవాలి.

7. ప్రశ్నా పత్రముతోపాటు మూల్యాంకన సూచికలను కూడా తయారు చేసి జత చేయాలి.

8. ప్రశ్నా పత్రముతో పాటు ఈ క్రింది భారత్వ పట్టికను జతచేయాలి. అయితే కింది భారత్వ పట్టికలో విద్యాప్రమాణాల భారత్వం మాత్రమే చూపబడింది. ఏఏ రకాల ప్రశ్నలు ఎన్ని ఇవ్వాలి అనేది ప్రశ్నలరకాల భారత్వపట్టికనుండి తీసుకొని కింది చూపిన పట్టిక ఆధారంగా బ్లూప్రింట్ రూపొందించుకోవాలి. ఈ బ్లూప్రింట్ ప్రతి ప్రశ్నాపత్రానికి ఒకేవిధంగా ఉండదు. ఎందుకనగా సామర్థ్యాలవారీగా ప్రశ్నల రకాలు, అన్ని అధ్యాయాలలోని అంశాలు తీసుకొని తయారుచేయాల్సి వచ్చినపుడు ప్రతి ఉపాధ్యాయుడు తమ ఆలోచన ప్రకారం రూపొందించుకుంటాడు. ఐతే ప్రతి ఉపాధ్యాయుడు కూడ ప్రశ్నాపత్రం రూపొందించేటపుడు అన్ని అధ్యాయాలలోనుండి ప్రశ్నలు వచ్చేలా ఉండాలి. అలాగే ఏ ఒక అధ్యాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా అన్ని అధ్యాయాలకు ప్రాధాన్యత ఉండేలా చూడాలి. అలాగని అన్ని అధ్యాయాలకు కూడా సమాన భారత్వం ఇవ్వాలనే నియమం కూడా ఏం లేదు. పిల్లలు కూడా అన్ని అధ్యాయాలను అభ్యసించి గణితంపట్ల అభిరుచి కలిగి మంచి ప్రగతిని సాధించేలా ఉండాలి.

| వరుస సంఖ్య | విద్యాప్రమాణాలు | భారత్వము | మార్కులు | ప్రశ్నల సంఖ్య | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | అతిలఘు సమాధాన ప్రశ్నలు | లఘు సమాధాన ప్రశ్నలు | వ్యాసరూప ప్రశ్నలు | బహుళైచ్ఛిక ప్రశ్నలు |
| 1. | సమస్యా సాధన | 40% | 16 | | | | |
| 2. | కారణాలు చెప్పడం-నిరూపణలు చేయటం | 20% | 8 | | | | |
| 3. | వ్యక్తపరచడం | 10% | 4 | | | | |
| 4. | అనుసంధానం | 15% | 6 | | | | |
| 5. | ప్రాతినిధ్యపరచడం-దృశ్యీకరణ | 15% | 6 | | | | |
| | మొత్తం | 100% | 40 | 7 | 6 | 4 | 10 |

**ప్రశ్నలు - అవకాశం**

- ప్రతి ప్రశ్నా పత్రములో వ్యాసరూప ప్రశ్నలకు అంతర్గతముగా ఎంపిక చేసుకొని రాసే అవకాశం ఇవ్వబడుతుంది. అనగా ఏదైనా ఒక వ్యాస రూప ప్రశ్నను ఇచ్చినపుడు దాని క్రిందనే మరిఒక వ్యాసరూప ప్రశ్నను ఇవ్వాలి. విద్యార్థి మొదటి దానిని గానీ లేదా రెండవ దానిని గానీ ఎంపిక చేసుకొనే వెసులుబాటు వుంటుంది.
- మిగిలిన రూపంలోని ప్రశ్నలకు అంతర్గతంగా ఎంపిక చేసుకొనే వెసులుబాటు వుండదు. ఎలాంటి అదనపు ప్రశ్నల అవకాశం ఉండదు. అన్ని ప్రశ్నలకు జవాబు రాయవలసి ఉంటుంది.

**సమాధానములు రాయడానికి ఒకే జవాబు పత్రము :**

ప్రస్తుతము 10వ తరగతి పరీక్షలలో జవాబులు రాయడానికి ప్రధాన జవాబు పత్రంతో పాటు అవసరమైతే అదనపు జవాబు పత్రాలను కూడా అందిస్తున్నారు. కొన్ని సందర్భాలలో ఇవి అక్రమాలకు తావిస్తున్నాయి. వీనిని నివారించడానికి తగినన్ని పేజీలతో ఒకే జవాబు పత్రాన్ని (Single Booklet) ఇవ్వటం జరుగుతుంది. పిల్లలు జవాబులు ఒక జవాబు పత్రంలోనే రాయాల్సి ఉంటుంది. అదనంగా జవాబుపత్రాలు ఇవ్వరు. కావున జవాబులు రాయడంలో పేజీలు వృధా చేయరాదు. ప్రతి ప్రశ్నకు జవాబు నిడివి ముందే ఊహించి మొత్తం జవాబు చేయాల్సిన ప్రశ్నలకు కావలసిన స్థలం లెక్కించి జవాబుపత్రంలోని పేజీలు ఉన్నవి. ఆ జవాబుపత్రంలోనే అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాల్సిఉంటుందని పిల్లలకు తెలియజేయాలి. జవాబులు జవాబుపత్రంలో రాసే విధానం అవగాహన పరచాలి.

## పిల్లలు రాసిన తప్పులను మనం ఎలా అర్థం చేసుకోవాలి?

నిరంతరం సమగ్ర మూల్యాంకనం ఒక సంప్రదాయ సాధారణ పరీక్షకాదు. పిల్లలు నేర్చుకోవడానికి దోహదపడే ఒక బోధనాభ్యస ప్రక్రియ (Assessment for learning). పాఠ్యబోధనకు ముందు, బోధనాభ్యసన ప్రక్రియలు జరుగుతున్నప్పుడు, తర్వాత తరగతి గదిలో, ప్రయోగశాలలో, గ్రంథాలయాలలో, ఆటస్థలంలో, నిత్యజీవిత వినియోగం మొదలగు సందర్భాలలో, పిల్లల శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసాలను పరిశీలించి నమోదుచేసే ప్రక్రియ. కావున బోధనాభ్యసన ప్రక్రియలు, కృత్యాల నిర్వహణ, ప్రాజెక్టుల నిర్వహణ, ఆటలు మొదలగు సందర్భాలలో పిల్లలు జట్లలో పనిచేయం, ఉపాధ్యాయులతో చర్చించడం, ప్రశ్నించడం, ప్రదర్శించడం, అభిప్రాయాలను మౌఖిక, రాత రూపాలలో వ్యక్తపరచడం చేస్తుంటారు. వీటి ఆధారంగా మనం వారిని, వారి ప్రగతిని అంచనావేస్తుంటాం.

పిల్లలు మౌఖికంగా అభిప్రాయాలు వ్యక్తపరిచినప్పుడు, ప్రదర్శించినప్పుడు, మనం బోధనాభ్యసన ప్రక్రియల్లో వారితో చర్చిస్తున్నప్పుడు వారి అభ్యసనలోని తప్పులను పెద్దగా పట్టించుకోము, ఒకటికి రెండుసార్లు వివరిస్తుంటాము. అవసరమైతే ఒకటి రెండు సార్లు చేసిచూడమని కోరుతుంటాము. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఒకవేళ పిల్లవాడు రాత రూపంలో నోటుబుక్‌లో సమస్యను తప్పుగా రాసినప్పుడు జవాబును పరిశీలించి తప్పుగా రాసారని చెబుతుంటాం. తప్పు సమాధానం ఇచ్చిన విద్యార్థిని తప్పుగా అర్థం చేసుకోకూడదు. విద్యార్థికి కూడ వివేచన ఉంటుందని గ్రహించి అతడు ఆ సమాధానమేఎందుకు చెప్పాడో  కనుక్కోవాలి. దీనికి కారణం భాషను అర్థం చేసుకోవడంలో పిల్లవాడు ఇబ్బందిపడడమా? లేక భావనను తప్పుగా అర్థం చేసుకోవడమా? ఇచ్చిన సూచనలను అర్థం చేసుకోలేకపోవడమా? సమస్యను చదివి అర్థ:చేసుకోలేకపోవడమా? విశ్లేషణ చేయలేకపోవడమా? అనే అంశాలను విశ్లేషించుకోవాలి. అతడు చెప్పిన సమాధానంలో తానే తప్పును గుర్తించి తప్పును సరిదిద్దుకునేలా అవగాహన కల్పించాలి. ఎందుకు సరైనదో కాదో విస్తృత స్థాయిలో వివరించారు.

ఇందుకోసం మనం బోధనాభ్యసన ప్రక్రియల సందర్భంగా ఉపయోగించే భాష, పదాలు, సాంకేతిక పదాలు మొదలగు వాటిపై దృష్టి ఉంచాలి. సూచనలు, పెద్దపెద్ద వాక్యాలుగా ఉండరాదు. పిల్లలు చదివి అర్థం చేసుకొనే సరళమైన భాషకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

పిల్లలు మౌఖికంగా ఏర్పరుచుకున్న భావనలు, రాత పూర్వక పరీక్షలో ఉపయోగించుకోలేరు. ఎందుకు?

విద్యార్థులు నిజజీవిత సమస్యల సాధనలో తరగతి గదిలో నేర్చుకున్నటువంటి గణిత భావనలను ఉపయోగించుకుంటున్నారు. రాత పూర్వక పరీక్షల్లో పిల్లలు సమస్యలను అర్థం చేసుకోవడంలో తప్పిదాలు చేయడంవల్ల వారు నేర్చుకున్న భావనలను సరిగా వినియోగించుకోలేకపోతున్నారు. ఈ విధంగా తరగతి గదిలో గణిత పరమైన పదజాలం అనేది చాలా ప్రాధాన్యత కల్గి ఉంటుంది. వాటిని పిల్లలు అవగాహన చేసుకునే తరగతి గదిలో విస్తృత అభ్యాసాలు కల్పించాలి. పదాజాలంను పరిచయం చేస్తూ నిజజీవిత అంశాలతో సమన్వయం చేయాలి.

ఉదాహరణకు ఒక విద్యార్థి కింది సమస్యను ఈ విధంగా చేశాడు అనుకుందాము.

$-2x=0$ అయితే $x=2$ అని రాశాడు.

ఒక ఉపాధ్యాయుడిగా ఈ తప్పును పిల్లవాడు ఎందుకు తప్పుగా చేసాడు అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పిల్లలు బీజీయ సమీకరణం గురించి అవగాహన లేకపోవడం వల్లనే ఈ విధమైన పొరపాట్లు చేసే అవకాశం ఉంటుంది. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కావద్దంటే వసమీకరణాలతో – ప్రక్రియలతో కూడిన సందర్భాలను అవగాహన కల్పించవలసి ఉంటుంది.

మొదట 2x, 3x, 4x ల అవగాహనను కింది విధంగా కలిగించాలి.

$x + x = 2x$

$x + x + x = 3x$

$x + x + x + x = 4x$

- తర్వాత 2x=0 అనగా ఏమవుతుంది?

$x + x = 0$

x విలువ '0' అయినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అదేవిధంగా 3x, 4x ల గురించి చర్చింపజేయాలి. ఇదేవిధంగా –2x=0 అయితే విలువ '0' అయినప్పుడే సాధ్యమవుతుందని పిల్లలు అవగాహన చేసుకుంటారు.

**ప్రశ్నాపత్రం తయారీ - సూచనలు :**

- ప్రశ్నాపత్రములోని ప్రశ్నలు బట్టీపట్టి రాయడానికి వీలుగా ఉండరాదు.
- ప్రశ్నలకు జవాబులు ఆలోచించి రాసేలా వుండాలి. ప్రశ్నలు విశ్లేషణాత్మకంగా, భావనలు అన్వయించి సమస్యను సాధించేలా ఉండాలి. బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నలుండాలి.
- ఒకసారి పబ్లిక్ పరీక్షలో వచ్చిన ప్రశ్నలు మళ్లీ ఉన్నది ఉన్నట్టుగా పునరావృతం కారాదు. మార్చి ఇవ్వవచ్చు. అనగా ఇతర విద్యాప్రమాణాన్ని పరిశీలించేదిగా ఉండవచ్చు.
- సాధ్యమైనంతవరకు పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలు ఉన్నది ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షలలో ఇవ్వరాదు. ఇలాంటి స్వభావమున్న వేరే ప్రశ్నలు రూపొందించి ఇవ్వాలి.
- వ్యాసరూప ప్రశ్నలలో ఇచ్చే అంతర్గత ఎంపిక విధానంలోని ప్రశ్నలు రెండూ ఒకే విద్యాప్రమాణంనకు చెందినవై ఉండాలి.
- ప్రశ్నల రకాలు, విద్యాప్రమాణాల భారత్వ పట్టికలకు అనుగుణంగా ప్రశ్నాపత్రమును రూపొందించాలి.
- వ్యాసరూప ప్రశ్నలు ఇచ్చునపుడు ప్రధానంగా రాత సమస్యలు, ఎక్కువ తార్కికతతో కూడినవి, రెండు లేదా మూడు ప్రక్రియలతో కూడినవి, ఎక్కువ ఆలోచనను రేకెత్తించేవి ఇవ్వాలి. నిర్మాణాలు, సమీకరణాల సాధనలు, గ్రాఫ్‌లు మొదలైనవి ఇవ్వవచ్చు.
- లఘు సమాధాన ప్రశ్నలుగా, ఒకటి లేదా రెండు ప్రక్రియలతో కూడినవి, నేరుగా జవాబు వచ్చేవి, 4 లేదా 5 సోపానాలలో వచ్చేవి, చిన్న చిన్న వివరణతో కూడినవి ఇవ్వవచ్చు.
- అతి లఘుసమాధాన ప్రశ్నలుగా చిన్న చిన్న లెక్కలు, మౌఖికంగా గణించగలిగే లెక్కలు, నిర్వచనాలు, సూత్రాలతో సింబల్స్‌తో కూడినవి ఇవ్వవచ్చు.
- బహుళైచ్ఛిక ప్రశ్నలుగా చాలా తక్కువ సమయం తీసుకొనేవి, మౌఖికంగా గణన చేయగలిగేవి ఆలోచనతో కూడినవి ఇవ్వాలి. వీటికిచ్చే నాలుగు జవాబులలో ప్రతీ జవాబు సరిపోతుందేమో అనిపించే విధంగా ఇవ్వాలి.

- ఒకవేళ ఏదైనా ఒక అధ్యాయంలో వ్యాసరూప ప్రశ్నలస్థాయి ప్రశ్నలు దొరకనపుడు లఘుసమాధాన ప్రశ్నలు రెండింటిని కలిపి ఒక వ్యాసరూప ప్రశ్నగా ఇవ్వవచ్చు.
- ప్రశ్నాపత్రముతోపాటు మూల్యాంకన సూచికలను కూడా రాసుకోవాలి.
- ప్రశ్నాపత్రం రూపొందించుకొనేముందు మొదటగా బ్లూప్రింట్ రూపొందించుకోవాలి. బ్లూప్రింట్ ఆధారంగా ప్రశ్నాపత్రం తయారుచేయాలి. బ్లూప్రింట్ ప్రతి ప్రశ్నాపత్రమునకు ఒకేవిధంగా ఉండదు. మారుతూ ఉంటుంది. కింద ఒక నమూన బ్లూప్రింట్ పేపర్-1, పేపర్-2 ప్రశ్నాపత్రం తయారి కోసం ఇవ్వబడింది. వీటి ఆధారంగా రూపొందించిన నమూనా ప్రశ్నాపత్రాలను కూడ ఇవ్వడమైనది. వీటిని పరిశీలించి అవగాహన పొందుదాం.

**గణితం - పేపర్-I - బ్లూ ప్రింట్**

| సామర్థ్యాలు | భారత్వం | Essay answer questions (4) | Short answer questions (2) | Very short answer questions (1) | Multiple choice questions (½) |
|---|---|---|---|---|---|
| సమస్యా సాధన | 40% | 2(8) | 2(4) | 3(3) | 2(1) |
| కారణాలు చెప్పుట - నిరూపించుట | 20% | - | 2(4) | 2(2) | 4(2) |
| వ్యక్తపరచుట | 10% | - | - | 2(1) | 4(2) |
| అనుసంధానం చేయుట | 15% | 1(4) | 1(2) | - | - |
| ప్రాతినిధ్యపరచుట - దృశీకరించుట | 15% | 1(4) | 1(2) | - | - |

**గణితం - పేపర్-II - బ్లూ ప్రింట్**

| సామర్థ్యాలు | భారత్వం | Essay answer questions (4) | Short answer questions (2) | Very short answer questions (1) | Multiple choice questions (½) |
|---|---|---|---|---|---|
| సమస్యా సాధన | 40% | 2(8) | 2(4) | 3(3) | 2(1) |
| కారణాలు చెప్పుట - నిరూపించుట | 20% | - | 2(4) | 2(2) | 4(2) |
| వ్యక్తపరచుట | 10% | - | - | 2(2) | 4(2) |
| అనుసంధానం చేయుట | 15% | 1(4) | 1(2) | - | - |
| ప్రాతినిధ్యపరచుట - దృశీకరించుట | 15% | 1(4) | 1(2) | - | - |

పైరెండు బ్లూ ప్రింటులను పరిశీలించారుగా, ఈ భారత్వంతో కూడిన ప్రశ్నాపత్రాలను పరిశీలిద్దాం.

# సంగ్రహణాత్మక మూల్యాంకనం సమూనా ప్రశ్నాపత్రం

## గణితము

## (తెలుగు మాధ్యమం)

*(వాస్తవ సంఖ్యలు, సమితులు, బహుపదులు, రెండు చరరాశులలో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, శ్రేఢులు, నిరూపక జ్యామితి)*

**సమయం :** 2 గం॥45 ని॥ **పేపర్-I** **గరిష్ఠ మార్కులు : 40**

**సూచనలు :**
1. సమాధానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోండి. ఇలా ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలన్నింటిని చదువుకొనుటకు మీకు 15 ని॥ల సమయం ఇవ్వబడింది. సమాధానాలు రాయడానికి మిగతా 2.30 గంటల సమయం వినియోగించుకోవాలి.
2. ఇచ్చిన నాలుగు విభాగాల నుండి అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.
3. విభాగం-IVలోని లక్ష్యాత్మక (ఆబ్జక్టివ్) ప్రశ్నలకు సమాధానాలు మీ సమాధాన పత్రంలో ఒకటే దగ్గర (ఒక పేజీలో) రాయండి.
4. విభాగం-IIIలోని ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఇవ్వబడింది. కావున 14 నుండి 17 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానం రాసేటప్పుడు ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన (A, B) రెండు సమస్యలలో ఏదో ఒక దానిని ఎన్నుకొని సమాధానం రాయండి.

## విభాగం-I

**కింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.** **7×1=7**

1. X-అక్షానికి సమాంతరంగా ఉన్న ఒక సరళరేఖపై రెండు బిందువుల మధ్య దూరాన్ని ఏవిధంగా కనుగొంటారో సకారణంగా తెలపండి.
2. P(-2, 3), Q(x, 6) లను కలుపు రేఖాఖండం వాలు −1 అయిన x విలువ ఎంత?
3. $\log_3 243$ ను సూక్ష్మీకరించండి.
4. -7, 1, 2 శూన్యాలుగా గల ఘనబహుపదిని కనుగొనుము.
5. x+2, x+4, x+9 లు అంకశ్రేణిలో ఉండే అవకాశం ఉందా? కారణం తెల్పండి.
6. ఒక రెండంకెల సంఖ్య మరియు దాని అంకెలను తారుమారు చేయగా ఏర్పడిన సంఖ్యల భేదం 36. ఈ సమాచారాన్ని ఒక బీజగణిత సమీకరణంగా మార్చుము.
7. ఒక సాధారణ తెల్లకాగితంపై నమూనా నిరూపకాక్షాలను గీసి దానిలో రెండవ పాదములో నిరూపకాక్షాలనుండి సమానదూరంలో ఉండే బిందువును గుర్తించండి.

## విభాగం-II

**కింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 6×2=12**

8. సమితులు $A = \{1, 3, 6, 9\}$, $B = \{1, 2, 3, 4, 5, 6\}$ లు అయిన $A \cup B$ మరియు $A - B$ లను వెన్ చిత్రాలుగా చూపండి.

9. 2 యొక్క గుణిజాల సమితి మరియు 3 యొక్క గుణిజాల సమితి వియుక్త సమితులవుతాయా? కారణాలతో వివరించండి.

10. A(3, 2); B(-1, 2) బిందువులను కలుపు రేఖాఖండాన్ని y-అక్షం ఏ నిష్పత్తిలో విభజిస్తుంది.

11. $x^2 - 6x + 8 = 0$ సమీకరణ మూలాలు పొడవు, వెడల్పులుగా గల దీర్ఘచతురస్ర వైశాల్యాన్ని కనుగొనుము.

12. $(3\times4\times5\times7) + (19\times21\times23)$ సంయుక్త సంఖ్యయేనా? సరిచూడండి.

13. ఒక గుణశ్రేఢి (G.P) లోని 6వ పదం 46875 మరియు దానిలోని 4వ పదము 375 అయిన 9వ పదాన్ని కనుగొనుము.

## విభాగం-III

**కింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు అంతర్గతంగా ఎంపిక ఇవ్వబడినది. వాటిలో ఏదైనా ఒక దానిని ఎన్నుకొని సమాధానం రాయండి. ప్రతి తప్రశ్నకు 4 మార్కులు. 4×4=16**

14(A) ఒక దీర్ఘచతురస్రాకారపు రేకు పొడవు, వెడల్పులు నిష్పత్తి 7 : 5 లో ఉన్నాయి. వాటి మూలాలనుండి 3 సెం.మీ. × 3 సెం.మీ. చదరాలను కత్తిరించి తీసివేయగా ఏర్పడిన దీర్ఘఘనాకారపు ఘనపరిమాణం 96 ఘ.సెం.మీ. అయిన ముందు తీసుకున్న ఆ దీర్ఘచతురస్రాకారపు రేకు వైశాల్యమెంత?

(లేదా)

(B) ఒక 96 అడుగుల భవనంపై నుండి 116 అడుగులు/సెకను వేగంతో ఒక రాయిని నిట్టనిలువుగా పైకి విసిరవేయబడినది. గురుత్వత్వరణం 32 అడుగులు/సెకను$^2$ అయిన ఎన్ని సెకనుల తర్వాత ఆ వస్తువు భూమిని చేరును?

15(A) రమ ఒక ముగ్గువేసేటపుడు కింద చూపిన విధంగా 256 చుక్కలను వేసింది. అయితే రమ ఆ చుక్కలను ఎన్ని వరుసలలో వేసింది.



(లేదా)

(B) ఒక కేంద్రక విచ్ఛిత్తి చర్యలో ఒక $U^{235}$ విచ్ఛిన్నమయిపుడు 3 న్యూట్రాన్లు మరియు 200 Mev శక్తి విడుదలవుతుంది. మళ్ళీ ఆ 3 న్యూట్రాన్లు మూడు $U^{235}$ చొప్పున విచ్ఛిన్నం చేస్తాయి. ఈవిధంగా 10 స్థాయిలలో విచ్ఛన్నం జరిగిన మొత్తం ఎంత శక్తి విడుదలవుతుంది?

16(A) $P(x) = x^2 - 12x + 35$ నకు గ్రాఫును గీసి బహుపదిశూన్యాలను గుర్తించండి.

(లేదా)

(B) 3 యొక్క రెండు వరుస గుణిజాల లబ్ధం 81. ఈ సమాచారానికి సంబంధించి 'x' లలో వర్గసమీకరణాన్ని రూపొందించి దానిని గ్రాఫుపై చూపుము.

17(A) 100, 200 ల మధ్యగల (100, 200 మినహా) 2 లేక 3 ల యొక్క గుణకాల మొత్తము కనుగొనండి.

(లేదా)

(B) ఒకే పనితనంతో ఐదుగురు స్త్రీలు మరియు ముగ్గురు పురుషులు కలిసి ఒక పనిని 6 రోజులలో పూర్తిచేయగలరు. అదేపనిని ముగ్గురు పురుషులు, ముగ్గురు స్త్రీలు 9 రోజులలో పూర్తిచేయగలరు. అయిన ఒక పురుషుడు లేదా ఒక స్త్రీ అదే పనిని ఎన్ని రోజులలో పూర్తిచేయుదురు.

## విభాగం-IV

**కింది వాటిలో అన్ని ప్రశ్నలకు సమాధానం మీ జవాబు పత్రంలో రాయాలి.**

**ప్రతి ప్రశ్నకు ఇచ్చిన A, B, C, D (నాలుగింటి)లలో సరైన సమధానాన్ని ఎన్నుకొని మీ సమాధాన పత్రంలో రాయండి.**

**ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** **10×½=5**

18. అంతమయ్యే దశాంశము యొక్క అకరణీయ సంఖ్యారూపంలో హారము యొక్క ప్రధాన కారణాంకములు

A) 5 లు మాత్రమే B) 2 లు మాత్రమే

C) 2 లేక 5 లు మాత్రమే D) ఏ ప్రధానాంకం అయినా

19. $A = \{1, 2, 3, 4, 5, 6\}$; $B = \{2, 4, 6\}$ అయిన

A) $B \in A$ B) $A \in B$

C) $B \subset A$ D) $A \subset B$

20. ఒక ఘన బహుపదిలో x పదం లేకపోతే

A) $\alpha + \beta + \gamma = 0$ B) $\alpha\beta + \beta\gamma + \gamma\alpha = 0$

C) $\alpha\beta\gamma = 0$ D) అలా సాధ్యం కాదు

21. ప్రక్క వెన్ చిత్రములో షేడ్ చేయబడిన భాగంచే సూచింపబడు సమితి.




A) $P \cup Q$    B) $P \cap Q$

C) P-Q    D) Q-P

22. రెండు వరుస సహజ సంఖ్యల లబ్ధం 56. ఈ సమాచారాన్ని సూచించే వర్గ సమీకరణం

A) $x^2 + x - 56 = 0$    B) $x^2 - x + 56 = 0$

C) $x^2 + x + 56 = 0$    D) $x^2 - x - 56 = 0$

23. రెండు బిందువులలోని x నిరూపకాలు 'o' అయిన ఆ రెండు బిందువులచే ఏర్పడు రేఖాఖండం వాలు

A) 0    B) 1

C) -1    D) నిర్వచనంలేదు

24. 1, -2, 4, -8 ...... అనేది

A) అంకశ్రేణి    B) గుణశ్రేణి

C) రెండూ    D) వీటిలో ఏదీకాదు

25. సమితి $A = \{x : x \in n, x \leq 0\}$ అయిన

A) $A = \{0\}$    B) $A = 0$

C) $A = \{\phi\}$    D) $A = \phi$

26. పదాంతరం 3 గా గల అంకశ్రేఢిలోని అన్ని పదాలకు 2 కలుపగా ఏర్పడు క్రొత్తగా ఏర్పడే శ్రేఢిలోని పదాంతరము

A) 5    B) 6

C) 3    D) 2

27. AB మరియు BC రేఖాఖండాల వాలులు సమానం అయిన $\Delta ABC$ వైశాల్యం

A) ధనాత్మకం    B) సున్న

C) ఋణాత్మకం    D) కల్పితం

## సంగ్రహణాత్మక మూల్యాంకనం నమూనా ప్రశ్నాపత్రం

## గణితము

**(తెలుగు మాధ్యమము)**

*(సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు మరియు ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి, త్రికోణమితి అనువర్తనాలు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం)*

**సమయం :** 2 గం॥45 ని॥ **పేపర్-II** **గరిష్ఠ మార్కులు : 40**

**సూచనలు :** 1. సమాధానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోండి. ఇలా ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలన్నింటిని చదువుకొనుటకు మీకు 15 ని॥ల సమయం ఇవ్వబడింది. సమాధానాలు రాయడానికి మిగతా 2.30 గంటల సమయం వినియోగించుకోవాలి.

2. ఇచ్చిన నాలుగు విభాగాల నుండి అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయవలెను.

3. విభాగం-IVలోని లక్ష్యాత్మక (ఆబ్జక్టివ్) ప్రశ్నలకు సమాధానాలు మీ సమాధాన పత్రంలో ఒకటే దగ్గర (ఒక పేజీలో) రాయండి.

4. విభాగం-IIIలోని ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఇవ్వబడింది. కావున 14 నుండి 17 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానం రాసేటప్పుడు ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన (A, B) రెండు సమస్యలలో ఏదో ఒక దానిని ఎన్నుకొని సమాధానం రాయండి.

## విభాగం-I

**కింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.** **7×1=7**

1. ఒక తరగతి విద్యార్థుల ఆరోగ్య పరీక్షల సమాచారము క్రింద ఇవ్వబడింది.

| రక్తపు నమూనా గ్రూపు | A | AB | B | O |
|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 10 | 13 | 12 | 5 |

యాదృచ్ఛికముగా ఒక విద్యార్థిని ఎంపికచేస్తే, ఎంపికయిన విద్యార్థి 'B' గ్రూపు రక్తమును కల్గియుండటానికి గల సంభావ్యత ఎంత?

2. శంఖువు, అర్ధగోళము, స్థూపము ఒకే భూమి మరియు సమాన ఎత్తులను కల్గియున్నాయి. అయిన వాటి ఘనపరిమాణముల నిష్పత్తి ఎంత? నీయొక్క సమాధానమునకు సహేతుక వివరణమిమ్ము.

3. $\tan\theta$, $\sec\theta$ లలో సర్వసమీకరణమును తెలపండి.

4. ఒక స్థంభము యొక్క ఎత్తునకు దానియొక్క నీడ పొడవు $\sqrt{3}$ రెట్లు ఉన్నట్లయితే ఊర్ధ్వకోణము ఎంత?

5. 'O' వృత్తము యొక్క కేంద్రము, అయినచో $\underline{|POS}$ విలువ ఎంత? PS, PT లు బాహ్యబిందువునుండి వృత్తమునకు గీయబడిన స్పర్శరేఖలు.




6. Cos $6^o$ మరియు Cos $60^o$ ల విలువలలో ఏది పెద్దది? ఎలా చెప్పగలవు?

7. ఒక ఆవర్గీకృత దత్తాంశం యొక్క మధ్యగతం కనుక్కొనే పద్ధతిని తెల్పుము.

## విభాగం-II

**కింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 6×2=12**

8. ఒక కంపెనీలోని ఉద్యోగుల జీతభత్యాలు మరియు వారి సంఖ్య కింది పట్టికలో చూపబడింది. ఈ దత్తాంశంనకు ఆరోహణ సంచిత పౌనః పున్య పట్టికను రూపొందించండి.

| ఉద్యోగుల జీతం (వేలల్లో) | 5-10 | 10-15 | 15-20 | 20-25 | 25-30 | 30-35 | 35-40 |
|---|---|---|---|---|---|---|---|
| ఉద్యోగుల సంఖ్య | 4 | 45 | 20 | 13 | 9 | 7 | 2 |

9. $\tan \theta + \sin \theta = m$, $\tan \theta - \sin \theta = n$ లను ఉపయోగించి $m^2 - n^2$ విలువను m, n లలో తెలపండి.

10. ఒక లీపు సంవత్సరములో 53 ఆదివారములు వచ్చే సంభావ్యత ఎంత? అదేవిధముగా 54 ఆదివారములు వచ్చే సంభావ్యత ఎంత? సహేతుకముగా వివరించుము.

11. 25 సెం.మీ. భుజము కొలతలుగా గల ఒక చతురస్రమును $n^2$ సమాన చతురస్రాలుగా విభజించి ప్రతి చిన్న చతురస్రములో దాని నాలుగు భుజాలను తాకేటట్లు వృత్తాలను గీస్తే, ఇచ్చిన చతురస్రములో యీ వృత్తాలచే ఆవరింపబడని ప్రాంత వైశాల్యమును కనుగొనుము.

12. 3 సెం.మీ., 4 సెం.మీ. మరియు 5 సెం.మీ. వ్యాసార్థాలు కలగిన ఘనపు గోళములను కరిగించి పెద్దఘనపు గోళముగా మలిస్తే దాని వ్యాసార్థము ఎంత ?

13. ABC ఒక సమద్విబాహు త్రిభుజము. ఇందులో AB = AC, D, AC మధ్య బిందువు. వృత్తమును D స్పర్శబిందువుగా, B గుండా పోయే విధముగా AB ను P వద్ద ఖండించేటట్లు గీయబడింది. అయిన $AP = \frac{1}{4} AB$ అని చూపుము.



## విభాగం-III

**కింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు అంతర్గతంగా ఎంపిక ఇవ్వబడినది. వాటిలో ఏదైనా ఒక దానిని ఎన్నుకొని సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 4×4=16**

14(A)ఒక త్రిభుజ అంతరములో నున్న బిందువుగుండా మూడు భుజాలకు సమాంతరముగా రేఖలు గీయబడ్డాయి. ఏర్పడిన మూడు చిన్న త్రిభుజాల వైశాల్యములు 4, 9, 16 యూనిట్లు అయితే త్రిభుజ వైశాల్యము ఎంత?




(లేక)

(B) '0' కేంద్రముగా గల వృత్తమునకు TA, TB స్పర్శరేఖలు జ్యా AB అనేది To రేఖాఖండమును 'C' వద్ద ఖండిస్తుంది.

$\frac{1}{OA^2} + \frac{1}{TA^2} = \frac{1}{36}$ అయిన AB విలువను కనుగొనండి.




15(A)ఒక గ్రామములోని 100 మంది రైతులు పొలములలో హెక్టారు దిగుబడి ధాన్యము క్రింది విభాజనము నందు ఇవ్వబడింది.

| ధాన్యం దిగుబడి (కింటాలలో) | 30-35 | 35-40 | 40-45 | 45-50 | 50-55 | 55-60 |
|---|---|---|---|---|---|---|
| రైతుల సంఖ్య | 4 | 6 | 12 | 24 | 32 | 22 |

ఈ దత్తాంశమునకు ఆరోహన సంచిక పౌనఃపున్య వక్రమును గీయుము? (ప్రా.ప.)

(లేక)

(B) 10 సెం.మీ. పొడవు గల రేఖాఖండము $\overline{AB}$ గీయండి. A కేంద్రముగా 5 సెం.మీ. వ్యాసార్థముతో ఒక వృత్తము, B కేంద్రముగా 3 సెం.మీ. వ్యాసార్థముతో మరొక వృత్తము గీయండి. ఒక వృత్తకేంద్రము నుండి మరొక వృత్తానికి స్పర్శరేఖలు గీయండి.

16(A)ఒక లంబకోణ త్రిభుజము యొక్క భూమి 6 సెం.మీ. మరియు ఎత్తు 8 సెం.మీ. దానిని కర్ణము వెంబడి భ్రమణము చేయగా ఏర్పడే ద్విశంఖువు ఆకారము యొక్క ఘనపరిమాణము కనుగొనండి. ($\pi$ = 3.14)

(లేక)

(B) 6 సెం.మీ. వ్యాసార్థము గల ఒక వృత్తములో అనే దీర్ఘచతురస్రము అంతర్లిఖించబడినది. దాని కర్ణములు '0' అనే బిందువు వద్ద ఖండించుకొంటే ఏర్పడిన 4 కోణములలో ఒక కోణము 'θ' అయిన ఆ దీర్ఘచతురస్ర వైశాల్యమును 'θ' లలో తెలపండి.




17(A)ఒక చెట్టు గాలికి విరిగి, విరిగిన పైభాగము భూమికి $30^\circ$ ల కోణము చేస్తూ భూమిపై పడినది. చెట్టు అడుగుభాగము నుండి క్రింద పడిన చెట్టు కొన దూరము 20 మీటర్లు అయిన చెట్టు విరగక ముందు ఆ చెట్టు ఎత్తు ఎంత?

(లేక)

(B) ఈక్రింది దత్తాంశమునకు అంక గణిత సగటును కనుగొనుము. (స.సా.)

| మార్కులు | 0-9 | 10-19 | 20-29 | 30-39 | 40-49 | 50-59 |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 3 | 8 | 14 | 21 | 9 | 5 |

## విభాగం-IV

**కింది వాటిలో అన్ని ప్రశ్నలకు సమాధానం మీ జవాబు పత్రంలో రాయాలి.**

**ప్రతి ప్రశ్నకు ఇచ్చిన A, B, C, D (నాలుగింటి)లలో సరైన సమధానాన్ని ఎన్నుకొని మీ సమాధాన పత్రంలో రాయండి.**

**ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** **10×½=5**

18. ABP ఒక త్రిభుజము. దీనిలో $\underline{|PAC} = \underline{|ABC}$ అగునట్లు BP పై C ఒక బిందువు అయిన PC.PB దేనికి సమానము




A) $AP^2$ B) $AC^2$ C) $AB^2$ D) $BC^2$

19. 13 రాశుల సగటు 8. ఆ రాశులలో ఒక రాశి 20 తొలిగించబడినది. అయిన మిగిలిన రాశుల సగటు ఎంత ?

A) 7 B) 5 C) 21 D) 12

20. ఈక్రింది వానిలో Sin x కు సమానమైనది

A) $\frac{\sqrt{1-Cos^2 x}}{Cos\ x}$ B) $\frac{Tan\ x}{\sqrt{1-Tan^2 x}}$

C) $\frac{Sin\ x}{\sqrt{1-Sin^2 x}}$ D) $\frac{\sqrt{1+Cos^2 x}}{Cos\ x}$

21. ఈక్రింది వాటిలో ఏ వాదనలు అసత్యములు?

A) రెండు నాణెములు ఎగురవేసినపుడు 3 పర్యవసానాలుంటాయి. (రెండుబొమ్మలు, రెండు బొరుసులు, ఒక బొమ్మ ఒక బొరుసు) కనుక రెండు బొమ్మలు వచ్చి సంభావ్యత $\frac{1}{4}$

B) ఒక పాచికను దొర్లించినపుడు పడేది సరిసంఖ్య లేక బేసిసంఖ్య కావున బేసిసంఖ్య పడే సంభావ్యత $\frac{1}{2}$

C) 52 కార్డులు గల ఒక పేక కట్టలో 4 విభాగాలుంటాయి. కనుక ఎంపికచసిన కార్డు ఏస్ అగుటకు సంభావ్యత $\frac{1}{13}$

D) ముగ్గురు విద్యార్థులలో ఇద్దరు పుట్టినరోజులు సంవత్సరములో ఒకేరోజు వచ్చే సంభావ్యత 3.65

22. ఒక వృత్తము ABCD చతుర్భుజాన్ని P, Q, R, S బిందువుల వద్ద తాకుచున్నది. అయిన ఈక్రింది వానిలో సత్యమైనది




A) AB + CD = BC + DA

B) AB + AD = BC + CD

C) AD + DC = AD + BC

D) AB + BC + CD < AD

23. $\Delta PQR$ లో భుజాలు PQ మరియు PR లపై బిందువులు వరుసగా E మరియు F. ఈక్రింది వానిలో ఏ సందర్భములో EF || QR

A) $\frac{PQ}{PE} = \frac{PF}{PR}$

B) $\frac{PE}{EQ} = \frac{EF}{QR}$

C) $\frac{PE}{EQ} = \frac{PF}{FR}$

D) $\frac{PE}{EF} = \frac{QE}{QR}$

24. బహుళకము = $l = \left[\frac{f_1 - f_0}{2f - f_0 - f_2}\right] \times h$ సూత్రములో $f_o$ సూచించినది

A) బహుళక తరగతి ముందు తరగతి పౌనఃపున్యం

B) బహుళక తరగతి వెనుక తరగతి పౌనఃపున్యం

C) బహుళక తరగతి పౌనఃపున్యం

D) బహుళక శూన్యతరగతి పౌనఃపున్యం

25. p : ఒక సమబాహుత్రిభుజంలో ప్రతికోణం $60^\circ$

q : ఒక సమబాహు త్రిభుజంలో ప్రతికోణం $60^\circ$ ఉండదు అయిన

A) $q \cong p$ B) $p \cong \sim(\sim q)$

C) $\sim p \cong q$ D) $p = q$

26. ఒక లంబకోణ త్రిభుజంలో ఒక అల్పకోణం A కు Sin A = Cos A అయిన

A) $\angle A = 30^o$ B) $\angle A = 45^o$

C) $\angle A = 60^o$ D) $\angle A = 75^o$

27. $\Delta ABC$ లో D, E మరియు F లు AB, BC మరియు CA ల వరుసగా మధ్యబిందువులు. $\Delta ABC$ వైII = 16 సెం.మీ.$^2$ అయిన $\Delta DEF$ = .............

A) 4 $Cm^2$ B) 16 $Cm^2$

C) 64 $Cm^2$ D) 32 $Cm^2$

## 6 నుండి 8 తరగతులు - భారత్వ పట్టికలు - ప్రశ్నాపత్రం

### తయారీ సూచనలు

6 నుండి 8 తరగతులకు కూడా 9, 10 తరగతులకు సూచించిన విధంగానే రెండు రకాల భారత్వ పట్టికలు ఉంటాయి. అవి 1) ప్రశ్నల రకాలు భారత్వ పట్టిక 2) విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక. అయితే 9, 10 తరగతులకు గణితంకు పేపర్-I, పేపర్-II అని రెండు ప్రశ్నాపత్రాల ఆధారంగా 40 మార్కుల చొప్పున సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహించబడతాయి. కానీ 6 నుండి 8 తరగతులకు ఒకే ప్రశ్నాపత్రం 80 మార్కులకు రూపొందించుకొని సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహించబడుతుంది. మిగతా 20 మార్కులు 9, 10 తరగతుల మాదిరిగానే నిర్మాణాత్మక మూల్యాంకనానికి కేటాయించబడి ఉంటాయి. కావున 6 నుండి 8 తరగతులకు ప్రశ్నాపత్రం రూపొదించుకునేటపుడు కింది భారత్వాన్ని పాటించాలి.

**ప్రశ్నల రకాలు - భారత్వం:**

| క్ర. సం. | ప్రశ్నల స్వభావం | ఒక్కొక్క ప్రశ్నకు మార్కులు | ప్రశ్నల సంఖ్య | మొత్తం మార్కులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | వ్యాసరూప ప్రశ్నలు | 8 | 4 | 32 | అంతర్గత ఎంపిక ఎంపిక ఉంటుంది. |
| 2 | లఘు సమాధాన ప్రశ్నలు | 4 | 6 | 24 | ఛాయిస్ లేదు |
| 3 | అతి లఘు సమాధాన ప్రశ్నలు | 2 | 7 | 14 | ఛాయిస్ లేదు |
| 4 | బహుళైచ్ఛిక ప్రశ్నలు | 1 | 10 | 10 | ఛాయిస్ లేదు |

**విద్యా ప్రమాణాల భారత్వం:**

అలాగే ప్రశ్నాపత్రం తయారీలో విద్యా ప్రమాణాల భారత్వం 6 నుండి 8 తరగతులకు గతంలో సూచించిన విధంగా అదే భారత్వాన్ని పాటించాలి. 9, 10 తరగతులలో రెండు పేపర్లు 40 మార్కుల చొప్పున ఉన్నప్పటికీ ఇదే శాతంలో విద్యా ప్రమాణాల భారత్వాన్ని పాటించాము. కావున, 6 నుండి 8 తరగతులకు ఒకే పేపర్ అయినప్పటికీ సమస్యా సాధనకు 40%, మిగతా విద్యా ప్రమాణాలకు 60% భారత్వాన్ని అమలుపరుస్తున్నాము. కావున, ప్రశ్నాపత్రం తయారీలో విద్యార్థులు కింది భారత్వాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

| క్ర. సం. | ప్రశ్నల స్వభావం | ఒక్కొక్క ప్రశ్నకు మార్కులు | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| 1 | సమస్యా సాధన | 40% | 32 |
| 2 | కారణాలు చెప్పడం, నిరూపణలు చేయడం | 20% | 16 |
| 3 | వ్యక్తపరచడం | 10% | 8 |
| 4 | అనుసంధానం | 15% | 12 |
| 5 | ప్రాతినిధ్యపరచడం-దృశ్యీకరణ | 15% | 12 |

- పై రెండు భారత్వ పట్టికలలోని భారత్వం ఆధారంగా ప్రశ్నాపత్రంను రూపొందించుకోవాలి.
- ప్రశ్నాపత్రంను 80 మార్కులకు రూపొందించుకోవాలి.
- 6 నుండి 8 తరగతులకు సామర్థ్యాలు (విద్యా ప్రమాణాల) ఆధారంగా పిల్లల ప్రగతిని నమోదు చేయాల్సి ఉంటుంది. కావున, ప్రశ్నాపత్రంలో కూడా ఒకే సామర్థ్యానికి చెందిన అన్ని ప్రశ్నలు కూడా ఒకే దగ్గర ఇవ్వాలి.
- ప్రశ్నాపత్రం ఆధారంగా జవాబులు రాయడానికి 2.30 గంటలు, ప్రశ్నాపత్రం చదవడానికి 15 నిమిషాలు కేటాయించేవిధంగా సమయం కేటాయించబడింది.
- ప్రశ్నాపత్రం తయారు చేసుకునేటపుడు తప్పనిసరిగా పై భారత్వ పట్టికల ఆధారంగా బ్లూ ప్రింట్ రూపొందించి ప్రశ్నాపత్రం తయారు చేసుకోవాలి.
- ప్రశ్నాపత్రంలో సమస్యా సాధనకు 40% భారత్వం కేటాయించి, మిగతా 60% భారత్వం మిగతా విద్యా ప్రమాణాలకు కేటాయించాలి. కారణాలు-నిరూపణలు సామర్థ్యానికి 20%, వ్యక్తరపరచడం, అనుసంధానం, ప్రాతినిధ్యపరచడం-దృశ్యీకరణ సామర్థ్యాలకు భారత్వ పట్టికలో సూచించిన విధంగా కానీ లేకపోతే 5% వ్యత్యాసంతో మార్పు చేసుకొని రూపొందించవచ్చు. (ఉదా: సమస్యా సాధన 40%, కారణాలు-నిరూపణలు 20%, వ్యక్తపరచడం 10% లేదా 15%; అనుసంధానం 15% లేదా 10%, ప్రాతినిధ్యపరచడం 15% లేదా 10%.)

| సామర్థ్యాలు | భారత్వం | వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8M) | లఘు సమాధాన ప్రశ్నలు (4M) | అతి లఘు సమాధాన ప్రశ్నలు (2M) | బహుళైచ్ఛిక ప్రశ్నలు (1M) |
|---|---|---|---|---|---|
| సమస్యా సాధన | 40% (32 M) | 2 (16) | 2 (8) | 3 (6) | 2 (2) |
| కారణాలు చెప్పడం, నిరూపణలు చేయడం | 20% (16 M) | - | 2 (8) | 2 (4) | 4 (4) |
| వ్యక్తపరచడం | 10% (8 M) | - | - | 2 (4) | 4 (4) |
| అనుసంధానం | 15% (12 M) | 1 (8) | 1 (4) | - | - |
| ప్రాతినిధ్యపరచడం-దృశ్యీకరణ | 15% (12 M) | 1 (8) | 1 (4) | - | - |

## డి) సంగ్రహణాత్మక (సమ్మేటివ్) ప్రశ్న పత్రం - గణితం

**విద్యార్థి పేరు :** ______________________ **తరగతి : 8వ తరగతి**

---

**I. సమస్యా సాధన :** **(40 మార్కులు)**

1. కింది వాటిలో ఏదేని ఒక సమస్యను సాధించండి. (1 × 10 = 10 మా.)

 (a) నీలిమ బట్టలు కొనుటకు ఒక దుకాణమునకు వెళ్లినది. ఆమె ఎంచుకున్న దుస్తుల ప్రకటన వెల ₹.1000. దుకాణదారు మొదట 20%, తరువాత 5% రుసుము ఇచ్చెను. అయిన ఆమెకు మొత్తం మీద ఎంత శాతం రుసుము లభించిందో కనుగొనండి.

 (b) 1 నుండి 100 వరకు గల 2 లేక 3చే భాగించబడే సంఖ్యల మొత్తం కనుగొనుము.

2. కింది వానిలో ఏదేని ఒక సమస్యను సాధించండి. (1 × 10 = 10 మా.)

 (a) ఒక సమబాహు త్రిభుజవైశాల్యము $49\sqrt{3}$ చ.సెం.మీ. వృత్తకేంద్రమును శీర్షములుగా మూడు వృత్తములు బాహ్యముగా పటములో చూపిన విధంగా స్పృశించుకొంటున్నాయి. అయినచో వృత్తమును కల్గియుండని త్రిభుజ ప్రాంత వైశాల్యమును కనుగొనుము.




(లేదా)

 (b) కింద ఇవ్వబడిన పొలము యొక్క వైశాల్యం కనుగొనుము. కొలతలన్నియు మీటర్లలో ఉన్నవి.




3. కింది సమస్యలను సాధించండి. (4 × 5 = 20 మా.)

 (a) మిశ్రమావర్తిత దత్తాంశం $15.7\overline{32}$ ను $\frac{p}{q}$ రూపంలో రాయండి.

 (b) $\left[\left(\frac{3}{4}\right)^{-2} \div \left(\frac{4}{5}\right)^{-3}\right] \times \left(\frac{3}{5}\right)^{-2}$ సూక్ష్మీకరించుము.

 (c) $26z^3 (32z^2 - 18) \div 13z^2 (4z - 3)$ భాగహారం చేయండి.

 (d) z అపూరాశి $x$ అనేరాశితో అనులోమానుపాతంలోను, $y$ అనేరాశితో 20% తరుగుదల ఉన్న z రాశిలో వచ్చు పెరుగుదల శాతమును కనుగొనుము.

## II. కారణాలు చెప్పడం - నిరూపణలు చేయడం (20 మార్కులు)

4. కింది సమస్యలను సాధించండి. (2 × 5 = 10 మా.)

(a) వేర్వేరు కొలతలతో రెండు చతురస్రాలను గీయండి. అవి సరూపాలని మీరు చెప్పగలరా? వివరించండి. వాటి చుట్టుకొలతలు, వైశాల్యాలు కనుగొని వాటి నిష్పత్తులను కూడా కనుగొనండి. మరేమి గమనించారు.

(b) $(n^3 - n)$, 3 చే భాగింపబడును. వివరించండి.

5. కింది వాటిని వివరించండి. (5 × 1 = 5 మా.)

(a) 24, 6 యొక్క కారణాంకములైన 2, 3 లచే భాగింపబడునా?

(b) సమఘనంనకు ఉండే ముఖాలన్నీ సమానమేనా?

(c) $a(a - 2) = a^2 - 2a$ సర్వసమీకరణమేనా? ఎందుకు?

(d) 8తో అంతమగు సంపూర్ణఘన సంఖ్యలేదు.

(e) రెహమాన్ $4x$ను $7y$ కి కలిపితే $11xy$ వస్తుందన్నాడు. మీరు దీనితో ఏకీభవిస్తరా?

6. కింది సమస్యలకు జవాబులు తెలుపండి. ($10 \times \frac{1}{2} = 5$ మా)

(a) ప్రతి సహజ సంఖ్య, ప్రతి పూర్ణాంకం, ప్రతి పూర్ణసంఖ్య అకరణీయ సంఖ్యయేనా?

(b) $2x : 3x : 5x$ అనునది $2 : 3 : 5$ సమానం. ఎందుకు?

